

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

27-8-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 209 పేజీలు: 10+4 వెల: 6.50


**ముంచేస్తున్న 'గాలి'** 2లో

2030 నాటికి 76 నగరాల్లో భారీగా పెరగనున్న వాయు కాలుష్యం

**భారత్‌లోని ఇద్దరు దౌత్యవేత్తలపై బంగ్లా వేటు** 5లో

## 100 రోజుల ప్రణాళికతో

# పరిశ్రమలు కొత్తపుంతలు



### ఎంఎస్ఎంఇల అనుమతులకోసం కొత్త సింగిల్ విండో విధానం

### కొత్తగా మూలపేట, కుప్పం, చిలమత్తూరు, దొనకొండలో ఇండస్ట్రియల్ క్లస్టర్లు

### మరో 100 పారిశ్రామిక పార్కులు ఏర్పాటు: సిఎం చంద్రబాబు

**విజయవాడ.ఆగస్టు26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి దిశలో వేగవంతంగా ముందుకు నడిపించడానికి శాయ శక్తుల కృషి చేస్తున్నట్లు సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. వంద రోజుల ప్రణాళి కను సిద్ధం చేసుకుని పారిశ్రామిక రంగంలో కొత్త పాలసీలు (విధానాలు) అమలులోకి తీసుకునే దిశలో ప్రభుత్వం అడుగులు పడుతున్నాయని చంద్రబాబు వెల్లడించారు. పారిశ్రామిక రంగాభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వంపై ఆయన కార్యాలయం నుంచి విడుదలైన ప్రకటనలో పలు అంశాలు ప్రస్తావించారు. రాష్ట్రంలో నూతన పారిశ్రామిక పాలసీని రూపొందించే దిశలో దేశంలో పేరొందిన పారిశ్రామిక వేత్తలు, ఆయా రంగాల నిపుణులతో ప్రత్యేక టాస్క్‌ఫోర్సును రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు చైర్మన్‌గా, కో-చైర్మన్ టాటా గ్రూప్ చైర్మన్ ఈ టాస్క్‌ఫోర్సు పని చేస్తోంది. నూతన ఇండస్ట్రియల్, ఎంఎస్ఎంఇ, ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్. ఐటీ అండ్ క్లౌడ్, టెక్స్‌టైల్, టూరిజం పాలసీలు తీసుకురానున్నారు. మెడ్‌టెక్ జోన్ సాధించిన విజయం స్ఫూర్తితో రాష్ట్రంలో మరో వంద పారిశ్రామిక పార్కులు తీసుకురావడానికి ఏర్పాట్లు చకచకా జరిగిపోతున్నాయి.

రాష్ట్రంలో కొత్తగా కుప్పం, మూలపేట, చిలమత్తూరు, దొనకొండలలో కొత్త ఇండస్ట్రీ క్లస్టర్స్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసారు. నూతనంగ ఏర్పాటుచేసే ఈ క్లస్టర్లలో ఎలక్ట్రానిక్స్, ఫార్మా, ఫుడ్ ప్రాసెసింగ్, హర్డ్‌వేర్ సంస్థలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన నక్కపల్లి, కొపర్తి, ఓర్వకల్లు, కృష్ణపట్టణంలో ఇండస్ట్రియల్ పార్కులు తమ ప్రభుత్వ అభివృద్ధి చేయనున్నట్లు సిఎం చంద్రబాబు తెలిపారు. పరిశ్రమలు, సేవలు, పర్యాటక రంగాల అభివృద్ధి ద్వారా ఉపాధి. మెరుగు కానున్న ప్రజల జీవన ప్రమాణాలు. క్వాలిటీ ప్రొడక్టవిటీ ద్వారా గ్రోత్. పారిశ్రామిక ప్రగతి సాధించిన రాష్ట్రాల్లో నిరంతర వృద్ధి. పారిశ్రామిక ప్రగతిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి. రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో యువతకు ఉపాధి కల్పించి వారి జీవన ప్రమాణాలను పెంచాలన్నదే లక్ష్యం. గత ఐదేళ్ల పాలనలో పారిశ్రామిక ప్రగతి సంగతి దేవుడెరుగు, ఉన్న పరిశ్రమలను రాష్ట్రంనుంచి తరిమివేయడంతో పెట్టుబడి >>2



## 1 నుంచి రాష్ట్రంలో

# రెవెన్యూ సదస్సులు

### - మంత్రి ప్రసాద్ రెడ్డి

**విజయవాడ ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** సెప్టెంబర్ 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని మంత్రి మండిపల్లి రాం ప్రసాద్‌రెడ్డి వెల్లడించారు. రెవెన్యూ శాఖలో ఆన్‌లైన్ ట్యాంపరింగ్, రికార్డుల తారుమారుపై గ్రామస్థాయిలో బాధితుల నుంచి అధికారులు ఫిర్యాదులు తీసుకొని పరిష్కరిస్తారని చెప్పారు. గడిచిన ఐదేళ్లలో రెవెన్యూ పరంగా ప్రజలు అనేక సమస్యల్ని ఎదుర్కొన్నారని అన్నారు. ఈ సభల్లో గ్రామస్థాయి అధికారుల నుంచి కలెక్టర్ వరకు పాల్గొంటారని చెప్పారు. టిడిపి కేంద్ర కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించిన మంత్రి అక్కడికి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రతి సమస్యను స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించనున్నట్లు తెలిపారు. రెవెన్యూ శాఖలో చోటు చేసుకున్న ప్రతి అక్రమాన్ని వెలుగులోకి తీస్తామన్నారు. అక్రమార్కుల భరతం పడతామన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వ హాయంలో భారీగా భూకబ్జాలు జరిగాయన్నారు. గత ప్రభుత్వ దోపిడి, దుర్మార్గపు చర్యలకారణంగా భూ సంబంధ సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు, తనకు రోజుకు వేలకొద్ది అర్జీలు వస్తున్నాయని చెప్పారు. వైఎస్సార్సీ నేతలు తమ భూములను ఆక్రమించారంటూ రాష్ట్ర నలుమూలల నుండి ప్రజల నుండి ఫిర్యాదులు వచ్చాయన్నారు. 22 ఏ సెక్షన్ను వైఎస్సార్సీ నేతలు దుర్వినియోగం చేసి పెద్ద ఎత్తున భూ అక్రమాలకు పాల్పడ్డారని చెప్పారు. రీ సర్వే పేరుతో తమ వారికి లాభం చేకూర్చేలా వైఎస్సార్సీ నేతలు భూ రికార్డులను తారుమారు చేశారని ప్రతి రోజూ ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. వీటన్నింటికీ పరిష్కారం చూపేందుకు ప్రతి గ్రామంలోనూ రెవిన్యూ సదస్సులు జరపాలన్న సిఎం చంద్రబాబు ఆదేశాలమేరకు పెద్ద రెవిన్యూ గ్రామాల్లో రోజంతా చిన్న రెవిన్యూ గ్రామాల్లో సగం >>2

## గనుల శాఖ మాజీ ఎండి వెంకట రెడ్డిపై

# విచారణ



### దర్యాప్తు ముమ్మరం చేసిన ఎసిబి

### గనుల తవ్వకాలు, విక్రయాలలో భారీగా అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు

**విజయవాడ ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** గత ప్రభుత్వ హాయంలో పలు అవినీతి, అక్రమాలకు, ఆర్థిక అరాచకత్వానికి సహకరించారనే ఫిర్యాదులు ఎదుర్కొంటున్న గనులశాఖ పూర్వ ఎండి విజి వెంకటరెడ్డిపై ఎసిబి విచారణకు ముమ్మరం చేసింది. ఇందుకు అవినీతి నిరోధక చట్టపరిధిలో అనుమతి లభించింది. దీంతో ఎసిబి ఆయన అక్రమాలపై విచారణ చేపట్టేందుకు అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఏ కింద అనుమతి తీసుకుని చర్యలు చేపట్టింది. గత ప్రభుత్వ హయాంలో ఇసుక తవ్వకాలు, విక్రయాలు, టెండర్లు, ఒప్పందాలు ఇలా అన్ని దశల్లోనూ వెంకటరెడ్డి అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలు ఉన్నాయి.

నాటి ప్రభుత్వ పెద్దల ఆదేశాలకు అనుగుణంగా ప్రైవేటు సంస్థలకు అనుచిత లబ్ధి చేకూర్చి ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టం కలిగించారన్న ఫిర్యాదులున్నాయి. ఇసుకకాంట్రాక్ట్ సంస్థలైన జెసికెసి, ప్రతిమ ఇన్‌ఫ్రా సంస్థల ఉల్లంఘనల్లో వెంకటరెడ్డి ప్రమేయంతో పాటు, సుప్రీంకోర్టు, హైకోర్టు ఎన్జీటీల్లో తప్పుడు సమాచారంతో కూడిన అఫిడవిట్ల సమర్పణ తదితర అంశాలపై ఎసిబి ప్రాథమిక విచారణ కొనసాగిస్తోంది. ఇప్పటికే పలు కీలక ఆధారాలను సేకరించింది.

వెంకటరెడ్డి గత రెండు నెలలుగా పరారీలోనే ఉన్నారు. సస్పెన్షన్ నోటీసులు అందజేయడానికి గనుల అధికారులు వెళ్లినా సరే ఆయన నివసించే చిరునామాల్లో ఎక్కడా అందుబాటులో లేరు. ఈ నేపథ్యంలో ఆయన కదలికలపై కూడా ఎసిబి గురిపెట్టింది. ఈనేపథ్యంలో ఈ నెల1న ఆయన్ను సస్పెండ్ చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఆ అక్రమాలపై ఎసిబి విచారణకు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఏ ప్రభుత్వ ఉద్యోగిపైనైనా విచారణ జరపాలంటే సంబంధిత దర్యాప్తు సంస్థ అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17 ఏ ప్రకారం ముందస్తు అనుమతి తీసుకోవాలి. ఈ మేరకు ఎసిబి అధికారులు ఈ సెక్షన్ కింద ప్రభుత్వ ప్రధాన >>2

# సభ్యత్వంలో బిజెపి రికార్డు



సోమవారం రాజమహేంద్రవరంలో బిజెపి సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి పురందేశ్వరి

### దేశంలో 18 కోట్ల మంది సభ్యులున్న ఏకైక పార్టీ

### 2014లోనే ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరణ

### రాజమహేంద్రవరంలో సభ్యత్వ నమోదు ప్రారంభించిన పార్టీ అధ్యక్షురాలు పురందేశ్వరి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు 26, ప్రభాతవార్త:** యావత్ భారతదేశంలో 18 కోట్లు సభ్యత్వాలు ఉన్న ఏకైక పార్టీ బిజెపి అని, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపి దగ్గుపాటి పురందేశ్వరి అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం బిజెపి కార్యాలయంలో ఎంపి పురందేశ్వరి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి పురందేశ్వరి మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం ప్రతీ మూడు సంవత్సరాలకు ఒకసారి సభ్యత్వ నమోదు జరగడం సర్వసాధారణమని, ఆరు సంవత్సరాల కొకసారి సంపూర్ణంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. 2014లో నిర్వహించిన సభ్యత్వ నమోదులో ఆన్‌లైన్‌లో సభ్యత మొదటి సారిగా ప్రవేశపెట్టామని తెలిపారు. ప్రజల వద్దకు భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు బిజెపి దేశానికి చేసిన సేవలను పలు అంశాలు సభ్యత్వ నమోదు సమయంలో అప్పట్లో వివరించడం జరిగిందని తెలిపారు. చైనాకు సంబంధించిన కమ్యూనిష్టు పార్టీ ప్రపంచంలోనే తొమ్మిది కోట్ల మంది సభ్యుల తోటి అతిపెద్ద పార్టీగా ఉంటే 2014లో భారతీయ జనతా పార్టీ 11 కోట్ల మంది కొత్త సభ్యులు నమోదు చేసి ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించిందని పురందేశ్వరి వివరించారు.

ఏలాంటి అవినీతి మరక లేకుండా ప్రజాహితంగా పనిచేశామని యావత్ భారతదేశంలో ఈ రోజుకి సభ్యుల సంఖ్య 18 కోట్ల మంది ఉన్నారని, 1980లో ఇద్దరి పార్లమెంట్ సభ్యులతో మొదలైన ప్రస్థానం, 240 మంది పార్లమెంట్ సభ్యులను గెలిపించుకోవడం జరిగిందన్నారు. ఇండియా ప్రతి పక్ష కూటమి దుష్ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారని భారతీయ జనతా పార్టీ అధికారంలోకి తీసుకొస్తే సంపూర్ణంగా రాజ్యాంగాన్ని రద్దు చేస్తారని దు ష్ప్రచారం చేశారని చర్చిల్ని, మసీదుల్ని కూల్చేస్తారని రిజర్వేషన్లు తీసివేస్తారని కావాలని దుష్ప్రచారం చేశారని అందువల్లనే సీట్లు తగ్గాయని పురందేశ్వరి తెలిపారు. భారతీయ జనతా పార్టీ రాజ్యాంగం మార్చే ప్రశక్తే లేదని రాజ్యాంగానికి కట్టుబడి పనిచేసే పార్టీ భారతీయ జనతా పార్టీ అన్నారు. ఏనాడు మసీదులు, చర్చిలు కూల్చాలని గాని, రిజర్వేషను ఎత్తివేయాలని గాని బిజెపి ఎప్పుడు ఆలోచించలేదన్నారు.

జమ్ము కాశ్మీర్లో ఇండి అలైన్స్‌లో భాగంగా కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, పిడిపి ఉమ్మడి మేనిఫెస్టో తీసుకొచ్చారని మమ్మల్ని అధికారంలోకి తీసుకొస్తే 370 ఆర్టికల్ని మళ్లీ తీసుకొస్తామని చెప్పారన్నారు. దేశాన్ని విభజించాలనే ఆలోచన ధోరణి వాళ్లదని పురందేశ్వరి విమర్శించారు. సిఎఎ, త్రిపుల్ తలాక్ రద్దు, వక్ బోర్డు అమెండ్మెంట్స్ అనేక నిర్ణయాలను బిజెపి తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో సోము వీర్రాజు, అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వచ్చే నెల మరో 75

# అన్న క్యాంటీన్లు

### పరిశ్రమలతోనే ఆర్థిక పరిస్థితి మెరుగు: మంత్రి నారాయణ

**తిరుమల,ఆగస్టు 26, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కార్మిక, కర్షక, నిరుపేదలకు మూడుపూటలా కడుపునిండా అన్నంపెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్లు ఏర్పాటు ముఖ్య ఉద్దేశ్యమని రాష్ట్ర పురపాలకమంత్రి పి.నారాయణ తెలిపారు.

రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి ,టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండునెలల్లో 100 అన్న క్యాంటీన్లు తెరచి పేదలకు అన్నం పెడుతుండటం ఆనందంగా ఉందన్నారు. సెప్టెంబర్ 13నాటికి మరో 75అన్నక్యాంటీన్లు ప్రారంభమవుతాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు పరిశ్రమలు తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని, రాష్ట్రానికి పరిశ్రమలుతోనే ఆర్థికంగా అభివృద్ధి, యువతకు ఉపాధి ఉద్యోగాలు లభిస్తాయన్నారు. సెప్టెంబర్‌నాటికి టిడిఆర్ బాండ్ల అక్రమాలు తేలుస్తామన్నారు. >>2

## సినర్జీస్ ఘటనలో మరో ఇద్దరు

# మృతి

### వారి కుటుంబాలకు కోటి పరిహారం

**విశాఖపట్నం ఆగస్టు 26, ప్రభాతవార్త:** సినర్జీస్ ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మరో ఇద్దరు సోమవారం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. శనివారం చికిత్స పొందుతూ జార్ఖంగ్‌కుకు చెందిన రొయ్య అంగిరియా (22) మృతి చందగా మరో ఇద్దరు సోమవారం మృతి చెందారు. మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శుక్రవారం పరవాడ ఫార్మాసిటీలో సెనర్జీస్‌లో యాక్టివ్ ఇన్‌గ్రేడియంట్స్‌లో ప్రమాదం జరిగింది ఈ సంఘటనలో నలుగురు కార్మికులు రోయా అంగిరియా, కె.సూర్యనారాయణ, పి.లాల్‌సింగ్, కె.వైభవ్ తీవ్ర గాయాల పాలైయ్యారు. దీంతో వారిని చికిత్స కోసం వీరిని ఇండస్ ఆసుపత్రిలో చేర్పించారు.

**మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం**

సినర్జీస్ కంపెనీ బాధితులకు పరిహారం ఇస్తున్నట్లు హోంమంత్రి అనిత తెలిపారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన ముగ్గురి కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం ఇస్తున్నట్లు చెప్పారు. అచ్యుతాపురం సెజ్, పరవాడసినర్జీస్ కెంపెనీ ఈ రెండు ప్రమాదాల్లోనూ బాధితులను ఆదుకున్నది కూటమి ప్రభుత్వ మేనన్నారు. కార్మికుల కుటుంబాలను అడ్డం పెట్టు కొని వైఎస్సార్సీ నేతలు రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ప్రమాదం జరిగిన కొన్ని గంటల్లోనే సిఎం చంద్రబాబువచ్చి బాధితులకు భరోసా కల్పించారని గుర్తుచేసారు.

# ఘాట్‌లో ఘోర ప్రమాదం



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

### కారును ఢీకొన్న లారీ

### ఐదుగురు అక్కడికక్కడే మృతి

### కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిపై గువ్వల చెరువు వద్ద దుర్ఘటన

**రామాపురం, ఆగస్టు 26, ప్రభాతవార్త:** కర్నూలు - చిత్తూరు జాతీయ రహదారిలోని రామాపురం మండలం గువ్వలచెరువు ఘాట్‌రోడ్డులోని నాలుగో మలుపు వద్ద కారు లారీని ఢీకొని వెంకటమ్మ, నాగలక్ష్మి, నాగయ్యతో పాటు లారీ డ్రైవరు కార్ డ్రైవరు మృతి చెందినట్లు రామాపురం ఎస్ఐ వెంకటసుధాకర్‌రెడ్డి తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. వైఎస్ఆర్ జిల్లా చక్రాయపేట మండలం కొండివారిపల్లె కుప్పం గ్రామానికి చెందిన చిన్న వెంకటమ్మ భర్త సత్యనారాయణ ఇటీవల చనిపోగా వెంకటమ్మ తన వరుసకు కోడలు ఐన నాగలక్ష్మి తమ్ముడు నాగయ్యతో కలిసి కారు బాడుగకు తీసుకుని కారులో వేంపల్లె, కడప నుండి చక్రాయపేటకు వెళుతుండగా గువ్వలచెరువు ఘాట్‌రోడ్డు వద్దకు రాగానే రాయచోటివైపు నుంచి కడప వైపు వెళ్తున్న అమరరాజా బ్యాటరీకి చెందిన లారీ ఢీకొని డ్రైవర్‌తో సహా ఐదుగురు మర >>2

# 25 మంది మావోయిస్టుల లొంగుబాటు



**బీజాపూర్, ఆగస్టు 26:** ఛత్తీస్‌గఢ్‌లోని బిజాపూర్‌జిల్లాలోపెద్ద సంఖ్యలోనక్సలైట్లు పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరిలో ఐదుగురిపై మొత్తంగా 28 లక్షల రూపాయల రివార్డు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. కమ్యూనిస్టుపార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్టు)కు చెందిన వీరంతా గంగ్లూర్, బైరామ్‌గఢ్ ఏరియా కమిటీల్లో క్రియాశీలకంగా పనిచేసేవారని వీరిలో ఇద్దరు మహిళలు కూడా ఉన్నట్లు బిజాపూర్ ఎస్పీ జితేంద్రకుమార్‌యాదవ్ తెలిపారు.

శంబటిమద్కం(23), జ్యోతి పునెం(27) మహేశ్ తేలంపై ఒక్కొక్కరి తలపై రూ.8 లక్షలచొప్పున రివార్డు ఉందన్నారు. శంబటి అనే మహిళ 2012నుంచి ఉద్యమంలోచురుగ్గా ఉండేవారని 2020లో సుక్మా జిల్లాలో 2021లో బిజాపూర్‌లో భద్రతా సిబ్బందిపై జరిగిన భారీ దాడుల ఘటనల్లో ఆమెపాత్ర ఉందని తెలిపారు. విష్ణుకర్తమ్ అలియాస్‌మోను, జైదేవ్ >>2



## రహదారి భద్రతకు

# ప్రత్యేక చర్యలు

### ప్రమాదాల నివారణపై దృష్టిపెట్టిన ప్రభుత్వం

**విజయవాడ ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** రహదారి ప్రమాదాల నివారణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని పెట్టింది. రాష్ట్రంలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకుంటుందని సిఎం చంద్రబాబునాయుడు తెలిపారు. గత కొన్నేళ్లుగా తరచూ ఒకే ప్రాంతంలో పలు ఘోర ప్రమాదాలు జరిగాయి. అలాంటి 47 ప్రధాన బ్లాక్ స్పాట్లను గుర్తించిన అధికారులు వీటి నివారణకు తక్షణమే 2.87 కోట్ల నిధులు ఇవ్వాలని అడిగినా వైఎస్సార్సీ ప్రభుత్వం ఇవ్వలేదు. కనీసం రోడ్లపై వేసే రంగులకూ నిధులు విదల్చని దుస్థితి. నిధులు అధికారాలు లేక, రోడ్ సేఫ్టీ కౌన్సిళ్లు నిర్వీర్యమయ్యాయి. ప్రమాదం జరగని, ప్రాణాలు పోనీ రోజంటూలేదు. గత ఐదేళ్లలో వైఎస్సార్సీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో గంటకు ఇద్దరు రోజుకు 58 మంది, నెలకు 1700 ఏడాదికి సగటున 20వేలకు పైగానే ప్రమాదాల కారణంగా రోడ్డున పడ్డారు. రహదారులు రోజూ నెత్తురోడుతున్నా అడ్డుకట్ట వేయడంలో గత ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. నివారణపై కనీస శ్రద్ధ చేపలేదు. వాహనదారులకు భద్రత భరోసా కల్పించే విధిని విస్మరించారు. ప్రభుత్వం నుంచి నిధులు రాక పనులు పూర్తికాక రోడ్లు ప్రమాదాలకు నిలయాలయ్యాయి. దీంతో ఇప్పటికీ రోడ్లపై రక్తపాతం కొనసాగుతూనే ఉంది. కూటమి ప్రభుత్వం రహదారి ప్రమాదాల నివారణపై దృష్టి పెట్టింది.

సిఎం చంద్రబాబు రోడ్ సేఫ్టీ కౌన్సిళ్ల బలోపేతానికి నిర్ణయించారు. తరచూ ప్రమాదాలు జరిపే ప్రదేశాలను గుర్తించి భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తనిఖీలు, జరిమానాలు ద్వారా వచ్చే సొమ్ములో 30 శాతాన్ని రోడ్ సేఫ్టీ కౌన్సిల్‌కు నిధిగా కేటాయించాలన్నా నిబంధనలు ఉన్నా జగన్ సర్కార్ పట్టించుకోలేదన్నారు. అందుకే ఏటా కనీసం 100కోట్ల రూపాయలు రోడ్‌సేఫ్టీ కౌన్సిల్‌కు జమ చేయాలని తొలి విడతగా 40 కోట్లనిధులు విడుదల చేస్తున్నట్లు సిఎం తెలిపారు. దీంతో రోడ్ సేఫ్టీ కౌన్సిల్ ద్వారా త్వరలోనే బ్లాక్ స్పాట్ల నిర్మూలన కార్యక్రమాన్ని చేపట్టమన్నారు. రోడ్లపై అతి వేగంగా వస్తోన్న వాహనా >>2



సోమవారం సింగపూర్‌లో అధ్యక్షుడు షణ్ముగరత్నంతో భేటీ అయిన కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, ఎస్. జైశంకర్, పీయూష్ గోయల్ తదితరులు

# పరిశ్రమలు కొత్తపుంతలు

>> దారులు ఎపి వైపు కన్నెత్తి చూడాలన్నా భయపడే స్థితికి చేరారు. సేవారంగంలో పెట్టుబడులు రాబట్టడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రాయశక్తుల కృషి చేస్తుంది. సేవారంగం విస్తరిస్తే యువతకు పెద్ద సంఖ్యలో ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పన, పర్యాటక రంగంపై దృష్టి పెట్టి స్థానిక యువతకు ఉపాధి కల్పన దిశగా ప్రభుత్వం అడుగులు. మన రాష్ట్రంలో తయారైన వస్తు ఉత్పత్తిలో నాణ్యతకు పెద్దపీట, ఎంఎస్ఎంఇలతో స్థానిక యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పన జరుగుతుంది. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తే చిన్న, మధ్య తరగతి పరిశ్రమల స్థాపన జరుగుతుంది. ఆయా పరిశ్రమలకు అవసారలకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం వలన వారు అవకాశాలను అందిపుచ్చుకుంటారు. దీంతో రెండు వైపులా లాభం ఉండటంతో ప్రభుత్వాలు ఎంఎస్ఎంఇల స్థాపనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాయి. అయితే ఎంఎస్ఎంఇలకు అనుమతులు ఇవ్వడానికి కూటమి ప్రభుత్వం సింగిల్ విండో పాలసీని అనుసరించడంపై పారిశ్రామికవేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పారిశ్రామిక వాడల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తే మెరుగైన ఫలితాలు అందిపుచ్చుకోవచ్చు పారిశ్రామిక వాడల్లో అంతర్గత రోడ్లు, అంతరాయం లేని విద్యుత్ సరఫరాలతో పాటు పారిశ్రామిక వాడలకు హైవేలకు అనుసంధానం, అలాగే నీటి సౌకర్యం గ్యాస్ సరఫరా, మెరైన్ అవుట్ ఫాల్ వంటి ఏర్పాటు చేయడం వలన అద్భుత ఫలితాలు సాధించగలమన్నారు.



సోమవారం నాగ్‌పూర్‌లో సౌరశక్తితో పనిచేసే ట్రై సైకిళ్లను పంపిణీ చేసిన కేంద్ర మంత్రి గడ్కరీ

# ముంచేస్తున్న 'గాలి'

## 2030 నాటికి 76 నగరాల్లో భారీగా పెరగనున్న వాయు కాలుష్యం



**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** దేశంలోని 76 నగరాల్లో వాయు కాలుష్యంపై సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ అండ్ పాలసీ (సిఎస్‌టిఇపి) కాలక అధ్యయనం నిర్వహించింది. ఇందులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. కాలుష్యాన్ని తగ్గించేందుకు నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ నిర్దేశించిన లక్ష్యాల్లో కొన్ని నగరాలు మాత్రమే రాబోయే కాలంలో టార్గెట్‌ను అందుకునే అవకాశం ఉందని అధ్యయనం పేర్కొంది. 2019లో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన విషయం తెలిసిందే. జాతీయ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేని 131 నగరాల్లో గాలి నాణ్యతను మెరుగుపరచడమే దీని లక్ష్యం. 2030 నాటికి కేవలం ఎనిమిది నగరాలు మాత్రమే ఉద్గారాలను 40 శాతం తగ్గించగలవని రెండున్నరేళ్లపాటు నిర్వహించిన అధ్యయంలో తేలింది. అంతేకాదు 2019తో పోలిస్తే 2030 నాటికి ఆయా నగరాల్లో ఉద్గారాలు 11 నుంచి 45 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఆయా నగరాల్లో గాలి నాణ్యత పిఎం 10, పిఎం 2.5, ఎస్ఒ 2, ఎస్ఒ ఎక్స్ అనే నాలుగు నిర్దిష్ట కాలుష్య కారకాలను దృష్టిలో పెట్టుకొని అధ్యయనం నిర్వహించింది. 2019ని ఆధార సంవత్సరంగా తీసుకొని 2030 నాటికి కాలుష్య కారకాలు ఎంతవరకు పెరుగుతాయి? లేదా తగ్గుతాయో తెలుసుకునేందుకు అధ్యయనం ప్రయత్నించింది. అధ్యయనం ఫలితాల్లో 70 శాతం కంటే ఎక్కువ నగరాల్లో రవాణా, దేశీయ ఇంధన వినియోగ సర్వేలకు వ్యతిరేకంగా ధ్రువీకరించబడ్డాయి. ఆయా నగరాల్లో వాయు కాలుష్యాన్ని అరికట్టేందుకు సరైన ప్రణాళిక రూపొందించకపోతే 2030 నాటికి అత్యంత హానికరమైన వాయు కాలుష్య కారకమైన పిఎం 2.5 పరిమాణం పెరుగుతుందని అధ్యయం పేర్కొంది.

వాయు కాలుష్యం తగ్గించేందుకు పరిశ్రమలు, రవాణా, నిర్మాణం, వ్యర్థాలను బహిరంగంగా కాల్చివేతపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని.. తద్వారా నేషనల్ క్లీన్ ప్రోగ్రామ్ లక్ష్యాలను సాధించవచ్చని అధ్యయం స్పష్టం చేసింది. బెంగళూరులో సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ అండ్ పాలసీ నిర్వహించనున్న ఇండియన్ క్లీన్ ఎయిర్ సమ్మిట్ 6వ ఎడిషన్‌లో అధ్యయనం ఫలితాలకు సంబంధించిన విజువలైజేషన్ పోర్టల్‌ను ప్రారంభించనున్నారు.

# సార్! మీ పెళ్లెప్పుడు?

## 30 యేళ్లుగా ఇదే ఒత్తిడి: కాశ్మీరీ యువతల ప్రశ్నకు రాహుల్ జవాబు



**శ్రీనగర్, ఆగస్టు 26:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీముందు మరోసారి పెళ్లిప్రస్తావన వచ్చింది. వివాహం ఎప్పుడు చేసుకుంటా రనికాశ్మీరీ యువతులు అడిగినప్రశ్నకు జవాబిస్తూ ఇరవై 30 ఏళ్లుగా ఈ ఒత్తిడిని అధిగమించానని చెప్పారు. ఇటీవల జమ్ముకాశ్మీర్‌లోపర్యటించిన రాహుల్ శ్రీనగర్‌కు చెందిన పలువురు విద్యార్థినులతో ముచ్చటించారు. ఈ సందర్భంలో పెళ్లి చేసుకోవడంపై కుటుంబసభ్యులనుంచి ఒత్తిడి వస్తోందా అని రాహుల్ వారిని ప్రశ్నించారు. అదే సమయంలో మీపెళ్లిఎప్పుడు అంటూ రాహుల్‌నే ఎదురుప్రశ్నవేసారు. దానికి నవ్వుతూ బదులిచ్చిన ఆయన 20-30 ఏళ్లనుంచి ఈ ఒత్తిడినిఅధిగమించా అంటూ సమాధానం ఇచ్చారు. వివాహం గురించి తదుపరిప్రణాళికలు ఏంటని రాహుల్‌నుప్రశ్నించగా ప్రస్తుతానికి అటువంటిదేమీ లేదని అన్నారు. అయినావాటిని తోసిపుచ్చలేమనిచెప్పారు. దాంతో వివాహానికి మమల్నీ ఆహ్వానించండి అంటూ అక్కడున్న విద్యార్థినులుకోరగా తప్పకుండా పిలుస్తానంటూ రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. ఇందుకు సంబంధించినవిడియోను తన ఎక్స్ ఖాతాలో పోస్టుచేసారు. ఈ ఏడాదిజరిగిన లోక్‌సభ ఎన్నికల సమయంలో కూడా రాహుల్ వివాహం గురించి ప్రస్తావన వచ్చింది. సోదరి ప్రియాంక గాంధీతోకలిసి రాయ్‌బరేలిలో ఎన్నికలప్రచారంలో పాల్గొన్న ఆయనకు పార్టీ అభిమానుల నుంచి ఇదే ప్రశ్న ఎదురయింది. పెళ్లి ఎప్పుడు చేసుకుంటారు అన్న ప్రశ్నకు ఇక తొందరగా చేసుకోవాలి అని బదులిచ్చారు.

# వెంకట రెడ్డిపై విచారణ

>> కార్యదర్శి నుంచి అనుమతి పొందారు. ప్రాథమిక విచారణ కొనసాగిస్తున్నారు. ఈ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలుచేపట్టనున్నారు. విజి వెంకటరెడ్డి ఈనెల 31న పదవీ విరమణ చేయాల్సి ఉంది. ప్రస్తుతం ఆయన సస్పెన్షన్‌లో ఉన్నందున పదవీ విరమణ చేయడం సాధ్యం కాదు. గనుల లీజులకేటాయింపు, ఇసుక టెండర్ల ఖరారు. ఒప్పందాల్లో వెంకటరెడ్డి పలు నిబంధనలు ఉల్లం ఘించి అక్రమాలకు పాల్పడినట్లు ఏసిబి గుర్తించింది. వాటికి సంబంధించిన దస్త్రాలను పరిశీలిస్తోంది. ఇసుక గుత్తేదారు సంస్థ జెపి పవర్ వెంచర్స్ ప్రభుత్వానికి రూ.800 కోట్లు బకాయి ఉన్నప్పటికీ సంస్థకు ఎన్‌వోసీ ఎలా జారీ చేశారు. ఎవరి ఆదేశాలమేరకు చేశారనే వివరాలు సేకరిస్తోంది.

# రెవెన్యూ సదస్సులు

>> రోజు సదస్సులు నిర్వహిస్తామని చెప్పారు. భూ ఆక్రమణలు, 22 ఏ భూముల అక్రమాలతో పాటు అన్ని రెవిన్యూ సంబంధిత సమస్యలపై అర్జీలు స్వీకరిస్తామని తెలిపారు. ప్రతి గ్రామానికి తాహశీల్దార్‌తో పాటు ఏడుగురు అధికారులు వచ్చి ప్రజల నుండి అర్జీల స్వీకరిస్తారని చెప్పారు. ప్రతి అర్జీని ఆన్‌లైన్ చేసి అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రతి సమస్యపైన విచారణ జరిపి ఏం చర్యలు తీసుకున్నామో ఫిర్యాదుదారులకు తెలియజేస్తామని చెప్పారు. చంద్రబాబు నేతృత్వంలో ఈ అన్యాయానికి అడ్డకట్టవేస్తుంద న్నారు. భూముల హక్కుదారులకు వర్తింపచేస్తామన్నారు. రూ.700 కోట్లు పెట్టి మాజీ సిఎం జగన్ భూ సర్వే రాళ్లపై పేర్లు వేయించుకున్నాడన్నారు. రాష్ట్రంలో త్వరలో మహిళలకు ఉచిత బస్సు సదుపాయం కల్పిస్తామన్నారు.

వారికి ఏ వాగ్దానాలైతే చేసామో వాటిని పరిష్కరిస్తామన్నారు. ఇకపై జిల్లా, నియోజకవర్గాల స్థాయిలో ప్రజాదర్బర్ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఇక్కడ తీసుకుని ప్రతి అర్జీకి పరిష్కారం ఉంటుందన్నారు.

# ప్రత్యేక చర్యలు

>> లను గుర్తించేందుకు స్పీడ్ గన్లు, బ్రీత్ ఎనలైజర్లు, డ్యాష్ బోర్డు కెమెరాలు, ట్యాబ్స్ కొనుగోలు కోసం 10.69 కోట్లు ఇవ్వాలని ప్రతిపాదనలు పంపగా గత ప్రభుత్వం మూలన పడేసింది. వీటికి కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించింది. రహదారులపై వేగంగా వస్తోన్న వాహనాలను గుర్తించి వారికి జరిమానాలు విధించడం సహా తగిన చర్యలు తీసుకునేందుకు నిధులు అవసరం. వాటిని ఇవ్వాలని కోరినా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. సీఎం చంద్రబాబు వీటన్నింటికీ తక్షణం నిధులు కేటాయింపులు జరిపి కొనుగోలు చేయాలని ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు.

# ఘోర ప్రమాదం

>> ణించారు. లారీ లోయలో పడి లారీ డ్రైవర్ కూడా మరణించారు.

ఐదు మంది అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటనా స్థలాన్ని కడప జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు లక్కిరెడ్డిపల్లె సిఐ కొండా రెడ్డి, రామాపురం ఎస్ఐ వెంకటసుధాకర్‌రెడ్డి, సిబ్బంది, సికెదిన్నె ఎస్ఐ సిఐ మృతులను కారులో నుండి బయటకు లాగారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటసుధాకర్‌రెడ్డి తెలిపారు.

# విద్యుత్ సిబ్బంది బదిలీలకు మార్గదర్శకాలు

**విజయవాడ ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యుత్ సంస్థల్లో బదిలీల కసరత్తును అధికారులు ప్రారంభించారు. ప్రజలతో నేరుగా సంబంధాలున్న విభాగాల్లోర పనిచేసే సిబ్బంది ఒకే చోట ఐదేళ్ల అంతకుమించి పనిచేస్తున్న వారిని బదిలీ చేయాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. బదిలీల మార్గదర్శకాల ప్రకారం సిబ్బంది జాబితానువిద్యుత్ సంస్థలు సిద్ధంచేస్తున్నాయి. ప్రజలతో నేరుగా సంబంధాలుండే దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ కేంద్ర విద్యుత్ పంపిణీ సంస్థ, తూర్పు విద్యుత్ పంపిణీ సంస్థ ఐదేళ్ల అంతకుమించి ఒకే చోట పనిచేస్తున్న సిబ్బందిని బదిలీ చేయాలని నిర్ణయించాయి. ఏ సంస్థ పరిధిలో ఎంత మంది బదిలీ పరిధిలోకి వస్తారన్న జాబితాను అధికారులు సిద్ధం చేస్తున్నారు.

మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో తమకు అనుకూలమైన పోస్టింగుల కోసం ఇప్పటికే ఎవరిస్థాయిలో వారు ప్రయ త్నాలు మొదలుపెట్టారు ఏపీ ట్రాన్స్‌కో, జెన్‌కో లను నేరుగాప్రజలతో సంబంధాలు లేని విభాగా లుగా సంస్థలు పరిగణించాయి. ఈ రెండు సంస్థల్లో కేవలం అభ్యర్థనల మేరకే బదిలీలు చేయాలని అదికారులు నిర్ణయించారు. ఈ మేరకు అంతర్గత ఉత్తర్వులిచ్చారు.

# లొంగుబాటు

>> పొడియంలపైనా రివార్డు ఉందన్నారు. మావోయిస్టుభావజాలంపట్ల నిరాశ ఉద్యమనేతల దౌర్జన్యాలను ఎత్తిచూపుతూ వారు లొంగిపోయినట్లు ఎస్పీ తెలిపారు. తమ ఎదుట లొంగిపోయిన వారికి రూ.25 వేలు చొప్పున సాయంతోపాటు ప్రభుత్వ పాలసీ ప్రకారం పునరావాసాన్ని కల్పిస్తామని ఎస్పీ వెల్లడించారు. బిజాపూర్ జిల్లాలో ఈ ఏడాదిలో ఇప్పటివరకూ 170 మంది సరెండర్‌కాగా 346 మంది నక్సలైట్లు అరెస్టు అయ్యారని ఎస్పీ తెలిపారు.

# అన్న క్యాంటీన్లు

>> దీనిపై కమిటీ వేశామన్నారు. కమిటీ నివేదిక వచ్చాక తదుపరి చర్యలుంటాయన్నారు. పురపాలకశాఖలోని సమస్యలను ఆరునెలల్లోపు పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. సోమవారం ఉదయం కుటుంబంతో కలసి ఆయన తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు.

# రష్యా దాడులను తిప్పికొట్టేందుకు సహకరించాలి

## యూరోపియన్ దేశాలకు జెలెన్‌స్కీ విజ్ఞప్తి

**కీవ్, ఆగస్టు 26:** రష్యా చేస్తున్న వైమానిక దాడులను తిప్పికొట్టేందుకు యూరోపియన్ దేశాలు సహకరించాలని ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీ విజ్ఞప్తిచేసారు. వందకుపైగా క్షిపణులు, మరో వందకుపైగా డ్రోన్లసాయంతో రష్యా ఏకకాలం దాడులను ప్రారంభించిందని, వీటివల్ల యూరోపియన్ దేశాలకు సమీపంలో ఉన్న ప్రాంతాల్లోనే విపరీత నష్టం జరుగుతున్నదని పేర్కొన్నారు. ఉక్రెయిన్‌లోని మా కీలక ప్రాంతాలతోపాటు మ ఏవియేషన్ రంగం, యూరోపియన్ పొరుగు దేశాలు సమిష్టిగా కృషిచేస్తున్నామని, ఎఫ్ 16 యుద్ధవిమానాలు మాకు వైమానిక రంగంలో రక్షణగా నిలుస్తున్నాయని అన్నారు. ఇదే సమైక్యత కొనసాగితే మధ్యప్రాచ్యంలో యూరోప్‌కు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ప్రతిచోటా కూడా జీవితాలకు, ప్రాణాలకు సమాన విలువలే ఉంటాయని ఆయన అన్నారు. ఇరాన్ క్షిపణులను కూల్చివేసేందుకు ఏవిధంగా అమెరికా ఇజ్రాయిల్‌కు సాయపడుతున్నదో తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ ఇతర భాగస్వామ్య దేశాలు మాకు సాయం అందించే సామర్థ్యంతో ఉన్నాయని, ఈ ఉగ్రవాదం నిలిపివేసేందుకు వాటికి అపారమైన అవకాశాలున్నట్లుజెలెన్‌స్కీ పేర్కొన్నారు.

# కేఫ్ ఓనర్‌పై కాల్పులు జరిపిన నిందితులు

## ఐదుగురు అరెస్టు

**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** వాయవ్య ఢిల్లీలోని సత్యానికేతన్ ప్రాంతంలో ఒక కేఫ్ బయట జరిగిన వాగ్వాదంలో కాల్పులు జరిగాయి. ఇందుకు సంబంధించి ముగ్గురు నిందితులను పోలీసులు సోమవారం అరెస్టుచేసారు. గ్లాస్ టేబుల్‌పై కూర్చునే అంశంపై కేఫ్ యజమానితో వాగ్వాదానికి దిగిన వ్యక్తులు చివరకు కాల్పులు జరిపారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన వెళ్లిన పోలీసులు అహ్మద్, ఔరంగజేబ్ అలియాస్ మంగల్ అలియాస్ మోను అనే వ్యక్తులను అరెస్టు చేసారు. మరో ముగ్గురిని అతుల్, జావేద్, ఆదిల్‌గా గుర్తించి వారినికూడా అదుపులోకి తీసుకున్నారు. నిందితులు ఈశాన్య ఢిల్లీలోని జహంగిర్‌పురికి చెందినవారని, అహ్మద్ పుట్టినరోజును జరుపుకునేందుకు ఈ కేఫ్‌కు వచ్చినట్లు తేలింది. జావేద్ ముందు కేఫ్ ఓనర్‌పై కాల్పులు ప్రారంభించాడు. ఆతనిపై పాత నేర చరిత్రకూడా ఉందని, ఆదిల్ అయితే నిరుద్యోగి అని తేలింది. అహ్మద్ ఒక పన్నీర్ వెండార్ అని ఆతడు మహీంద్రా థార్ వాహనాన్ని ఈ పార్టీకోసం మిత్రులకోసం తెచ్చినట్లు తేలింది. ఆతని మేనమామపేరిట ఈ వాహనం రిజిస్టరు అయి ఉంది. డిసిపి రోహిత్‌మీనా మాట్లాడుతూ నిందితుడి ఎస్‌యువిలో అక్రమ ఆయుధాలు ఉన్నాయని, అందువల్లనే వీటన్నింటినీ జప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రాత్రి తొమ్మిది గంటలకు సౌత్ క్యాంపస్ పోలీస్ స్టేషన్‌కు కాల్‌వచ్చిందని వెంటనే అప్రమత్తం అయినట్లు తెలిపారు. కేఫ్ సిబ్బంది మాట్లాడుతూ కొందరు వ్యక్తులు రాత్రి 8.30 గంటలకు కేఫ్‌లో తినేందుకు వచ్చారని, ఒక గ్లాస్ టేబుల్‌పై ఒకరు కూర్చున్నారని, కేఫ్ యజమాని అభ్యంతరంచెప్పాడని అక్కడినుంచి ఘర్షణ మొదలయిందని డిసిపి తెలిపారు. ఆ తర్వాత మరికొందరుఅక్కడికి వచ్చి ఘర్షణ పెద్దదిచేసారని, వచ్చినవారిలో ఒకరు గాలిలోకి కాల్పులుజరిపినట్లు కేఫ్ సిబ్బంది తెలిపారు. వాగ్వాదాం చిలికిచిలికి పెద్దది అయిందని, అదే కాల్పులకు దారితీసిందన్నారు. మంగళ్, అతుల్ ఇద్దరూ కూడా వారాంతపు మార్కెట్లలో చెప్పులు అమ్ముతుంటారని డిసిపి తెలిపారు. పోలీసులు సిసిటివి ఫుటేజ్‌ను స్వాధీనంచేసుకుని ఆధారాలను రాబడుతున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 27-08-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
నవమి రా. 1.34,
రోహిణి మ. 3.37,
వర్జ్యం ఉ. 7.43-9.18,
2) రా. 9.16-10.53
దు. ఉ. 8.32-9.22,
2) రా. 11.35-12.25
రాహుకాలం - మ. 3.00-4.30

## వార్తాఫలం

**మేషం:** దూరప్రాంతాల నుండి ఆహ్వానాలు అందుతాయి. నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు.

**వృషభం:** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. సన్నిహితుల నుండి కీలక సమాచారం అందుతుంది.

**మిథునం:** ప్రత్యర్థులు సైతం మిత్రులుగా మారి సాయం అందిస్తారు. ఇంటా బయటా ప్రోత్సాహం.

**కర్కాటకం :** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. వాహనాలు కొనుగోలు.

**సింహం:** గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. మీలోని ప్రతిభ వెలుగులోకి వస్తుంది.

**కన్య :** ఉద్యోగులకు అదనపు బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. స్వల్పధనలాభం.

**తుల :** ఇంటా బయటా ప్రోత్సాహకరంగా వుంటుంది. అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**వృశ్చికం:** రాజకీయ, పారిశ్రామిక రంగాలలోని వారికి ప్రోత్సాహం లభిస్తుంది. వాహనయోగం.

**ధనుస్సు:** రుణబాధల తొలగి ఊరట చెందుతారు. నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి.

**మకరం:** బంధువులను కలుసుకొని ఉల్లాసంగా గడుపుతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**కుంభం:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. కాంట్రాక్టులు దక్కించుకుంటారు.

**మీనం :** వృత్తి వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 26/08/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:9
1st Prize Rs.100000/- 360366
2nd Prize Rs.7000/- 97876
3rd Prize Rs.3500/-
05596 10088 11595 15792 26977
52598 63699 69466 70637 94357
4th Prize Rs.200/-
1125 4060 5422 5776 6287
6578 6628 7494 8143 9760
5th Prize Rs.100/-
2170 3337 3544 3918 4934
5275 6460 9245 9700 9920
6th Prize Rs.50/-
0008 1427 3943 5472 7495 9015
0090 1757 3980 5489 7501 9186
0110 1758 4045 5655 7537 9242
0191 1888 4143 5809 7670 9297
0395 1925 4204 5932 8064 9337
0625 2067 4303 5996 8226 9392
0867 2330 4360 6020 8330 9405
0880 2366 4444 6077 8352 9499
0995 2395 4660 6463 8427 9559
0997 2412 4671 6544 8456 9562
1023 2509 4682 6573 8469 9637
1145 2521 4715 6577 8471 9655
1197 2677 4837 6722 8548 9839
1233 3028 4891 6725 8757 9921
1246 3293 4971 7015 8780 9974
1393 3507 5145 7153 8826
1425 3540 5211 7279 8974

SINGAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 603540
2nd Prize Rs.7000/- 93106
3rd Prize Rs.3500/-
10284 12770 28053 32294 62227
63209 77570 80974 83843 95158
4th Prize Rs.200/-
0503 0633 2844 2953 3081
5039 8801 9633 9873 9994
5th Prize Rs.100/-
0037 1155 2031 3589 5376
5901 6065 6097 6223 9995
6th Prize Rs.50/-
0155 1825 3146 4709 5840 7786
0231 1967 3473 4976 5843 7912
0232 2123 3618 5003 6262 8111
0240 2155 3629 5028 6324 8388
0371 2187 3652 5042 6341 8410
0439 2219 3659 5102 6354 8659
0587 2239 3678 5106 6392 8749
0693 2273 3915 5120 6636 9049
0890 2357 4128 5121 6645 9081
0917 2420 4264 5249 6929 9362
0938 2481 4332 5327 7105 9432
0978 2524 4410 5391 7267 9580
1352 2644 4413 5431 7355 9825
1408 2658 4514 5498 7389 9896
1474 2714 4538 5575 7411 9917
1662 2904 4612 5696 7417
1705 2921 4682 5823 7729

KUIL SERIES Dr No:9
1st Prize Rs.100000/- 214329
2nd Prize Rs.7000/- 08313
3rd Prize Rs.3500/-
04528 09995 17187 43714 50235
65582 70976 85520 90876 93732
4th Prize Rs.200/-
1111 1204 1370 2383 3017
3304 6456 7421 7822 8924
5th Prize Rs.100/-
0519 0927 3146 3436 4607
5053 7047 8289 9293 9827
6th Prize Rs.50/-
0104 1373 2863 5013 7281 8789
0204 1466 2954 5034 7335 8868
0238 1612 3083 5569 7338 8889
0288 1753 3215 5753 7343 8927
0383 1813 3341 5796 7430 8961
0567 1927 3412 5865 7614 9177
0651 1983 3522 5885 7633 9186
0826 2022 3624 5915 7722 9201
0847 2142 3673 5998 7786 9283
0974 2149 3759 6110 7828 9372
0985 2218 3901 6454 7880 9686
1005 2244 4180 6508 7952 9716
1030 2326 4252 6814 8224 9810
1049 2402 4415 6902 8320 9855
1055 2683 4618 6948 8439 9912
1175 2756 4639 7046 8605
1356 2812 4648 7162 8769

ROSA SERIES Dr No:9
1st Prize Rs.100000/- 972718
2nd Prize Rs.7000/- 93370
3rd Prize Rs.3500/-
07108 20632 35222 41675 53768
82440 89392 89888 90104 99926
4th Prize Rs.200/-
0859 1120 2178 2536 3019
3440 4196 4622 5483 7549
5th Prize Rs.100/-
1747 1801 2558 3042 4043
6762 7063 7686 9235 9864
6th Prize Rs.50/-
0283 1734 2469 4348 7157 8769
0345 1755 2987 4377 7314 8797
0351 1769 3063 4447 7375 8886
0475 1852 3092 4478 7415 8902
0572 1868 3171 4638 7523 8918
0659 1955 3283 5076 7540 8951
0747 1972 3345 5081 7627 9285
0759 2094 3375 5228 7663 9320
0787 2097 3388 5398 7694 9425
0928 2168 3592 5652 7795 9511
1091 2183 3605 5680 7918 9526
1169 2256 3611 6193 7977 9753
1245 2337 3889 6385 8041 9940
1299 2370 3967 6576 8130 9950
1352 2396 4140 6601 8216 9993
1490 2403 4199 6614 8453
1547 2460 4247 6671 8462

DEAR SERIES Dr No:9
1st Prize Rs.100000/- 613234
2nd Prize Rs.7000/- 70095
3rd Prize Rs.3500/-
00708 01498 18163 30900 33297
62590 83351 85312 93306 99296
4th Prize Rs.200/-
1062 2640 3222 3734 4689
6053 6334 7095 8425 8626
5th Prize Rs.100/-
1967 1978 2131 4031 4381
5702 7309 7966 8252 8522
6th Prize Rs.50/-
0064 1614 3194 5044 7579 8636
0155 1768 3242 5076 7637 8642
0230 1966 3271 5190 7767 8655
0276 1983 3305 5567 7791 8928
0324 2134 3366 5800 7835 9039
0464 2257 3379 5808 7867 9042
0473 2578 3402 5845 7892 9050
0742 2582 3604 6012 7902 9153
0745 2603 3702 6137 7958 9160
0798 2607 3747 6233 8092 9202
1220 2619 3774 6280 8200 9519
1291 2691 3855 6546 8206 9552
1360 2751 3997 6836 8302 9587
1456 2942 4065 6849 8373 9758
1519 2962 4233 7122 8501 9801
1528 3017 4313 7406 8608
1538 3050 4652 7430 8625

THANGAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 863621
2nd Prize Rs.7000/- 91879
3rd Prize Rs.3500/-
33287 33809 44353 49768 66909
83254 86591 90165 96687 99778
4th Prize Rs.200/-
1314 2731 3150 3492 3610
3823 4800 6050 9666 9890
5th Prize Rs.100/-
1676 3976 4502 4507 5661
5735 6124 9019 9530 9894
6th Prize Rs.50/-
0000 1304 2827 4600 6732 8154
0285 1354 3022 5150 6978 8192
0289 1456 3056 5178 6994 8208
0398 1477 3075 5243 7003 8306
0434 1512 3123 5349 7252 8394
0672 1819 3155 5351 7253 8807
0711 1864 3203 5368 7270 9097
0712 1998 3208 5439 7281 9159
0778 2015 3246 5966 7419 9418
0835 2021 3360 5986 7455 9755
0885 2119 3497 6018 7569 9779
0942 2140 3505 6221 7591 9831
0954 2163 3779 6280 7718 9834
0963 2268 3885 6335 7743 9898
1044 2474 4063 6354 7783 9941
1053 2554 4398 6709 7898
1265 2626 4463 6730 7954

THE GOVERNMENT OF BODOLAND
Results of 26/08/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:9
1st Prize Rs.100000/- 488944
2nd Prize Rs.7000/- 15251
3rd Prize Rs.3500/-
02071 26172 30475 31176 49155
49387 61592 70318 95401 96202
4th Prize Rs.200/-
0306 4570 4969 7267 7412
8417 8518 8620 9049 9768
5th Prize Rs.100/-
0257 0297 3453 4499 5197
5558 5906 6397 7794 9619
6th Prize Rs.50/-
0084 1935 3897 5106 6319 8008
0088 1961 3974 5163 6323 8544
0108 2133 4003 5277 6342 8584
0124 2211 4049 5466 6428 8604
0336 2270 4101 5478 6442 8720
0671 2316 4326 5509 6667 8779
0956 2480 4440 5510 6781 8928
1170 2718 4644 5597 6831 9024
1294 2731 4730 5648 6841 9059
1316 2829 4808 5810 6942 9071
1323 2876 4822 5890 7427 9221
1368 2884 4902 6043 7502 9416
1464 2953 4910 6056 7503 9446
1588 3369 4931 6079 7553 9837
1681 3409 4945 6093 7738 9959
1830 3659 5021 6214 7787
1877 3746 5033 6250 7882

NALLANERAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 732239
2nd Prize Rs.7000/- 86937
3rd Prize Rs.3500/-
01579 11202 23862 37649 40407
50064 76635 76921 93253 94752
4th Prize Rs.200/-
1447 2351 2949 3584 4292
4642 4799 8580 9003 9943
5th Prize Rs.100/-
1963 2198 2839 3299 4145
6142 7332 8612 8972 9036
6th Prize Rs.50/-
0017 1823 3043 4906 6744 8311
0207 1859 3263 5168 7044 8359
0551 1962 3286 5320 7054 8419
0575 2010 3347 5447 7060 8516
0718 2055 3524 5542 7098 8632
0898 2249 3590 5546 7109 8641
0916 2275 3736 5592 7205 8833
0930 2371 3853 5668 7207 9069
0931 2600 4020 5888 7213 9105
0950 2621 4068 5973 7301 9241
1052 2623 4190 6052 7387 9304
1067 2701 4224 6096 7570 9394
1099 2770 4391 6213 7611 9701
1401 2857 4552 6365 7737 9816
1561 2875 4825 6369 7739 9969
1609 2924 4865 6427 8049
1651 2989 4872 6459 8156

KUMARAN SERIES Dr No:9
1st Prize Rs.100000/- 653186
2nd Prize Rs.7000/- 98605
3rd Prize Rs.3500/-
03642 06455 20140 41088 41614
43986 44091 46146 63556 95695
4th Prize Rs.200/-
0469 0715 2385 3279 3869
4191 5890 6756 7184 8340
5th Prize Rs.100/-
0210 0452 3365 4459 5651
6647 7284 8171 9234 9574
6th Prize Rs.50/-
0032 2313 3302 4533 6602 8275
0104 2333 3318 4623 6645 8299
0137 2409 3355 4707 6712 8331
0158 2437 3415 4716 6902 8430
0367 2449 3493 4748 7173 8573
0627 2455 3511 4761 7212 8646
0718 2468 3782 4913 7325 8841
0835 2473 3842 4949 7370 8887
1193 2830 3885 4958 7562 8928
1287 2905 3937 5151 7577 8940
1322 2968 3946 5242 7727 9129
1482 2975 3958 5263 7891 9351
1530 3001 3969 5310 7970 9621
1859 3029 4015 5612 8071 9634
1995 3102 4107 5627 8105 9933
2075 3219 4151 5766 8192
2239 3288 4176 6359 8203

VISHNU SERIES Dr No:9
1st Prize Rs.100000/- 956748
2nd Prize Rs.7000/- 79935
3rd Prize Rs.3500/-
18435 23927 25608 32664 35542
36025 42507 56073 85181 91189
4th Prize Rs.200/-
2905 3479 4286 5826 6297
7337 7512 8188 8546 9511
5th Prize Rs.100/-
3029 3484 5368 5405 6174
6632 6705 6793 7476 9214
6th Prize Rs.50/-
0112 1965 3442 5011 6785 8164
0268 2128 3521 5100 7195 8179
0310 2440 3704 5149 7257 8238
0352 2459 3868 5243 7294 8248
0529 2488 3925 5296 7295 8337
0537 2504 3935 5307 7323 8359
0664 2522 3946 5316 7467 8403
0682 2596 3953 5481 7626 8551
0816 2604 4114 5793 7763 8883
0839 2618 4139 5933 7777 9183
0896 2695 4266 6059 7789 9286
1046 2876 4304 6085 7818 9440
1104 3019 4349 6247 7926 9752
1196 3031 4424 6261 7951 9811
1412 3089 4555 6292 7998 9957
1436 3235 4587 6640 8025
1565 3242 4862 6726 8149

SWARNALAXMI SERIES Dr No:9
1st Prize Rs.100000/- 913870
2nd Prize Rs.7000/- 24571
3rd Prize Rs.3500/-
13449 13510 35770 46434 46681
57181 68825 79751 81410 92498
4th Prize Rs.200/-
0365 1241 1657 2415 3097
3490 4123 4768 6733 8095
5th Prize Rs.100/-
0141 0995 2913 3582 4197
4268 4773 6742 7167 8793
6th Prize Rs.50/-
0022 1549 3677 5379 7345 9016
0065 1604 3939 5439 7356 9101
0203 1671 3953 5472 7635 9131
0257 1796 4076 5601 7647 9162
0331 1895 4446 5680 7712 9382
0334 1927 4465 5740 7816 9512
0463 1937 4548 5802 7993 9534
0557 2100 4572 6050 8008 9549
0650 2145 4669 6081 8013 9685
0660 2257 4686 6082 8025 9736
0710 2283 4813 6470 8123 9741
0715 2337 4840 6683 8176 9776
0758 2597 4921 6806 8346 9798
1123 2625 5074 6901 8422 9948
1225 2987 5145 6950 8644 9997
1309 3078 5165 7002 8695
1472 3380 5189 7264 8943


LION SERIES Dr No:9
1st Prize Rs.100000/- 745681
2nd Prize Rs.7000/- 78361
3rd Prize Rs.3500/-
12620 12965 23141 23787 34996
56237 56906 67623 89487 91322
4th Prize Rs.200/-
0001 3210 4383 4711 4904
5336 5663 6502 8441 9900
5th Prize Rs.100/-
1527 1730 2764 2834 3627
4487 4975 6648 9216 9645
6th Prize Rs.50/-
0257 1727 3570 5645 6762 8911
0367 1755 3653 5667 6900 8915
0444 1772 3841 5706 7096 9074
0463 2038 3991 5722 7212 9112
0477 2223 4136 5783 7356 9140
0482 2287 4196 5793 7487 9196
0522 2332 4252 6039 7781 9199
0612 2414 4265 6140 7799 9206
0629 2434 4650 6264 7806 9207
0960 2635 4804 6327 7846 9374
1211 2810 4808 6390 8108 9490
1331 2930 5029 6397 8139 9593
1409 3201 5066 6448 8258 9871
1511 3299 5221 6482 8759 9901
1539 3386 5465 6525 8785 9964
1578 3400 5499 6532 8836
1666 3493 5592 6726 8859



## కన్నులపండువగా శ్రీకృష్ణుని గ్రామోత్సవం

**శ్రీకాళహస్తి, ఆగస్టు 26 ప్రభాతవార్త** శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకొని తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి సమీపంలోని 'శ్రీకృష్ణుని ఆలయంలో' సంఘానికి చెందిన చెంచురత్నం యాదవ్ పర్యవేక్షణలో సంబరాలను ఘనంగానిర్వహించారు. శ్రీకృష్ణునికి వేదమంత్రోర్చరణలతో పుష్పయాగాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. పట్టణానికి సమీపంలోని అఖిల భారతయాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీకృష్ణాలయంలో సోమవారం అష్టమి పూజలు ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణునికి అత్యంత ప్రీతమైన పుష్పాలతో ప్రత్యేక ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేపట్టారు. ఉభయదాతలుగా సి.చెంచు రత్నం కుటుంబ సభ్యులు వ్యవహరించారు. అర్చకులు ఆధ్వర్యంలో మంగళవాయిద్యాల నడుమ వేదమంత్రోర్చరణలతో వివిధ రకాల పుష్పాలను స్వామి అర్చనకు వినియోగించారు. చివరగా తులసీదళంతో స్వామివారిని అర్జించి పుష్పయగాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. తదనంతరం స్వామివారికి దూప,దీప నైవేద్యాలను శాస్త్రోక్తంగా సమర్పించారు. పట్టణ నలుమూలల నుండి భక్తజనాలు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి పుష్పయాగంలో పాల్గొన్నారు. విచ్చేసిన భక్తజనానికి ఆలయం తరపున తీర్థప్రసాదాలను అందించారు. ఉదయం శ్రీకృష్ణుడి ఉత్సవ విగ్రహానికి పూల మాల విశేషాలంకరణ చేపట్టి ఆలయం నుంచి పురవీధుల్లో గ్రామోత్సవాన్ని నిర్వహించారు. గ్రామోత్సవం ముందు కోలాటాలు,మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వివిధ రకాలైన డ్రమ్స్ తో గ్రామోత్సవం సాగింది.

ఈ పుష్పయాగ కార్యక్రమంలో అఖిల భారత యాదవ సంఘం నాయకులు సి.చెంచురత్నంయాదవ్, డాక్టర్. చంద్రశేఖర్, కామేష్‌యాదవ్, మునిరాజ యాదవ్, రామకృష్ణయాదవ్ పలువురు యాదవ సంఘ సభ్యులు, ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.



## కృష్ణాష్ణమి శుభాకాంక్షలు
### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**విజయవాడ ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీ కృష్ణ జన్మాష్టమి పర్వదినం సందర్భంగా ప్రజలకు కృష్ణాష్టమి శుభాకాంక్షలును సీఎం చంద్రబాబు తెలిపారు. ఆ శ్రీ కృష్ణభగవానుడు మీ కుటుంబాన్ని ఆనందంతో ఆరోగ్యంతో, ఐశ్వర్యంతో ఆశీర్వదించాలని మనసారా కోరుకుంటున్నాను. గీతాసారంతో జీవితసారం చెప్పిన శ్రీ కృష్ణ పరమాత్ముడిని స్మరించుకోవడం అంటే మన కర్తవ్యాన్ని మనం గుర్తుచేసుకుని ముందుకు సాగడమే. ఏ విషయంలో అయినా మనకు స్ఫూర్తినిచ్చే శ్రీ కృష్ణ తత్వాన్ని సరిగ్గా అర్థం చేసుకుంటే ప్రతి అంశంలో మనం విజయం సాధించవచ్చు. కృష్ణాష్టమి సందర్భంగా ఆ నీలమేఘశ్యాముని కృపా కటాక్షం రాష్ట్రంపై సదా ఉండాలని కోరుకుంటున్నాను.

# తిరుమల సమాచారం

## గోవిందుని సన్నిధిలో నేడు గోకులాష్టమి ఆస్థానం - ఆర్జితసేవలు రద్దు



**తిరుమల,ఆగస్ట్ 26ప్రభాతవార్తప్రతినిధి:** ద్వాపర యుగపురుషుడు శ్రీకృష్ణభగవానుడ్ని కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామిగా స్మరించుకుని తిరుమలలో గోవిందుని ఆలయంలోని బంగారువాకిలిలో నేటి రాత్రికి గోకులాష్టమి ఆస్థానం ఆగమోక్తంగా నిర్వహించనున్నారు. నేటి రాత్రి 8గంటల నుండి 10గంటల వరకు ఉగ్రశ్రీనివాసమూర్తికి, శ్రీదేవిభూదేవి సమేత అమ్మవార్లకు, శ్రీకృష్ణస్వామికి ఏకాంత తిరుమంజనం, ద్వాదశారాధన జరిపిస్తారు. అనంతర ప్రబంధ శాత్తుమొర,గోకులాష్టమి ఆస్థానం చేపడతారు. టిటిడి ఉద్యానవన విభాగం ఆధ్వర్యంలో గోగర్భమ్‌డ్యామవద్ద ఉన్న కాళీయమర్ధన శ్రీకృష్ణుడికి గోకులాష్టమి వేడుకలు నిర్వహిస్తారు. ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు అభిషేకం, నైవేద్యం సమర్పిస్తారు. ఇక్కడ అన్నదానం, ఉట్లోత్సవం జరుగుతుంది. బంగారు సర్వభూపాల వాహనంపై శ్రీకృష్ణ స్వామిని వేంచేపుచేసి నివేదనలు సమర్పిస్తారు. నేడు ఆలయంలో జరిగే ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలను రద్దుచేసింది. తిరుమలలో గోకులాష్టమి వేడుకలకు గోవిందుని ఆలయాన్ని సర్వాంగసుందరంగా ముస్తాబు చేశారు. వివిధ రకాల పుష్పాలతో, పండ్లతో అలంకరించారు. కాగా రేపు మధ్యాహ్నం నుండి శ్రీదేవిభూదేవిసమేత మలయప్ప స్వామి, శ్రీకృష్ణస్వామి వేర్వేరు తిరుచ్చిపై తిరుమాఢవీధుల్లో విహరిస్తారు. యువకులు ఎంతో ఉత్సాహంతో బుధవారం సాయంత్రం ఉట్లను కొడుతూ స్వామికి ఆనందం కలిగిస్తారు.

## 12వ పిఆర్‌సిని వెంటనే నియమించాలి

విజయవాడ ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి 12 వ వేతన సవరణ కమిషన్ ను వెంటనే నియమించాలని ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు కోరారు. ఆ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన చేస్తూ సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ ఉద్యోగులందరికీ వెంటనే మధ్యంతర భృతి చెల్లించాలని కోరారు. విశ్రాంత ఉద్యోగులకు పాత శ్లాబుల ప్రకారం పింఛను చెల్లించాలని ఒప్పంద ఉద్యోగులందరినీ క్రమబుద్ధీకరించాలన డిమాండ్ చేశారు. సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.దామోదరరావు మాట్లాడుతూ ఉద్యోగ విరమణానంతర సదుపాయాలను వెంటనే చెల్లించాలని పొరుగు సేవల ఉద్యోగులకు సంక్షేమ పథకాలన్నీ వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. తదుపరి ఏపీ జేఏసీ అమరావతిలో ఖాళీ అయిన స్థానాల్లో రాష్ట్ర కోశాధికారిగా కె.సంగీతరావు, కో-చైర్మన్‌గా జె.శ్రీనివాసరావు, రాష్ట్ర వైస్ చైర్మన్‌గా ప్రసాదరావు, రాష్ట్ర కార్యదర్శిగా ఆంజనేయ కుమార్‌ను నియమించారు.

## ఇస్రో మిడిల్ లెవల్ మేనేజర్లకు శిక్షణ
### - షార్‌లో వారంరోజుల పాటు కార్యక్రమం




షార్‌లో ఇంజనీర్లతో సమావేశమైన శాస్త్రవేత్తలు

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 26 ప్రభాతవార్త** మానవ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా వారంరోజుల పాటు సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్ (షార్)లో స్ట్రక్చర్డ్ ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నారు. సోమవారం శ్రీహరికోటలోని బ్రహ్మప్రకాష్ హాల్లో ఈ శిక్షణా తరగతులు మొదలయ్యాయి. ఇస్రోలో వివిధ రకాల ప్రాజెక్టులు రూపొందుతున్నాయని, వాటిని ఏ విధంగా జరపాలన్న అంశం మీద ఈ తరగతులు నిర్వహిస్తున్నట్లు షార్ డైరెక్టర్ ఎ.రాజరాజన్ పేర్కొన్నారు. వివిధ ఇస్రో కేంద్రాల నుంచి 40 మంది మిడిల్ లెవల్ మేనేజర్లకు ఇక్కడ శిక్షణ ఇస్తున్నారు. షార్ డైరెక్టర్ రాజరాజన్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా, ముఖ్య అతిథిగా యుఆర్ రావు శాటిలైట్ సెంటర్ డైరెక్టర్ ఎం.శంకరన్ పాల్గొన్నారు. ఇస్రో సీనియర్ శాస్త్రవేత్తలు, ఇండస్ట్రి నిపుణులు,

అకడమిక్ నిపుణులు, వివిధ ప్రాజెక్టుల మేనేజ్‌మెంట్ ఇంజినీర్లకు శిక్షణ ఇస్తారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంపిసి డిప్యూటీ డైరెక్టర్ జి. రమేష్‌బాబు, అసోసియేట్ డైరెక్టర్ ఎ.సయ్యద్ హమీద్, ఎంఎస్ఎ గ్రూప్ డైరెక్టర్ పి.గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వరుస సెలవులతో కొండ కిటకిట
### - వెంకన్న సర్వదర్శనానికి 24గంటలు

**తిరుమల,ఆగస్ట్ 26 ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతం,వరుససెలవులుతో తిరుమలకు భక్తులు పోటెత్తారు. సోమవారం కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలకు, విద్యాసంస్థలకు సెలవులు రావడంతో గత శనివారం నుండి ఏడుకొండలు భక్తజనసంద్రంగా మారాయి. శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం లక్షమందికిపైగాభక్తులు తిరుమలకు చేరుకోవడంతో సోమవారం కూడా కొండ కిటకిటలాడుతోంది. ఉదయానికే తిరుమలలో వైకుంఠం-1,2 క్యూకాంప్లెక్స్‌లు నిండిపోయి భక్తుల క్యూలైన్లు ఆలయం వెలుపలకు చేరాయి. ఉదయం 6గంటల సమయానికి సాధారణ సర్వదర్శనం కోసం 24గంటలు సమయం పడుతోంది. వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులకు మరో 10గంటలు అదనపు సమయం దర్శనానికి పట్టవచ్చు. దీంతో టిటిడి అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలందిస్తున్నారు. 51వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

## అన్నప్రసాదానికి విరాళమిస్తే దాతపేరున వడ్డింపు
### - ఒకరోజు వ్యయం రూ.38లక్షలు



**తిరుమల,ఆగస్ట్ 26ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవాడా గోవిందా...వేంకటరమణా గోవిందా....అంటూ కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు రుచిగా, శుచిగా అన్నప్రసాదాలు వడ్డించేందుకు దాతలు ముందుకు రావాలని తిరుమల తిరుపతి దేవస్థానం పిలుపునిచ్చింది. ఈ పథకం క్రింద దాత ఒకరోజుకు 38లక్షలు రూపాయలు విరాళాలిస్తే దాత స్వయంగా వచ్చి వడ్డించే అవకాశమేగాక దాత పేరు ప్రదర్శన చేస్తామని తెలిపారు. తిరుమలకొండపై భక్తులు ఆకలి అనేది తెలియకుండా అక్షయపాత్రలా వచ్చిన ప్రతి ఒక్క భక్తుడికి రుచిగా అన్నప్రసాదాలు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలోనేగాక మరికొన్ని ప్రాంతాల్లో అన్నప్రసాదాలు అందిస్తున్నారు. ఇందుకుగాను ఒకరోజు విరాళ పథకం ప్రారంభించి, ఉదయం అల్పాహారం కోసం 8లక్షలు రూపాయలు, మధ్యాహ్నం భోజనం కోసం 15లక్షలు, రాత్రి భోజనం కోసం 15లక్షలు రూపాయలు అందించి దాతలు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించవచ్చు. విరాళం అందించే దాత పేరు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో ప్రదర్శిస్తారు. దాతలు కోరిక మేరకు ఒకరోజు ఇక్కడ అన్నప్రసాదాలు వడ్డించే అవకాశం ఉంది.

**- తిరుమలలో అన్నప్రసాదాలు ప్రాంతాలు:** దేశవిదేశాల నుండి ఏడుకొండలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు తిరుమలలో రుచిగా, శుచిగా పలు ప్రాంతాల్లో అన్నప్రసాదాల కౌంటర్లు ఏర్పాటుచేసి పంపిణీ చేస్తున్నారు. మాతృశ్రీ వెంగమాంబ అన్నప్రసాద భవనం, వైకుంఠం క్యూకాంప్లెక్స్ 1,2,లోని కంపార్టుమెంట్లు, వృద్ధులు,దివ్యాంగులు వేచి వుండే కాంప్లెక్స్, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన కంపార్టుమెంట్లు, ప్రదాన కల్యాణకట్టలో టీ,కాఫీ, పాలు అందిస్తున్నారు.

చక్కెర పొంగలి, చట్నీ,అన్నం, కూర, సాంబారు, రసం, మజ్జిగతో భక్తులకు వడ్డిస్తున్నారు. అన్న ప్రసాదాల తయారీకి రోజుకు 14నుండి 16.5 టన్నుల బియ్యం, 6.5టన్నుల నుండి 7.5 టన్నుల కూరగాయలు వినియోగిస్తున్నారు.

## పారిశ్రామివేత్తలుగా ఎదిగేందుకు 'ఎంటర్‌ప్రెన్యూర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం'

**విజయవాడ ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఉన్నా వివిధ వర్గాలకు చెందిన యువతకు బాసటగా నిలవాలని ఏపీ ప్రభుత్వం కార్యచరణ సిద్ధం చేస్తుంది. "ఎంటర్‌ప్రెన్యూర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం" అనే కొత్త కార్యక్రమాన్ని తీసుకు వచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. బీసీ ఆర్థికంగా వెనుకబడిన తరగతులు, కాపు యువతను ఔత్సాహిక పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. పరిశ్రమల సిలబస్‌కు అనుగుణంగా 4 లేదా 6 వారాలు శిక్షణ అందించనున్నారు. ఒక్కో అభ్యర్థిపై అయ్యే ఖర్చును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల నుంచి భరించనున్నారు. ఏటా 2000 ల మందిని ఔత్సాహిక పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దేలా అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఇందులో 1000 మంది బీసీలు, ఆర్థికంగా వెనుకబడిన తరగతులను చెందిన 500 మంది, కాపు సామాజిక వర్గం నుంచి 500 మంది ఉండనున్నరు. ఈ నేపథ్యంలోనే ఆయా వర్గాల నుంచి ఒక్కో బ్యాచ్‌కు 30 మంది చొప్పున ఎంపిక చేసి శిక్షణ ఇవ్వనున్నారు. ఈడీపీ కార్యక్రమం ఏడాది పొడవునా కొనసాగేలా అధికారులు కార్యాచరణ సిద్ధం చేశారు. శిక్షణకు ఎంపిక చేసేందుకు ప్రత్యేక విధానం, ప్రశ్నావళిని అనుసరించనున్నారు.

## సునామీలా శివభక్తులు:వందల సంఖ్యలో అభిషేకాలు
### రాహుకేతుదోష నివారణ పూజలకు గంటల కొద్దీ నిరీక్షణ



**శ్రీకాళహస్తి,ఆగస్టు 26 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని పంచభూత లింగాల్లో వాయు లింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయం ఇసుకేస్తే రాలనంత రద్దీచోటు చేసుకుంది.సోమవారం శ్రీకాళహస్తీశ్వరునికి అభిషేకాలు జరుపుటకుభక్తులు తండోప తండాలుగా వస్తారు.అయితే సోమవారం గోకులాష్టమి,కృత్తిక కావటంతో తమిళనాడుకు చెందిన భక్తులు సునామిలా కదలి వచ్చారు. ఆలయాధికారులు అందించిన సమాచారం మేరకు 30వేల మంది దర్శనం చేసుకున్నట్లు తెలిపారు. దక్షిణ కైలాసంలో వెలసిన కృష్ణుని ఆలయాలు భక్తులతో కిట కిటలాడాయి. మహిమాన్వితమైన రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు. ఓ వైపు సామాన్య భక్తులు శివయ్య దర్శనం, రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకొనుటకు తహ తహ లాడగా విఐపిలు లెక్కలేనంత మంది వచ్చారు.అయితే ఆలయ ప్రోటోకాల్‌మేరకు ఎవ్వరికి ఇబ్బంది లేకుండా డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి పిఆర్ఓ రవి, టెంపుల్ ఇన్స్ పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం నాయుడు,సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్‌లు పర్యవేక్షించారు.వచ్చిన విఐపిలకు చైర్మెన్ అంజూరు శ్రీనివాసులు భక్తులకు ఇబ్బంది లేకుండా దర్శనాలకు ఏర్పాట్లు చేసారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయం మూడు రోజుల నుంచి భక్తులతో కిట కిట లాడింది. ఈ నేపథ్యంలో ఆదివారం మధ్యాహ్నం నుంచి సునామిలా వచ్చిన భక్తులతో పట్టణం కిట కిట లాడింది.సోమవారం ఉదయం స్వామి అమ్మవార్ల అభిషేకాలకు వందలాది మంది హాజరయ్యారు. సాధారణంగా ఇక్కడి ఆలయంలో అభిషేకాలకు పది మందిని మాత్రమే అనుమతించాలి. భక్తుల మనోభావాలను దెబ్బతీయకుండా వచ్చిన భక్తులను సంతృప్తి పరచుటకు పాలకులు అధికారులు చొరవ చూపుతున్నారు. ఈ నేపథ్యంలో వచ్చిన భక్తులకు స్వామి అమ్మవార్ల అభిషేక దర్శన భాగ్యం కల్పిస్తున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలు 4 వేలు దాటాయంటే ఇక రద్దీ అర్థమౌతుంది.సోమవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే స్వామి అమ్మవార్ల పూజలకు విశేష సంఖ్యలో హాజరయ్యారు.ఇక అభిషేకాల పరిస్థితి పరిశీలిస్తే 190 జరిగాయి,మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 39 రాహుకేతుదోష నివారణ పూజలు 4438 ప్రత్యేక దర్శన టిక్కెట్లు ద్వారా 4448 మంది ప్రవేశించారు.ప్రదోష నంది సేవలో 26 మంది పాల్గొన్నారు.ఆలయంలో కొత్తగా ప్రవేశ పెట్టిన నిత్యకళ్యాణానికి భక్తుల నుంచి స్పందన వచ్చింది, సోమవారం 12 కళ్యాణోత్సవాలు జరిగాయి.పాతికవేల మంది దర్శనం చేసుకున్నట్లు రికార్డు అయ్యింది.

**శివయ్య సేవలో విఐపిలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి సోమవారం పలువురు అతిథులు వచ్చారు.

ఈ నేపథ్యంలో తెలంగాణ దేవాదాయశాఖ కమషనర్ హనుమంత రావు కుటుంబసభ్యులతో తదితరులు హాజరై పూజలు జరిపించుకున్నారు. అభిషేకాల్లో పాల్గొన్నారు.

## అందరికీ మంచి జరగాలని ప్రార్థించాం - తిరుమలలో ప్రముఖులు



**తిరుమల,ఆగస్ట్ 26ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు ప్రజలకు మంచి జరగాలని, దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలపై మెండుగా ఉండాలని ఆకాంక్షించినట్లు ప్రముఖులు తెలిపారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్‌లో మహారాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకటరమణ, ఎంఎల్ఎ బగ్గురమణమూర్తి, శివసేన నేత మిలింద్ నర్వేకర్ కుటుంబంతో వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనంచేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## యుపిఎస్ పథకంతో పెన్షనర్లకు సామాజిక భద్రత - రైల్వేలో విజయోత్సవాలు



కేంద్రం యుపిఎస్ పెన్షన్ పథకాన్ని ప్రవేశ పెట్టిన నేపథ్యంలో సంబరాలు జరుపుకుంటున్న రైల్వే కార్మికులు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 26 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ సర్వీసులో ఏకీకృత పెన్షన్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించడం పట్ల రైల్వే వర్గాల్లో ఆనందోత్సాహాలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా సోమవారం స్థానిక రైల్వే సి అండ్ డబూల్య డిపో , డీజిల్ షెడ్ తదితర కార్యాలయాల్లో రైల్వే కార్మికులు కేకులు కట్ చేసి విజయోత్సవ సభలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో అఖిల భారత రిటైర్డ్ రైల్వే మెన్స్ వెల్ఫేర్ అసోషియేషన్ డివిజనల్ కార్యదర్శి మస్తాన్‌వలి, సిసిఎస్ డైరెక్టర్ సుధాకర్ తదితరులు కేకులు కట్ చేసి విజయోత్సవ సభలను ఘనంగా జరుపుకున్నారను. ఈ కార్యక్రమాల్లో వక్తలు మాట్లాడుతూ.. ఉద్యోగుల నుంచి పాత పెన్షన్ పథకం పునరుద్ధరణ కోసం డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం యుపిఎస్ పై ప్రవేశ పెడుతున్నట్లు కీలక ప్రకటన చేసిందన్నారు. జాతీయ పెన్షన్ స్కీమ్‌కి బదులుగా కొత్తగా ఏకీకృత పెన్షన్ స్కీమ్ ప్రారంభించాలని నిర్ణయించిం దన్నారు. ఎన్‌పిఎస్ పథకాన్ని మెరుగు పరచాలని దేశ వ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగుల దీర్ఘకాలంగా అనేక పోరాటాలు, ఉద్యమాలు చాలా రోజులుగా డిమాండ్ చేస్తున్నారన్నారు. ఇందులో సంస్కరణల కోసం ఏప్రిల్ 2023లో ప్రధాని నరేంద్రమోదీ డాక్టర్ సోమనాథన్ నేతృత్వంలో ఓ కమిటీ ఏర్పాటు చేశారన్నారు. ఈ కమిటీ వందకుపైగా ప్రభుత్వ ఉద్యోగుల సంస్థలతో సంప్రదింపులు జరిపిందని, దాదాపు అన్ని రాష్ట్రాలతోనూ చర్చలు జరిపిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంస్థలకు సైతం ప్రాధాన్యం ఇచ్చారన్నారు. ఈ అంశాన్ని ప్రధాని సీరియస్‌గా తీసుకొని కమిటీ సిఫార్సుల మేరకు ఏకీకృత పింఛన్ స్కీమ్‌కు ప్రభుత్వం ఆమోదిం చిందన్నారు. 25 ఏళ్ల పని చేసే ఉద్యోగికి పూర్తి పెన్షన్ వస్తుందని ప్రభుత్వం పేర్కొంది. యూపిఎస్ స్కీమ్ ద్వారా దేశ వ్యాప్తంగా 23 లక్షల మంది కేంద్ర ఉద్యోగులు లబ్ధి పొంద నుండగా 1 ఏప్రిల్ 2025 నుంచి అమలులోకి రాబోతున్నదన్నారు. పదేళ్ల సర్వీస్ చేసిన వారికి రూ.10వేల పెన్షన్ వస్తుందని పేర్కొన్నారు. ఉద్యోగులు సర్వీసులో ఉండగా మరణిస్తే వారి భార్యకు 60 శాతం పెన్షన్ ఇస్తారని పేర్కొన్నారు. సర్వీసులో 25 సంవత్సరాలు పూర్తయిన వారికి పూర్తి పెన్షన్ స్కీమ్‌ని కేంద్రం తెచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో జీవన్ బాబు, గౌస్, నజీర్, మోహన్, నాగశేఖర్, బాషా, సుధాకర్, రమణ, కార్మికులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## పలువురు ఐఎఎస్‌ల బదిలీలు, పోస్టింగ్స్

**విజయవాడ ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో పలువురు ఐఎఎస్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవలే ట్రైనింగ్ పూర్తి చేసుకున్న కొత్త ఐఎఎస్‌లను పోస్టింగ్స్ ఇచ్చింది. మార్కాపురం సబ్ కలెక్టర్‌గా వెంకట్ త్రివినాగ్ , పాలకొండ సబ్ కలెక్టర్‌గా యశ్వంత్‌కుమార్ రెడ్డి, నర్సీపట్నం సబ్ కలెక్టర్‌గా కల్పశ్రీ, పెనుకొండ సబ్ కలెక్టర్‌గా మౌర్య భరద్వాజ్, తిరుపత సబ్ కలెక్టర్‌గా రాఘవేంద్ర మీనా, పాడేరు సబ్ కలెక్టర్‌గా శౌర్యమన్ పటేల్, కందుకూరు సబ్ కలెక్టర్‌గా తిరుమణిశ్రీ పూజ, తెనాలి సబ్ కలెక్టర్‌గా సంజన సింహ నియామకమయ్యారు.

## క్రీడాకారులతో 'నా ఫిట్నెస్ నా ఆరోగ్యం కోసం' ఫిట్ ఇండియా ప్రతిజ్ఞ

**విజయవాడ ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయ స్పోర్ట్స్ దినోత్సవం జరుగుతుంది.ఈ సందర్భంగా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో ఫిట్ ఇండియా ప్రతిజ్ఞ పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. క్రీడాకారులతో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి డీఎస్డీవో ఎస్ఎ అజీజ్, డిస్టిక్ స్పోర్ట్ అథారిటీ డిస్ట్రిక్ట్ కోచ్ లు సాముహికంగా ప్రతిన చేసారు. చురుకైన, ఆరోగ్యకరమైన జీవన శైలిని పెంపొందించడానికి నా ఫిట్నెస్, ఆరగ్యోం కోసం ప్రతిరోజూ 30 నిమిషాలు కేటాయిస్తాను. తన కుటుంబ సభ్యులు , ఇరుగుపొరుగు వారిని ఫిట్‌గా ఆరోగ్యంగా ఉండేలా ప్రోత్సహిస్తాను అని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఎన్టీఆర్ జిల్లా కోచ్‌లు పి.రవికుమార్ ,ఫుట్ బాల్ కోచ్ జగదీష్ కబడ్డీ కోచ్ ఇసాక్ ,బాక్సింగ్ కోచ్ స్వామి, వెయిట్ లిఫ్టింగ్ కోచ్ సంతోష్, బాస్కెట్ బాల్ కోచ్ భాస్కర్, వాలీబాల్ కోచ్ రామాంజనేయులు, యోగా కోచ్ ముంతాజ్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తులరద్దీకి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు
### - ట్రాఫిక్ సమస్యలేకుండా పార్కింగ్ :టిటిడి సివిఎస్ఒ శ్రీధర్

**తిరుమల,ఆగస్ట్ 26ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవేంకటేశ్వరస్వామికి అక్టోబర్ 4వతేదీ నుండి జరగనున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో భక్తుల రద్దీకి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లుచేయాలని టిటిడి సివిఎస్ఒ ఎస్. శ్రీధర్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా బ్రహ్మోత్సవాల సమయంలో భక్తుల భద్రతపై దృష్టి సారించాలన్నారు. అశేషసంఖ్యలో భక్తులు విచ్చేయనున్నందున గత తప్పిదాలు, అనుభవాలను దృష్టిలో ఉంచుకుని భద్రత పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను సోమవారం సివిఎస్ శ్రీధర్ , విఎస్ఒలు నెట్టంతులసీవెంకటరావ్‌కుమార్, అల్లంసురేంద్ర, నందకిశోర్, ఏవిఎస్ఒలు సాయిగిరిధర్, మనోహర్, ఇంజనీరింగ్ అధికారులు సుబ్రమణ్యం, సుదాకర్‌తో కలసి సోమవారం ఉదయం ఆలయం ముందు భాగం, ఆలయ పరిసరాలు, మాఢవీధుల్లోని గ్యాలరీలు, ప్రవేశనిష్క్రమణ ద్వారాలు పరిశీలించారు. బ్రహ్మోత్సవాల్లో ట్రాఫిక్ సమస్య లేకుండా వాహనాల పార్కింగ్, పార్కింగ్‌కు అనువైన ప్రాంతాలను గమనించాలని సూచనలు చేశారు.

అక్టోబర్ 4నుండి 12వతేదీ వరకు జరిగే సాలకట్ల బ్రహ్మోత్స వాల్లో భక్తుల భద్రత, పార్కింగ్ అంశాలు, మాఢవీధుల్లోని గ్యాలరీల్లో సౌకర్యాలపై ప్రధానంగా విజిలెన్స్ దృష్టి సారించింది. భక్తులకుసాఫీగా వాహనసేవల వీక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు.

వార్త


నిరంతరం నిన్ను ఎవరో కనిపెట్టి చూస్తున్నారన్న స్పృహతో నీవు ప్రవర్తించు.

-ఎమర్సన్

# సూత్రధారులే మూలం!


ఎన్ని చట్టాలు చేసినా, ఎంతమంది అధికారులను నియమించినా, మరెన్నిసార్లు హెచ్చరించినా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఎర్ర చందనం దుంగల స్మగ్లింగ్‌ను నియంత్రించలేకపోతున్నారు. అరుదైన, ప్రపంచంలో ఎక్కడా దొరకని ఎర్ర చందనం వృక్షసంపదను కాపాడేందుకు పాలక పెద్దలు తీసుకుంటున్న చర్యలు ఏమాత్రం ఫలితాలు ఇవ్వలేకపోతున్నాయి. ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు. అవసరమైన అన్ని హంగులు కల్పించారు. ప్రాణాలకు తెగించి ఆ సిబ్బంది రాత్రింబవళ్లు ఆ వృక్షసంపదను కాపాడేందుకు కృషి చేస్తున్నారు. పదుల సంఖ్యలో స్మగ్లర్లు టాస్క్‌ఫోర్స్ సిబ్బంది చేతిలో మరణించినా ఏమాత్రం వెలువడడం లేదు. కొన్ని సందర్భాల్లో సిబ్బందిపై దాడులకు చివరకు చంపడానికి కూడా స్మగ్లర్లు వెనుకాడడం లేదు. ఇందుకు వారు తుపాకులువంటి మారణాయుధాలను కూడా వాడుతున్న విషయం వారివద్ద నుండి స్వాధీనం చేసుకుంటున్న తుపాకులే సజీవ సాక్ష్యం. ఈ యేడాది ఫిబ్రవరిలో ఎర్రచందనం తరలిస్తున్న ఒక కారును కానిస్టేబుల్ ఆపే ప్రయత్నం చేయడంతో తొక్కించుకుంటూ స్మగ్లర్లు వెళ్లిపోయారు. తీవ్రంగా గాయపడ్డ కానిస్టేబుల్‌ను ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేస్తుండగానే మరణించాడు. అయితే సహచర ఉద్యోగులు ఢీకొట్టి పారిపోతున్న వాహనాన్ని వెంబడించి కొంతదూరం వెళ్లిన తర్వాత పట్టుకోగలిగారు. అందులో ఇద్దరు స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నారు. ఇలాంటి సంఘటనలు తరుచుగా జరుగుతున్నాయి. నిందితులను తమిళనాడుకు చెందిన వారిగా గుర్తించారు. గత మూడు, నాలుగు దశాబ్దాలుగా అత్యంత విలువైన ఈవృక్ష సంపద తరలిపోతూనే ఉన్నది. ప్రతిసారి కూలి కోసం వచ్చి ఎర్రచందనం చెట్లను కూలగొడుతున్నకూలీలే పట్టుబడుతున్నారు తప్పవారి వెనుక ఉన్న పెద్దల హస్తం వెలుగుచూడడం లేదు. ఆ ప్రాంతంలో ఎవరిని అడిగినా ఎర్రచందనం స్మగ్లింగ్ వెనుక పాత్ర ఎవరెవరిది ఉందో కథలుకథలుగా చెప్తారు. అయినా పాలక పెద్దలు ఆవైపు దృష్టిసారించకుండా మూలాల్లోకి వెళ్లకుండా ఈ అక్రమ స్మగ్లింగ్‌ను నిరోధించేందుకు ప్రయత్నం చేయడం ప్రయోజనం లేకుండాపోతున్నది. ప్రపంచంలో ఎక్కడా దొరకని ఈ ఎర్రచందనం ఆంధ్రప్రదేశ్‌లో కడప, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో మాత్రమే ఈ వృక్షసంపద విస్తరించి ఉంది. వీటిని 1973లో అరుదైన వృక్షాల జాబితా సైట్స్ (కన్వెన్షన్ ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రేడింగ్ ఎన్‌డేంజర్డ్ స్పైస్)లోకి చేర్చారు. ఆనాటి నుంచి ఎర్రచందం దుంగలు ఎగుమతిపై నిషేధం అమలులోకి వచ్చింది. కేవలం కొన్ని ప్రాంతాలకే పరిమితమైన ఈవృక్షాలను సంరక్షించేందుకు పాలకులు పటిష్టమైన చర్యలే తీసుకున్నారు. వాస్తవంగా చూస్తే ఈ ఎర్రచందనానికి భారత్‌లో పెద్ద గిరాకీలేదు. మార్కెట్ కూడా లేదని చెప్పొచ్చు. జపాన్, చైనా దేశాల్లో ఊహించని రీతిలో డిమాండ్ ఉంది. అది అంతకంతకు పెరుగుతుండడం కోట్లాది రూపాయల ఆదాయం వస్తుండడం ఎర్రచందనాన్ని స్మగ్లర్లు అక్రమంగా విదేశాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. సముద్రమార్గాల ద్వారా దేశ సరిహద్దులను దాటించేందుకు ఎప్పటికప్పుడు కొత్త వ్యూహాలను అనుసరిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో వ్యవసాయోత్పత్తుల పేరుతో బోగస్ అనుమతులు కూడా పొందుతున్నారు. చెన్నై, ముంబయి, కొచ్చి తదితర రేవుల నుంచి సరుకు రవాణా ఓడల ద్వారా తరలిపోతున్నది. రోడ్డు మార్గాలను కూడా వదిలిపెట్టడం లేదు. ఢిల్లీ, చండీఘడ్ గోదాముల్లో దాచిన సరుకును ఒక వ్యూహం ప్రకారం నేపాలకు తరలిస్తున్నారు. అక్కడి నుంచి చైనాకు రవాణా అవుతున్నది. ఇదే కాదు మణిపూర్, మిజోరం రాష్ట్రాల నుంచి కూడా ఈ రవాణా యధేచ్ఛగా జరుగుతున్నట్లు సమాచారం. ఈచెట్లు కేవలం వెలుగొండ, శేషాచలం అడవుల్లో మాత్రమే పెరగడానికి కారణం ఏమిటో ఇప్పటికీ మన శాస్త్రవేత్తలు కనుక్కోలేకపోతున్నారు. 1700 సంవత్సరంలో బ్రిటిష్ శాస్త్రవేత్తలు ఎర్రచందనం చెట్లను దేశంలోని వివిధ ప్రాంతాలకు చివరకు తమ దేశానికి కూడా తీసుకువెళ్లి పరీక్షలు జరిపారు. చెట్లు అనుకున్న రీతిలో పెరగడం లేదు. పెరిగినా నాణ్యత లభించడం లేదు. ఇక ఈ చెట్లకు ఇంత విలువ ఎందుకు వస్తున్నది? ఎందుకు ఉపయోగిస్తున్నారు? తదితర విషయాల్లో ఇప్పటికీ స్పష్టత లేదు. సంగీత పరికరాలకు, ఆటంబాంబుల కోసం జపాన్ వీటిని కొంటున్నదని ప్రచారం జరిగినా ఆ తర్వాత తప్పని తేలిపోయింది. అణుఇంధన తయారీలోనూ, శృంగార సామాగ్రి తయారీలోనూ వీటిని వాడుతున్నట్లు ఊహాగానాలు వెలువడుతున్నాయి. అటు జపాన్ కానీ, ఇటు చైనా కానీ తాము వాటిని ఎందుకు కొంటున్నామో, ఎందుకు ఉపయోగిస్తున్నామో తదితర అంశాలు ఏవీ బయటకు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. అంతర్జాతీయ బయోడైవర్సిటీ సంస్థ అధ్యయనం ప్రకారం ఒక టన్ను ఎర్రచందనానికి ఆరేడు కోట్ల రూపాయల వరకు ధరపలుకుతుందని చెప్తారు. అందుకే రాయలసీమలోని కొన్ని మాఫియా ముఠాలు కొందరు ఫ్యాక్షన్‌నేతలు, మరికొందరు రాజకీయ నాయకులు ఎర్రచందనం స్మగ్లింగ్‌ను తమ వ్యాపకంగా మార్చుకున్నారు. దీనికితోడు అటవీ పోలీసుశాఖ సిబ్బంది, అధికారుల్లో కొందరు వారితో చేతులు కలుపుతున్నట్లు ఆరోపణలున్నాయి. చట్టాల్లోనిలోపాలు, లొసుగులుకూడా స్మగ్లర్ల పాలిటవరంగా మారుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలి. కడుపు కూటికోసం ఈ చెట్లను కూల్చేందుకు వస్తున్న కూలీలు పాత్రధారులే. వీరివెనుక ఉన్న సూత్రధారులను బయటకు తీసి మూలాలపై చర్యలు తీసుకుంటేనే ఈ స్మగ్లింగ్ ఆగుతుంది.

తెలివిగల వ్యక్తికి తప్పనిసరిగా ఎల్లప్పుడూ ఉండే లక్షణం ప్రతి విషయాన్ని తెలుసుకోవాలనే ఆతృత.



-శామ్యూల్‌జాన్సన్

ధనం ఉండి మిత్రులను సంపాదించడం సులభం. అది లేకుండా మిత్రులను కలిగి ఉండటం గొప్పతనం.



-బర్ట్రండ్ రస్సెల్

## ప్రజావాక్కు



### అప్పరహిత భారత్ సాధ్యమేనా?

ఒక్కమాటలో నిర్భయంగా చెప్పాలంటే అప్పు చేయనిది ఉప్పులేని పప్పుకూడు కూడా పుట్టదు. ఒక్కపూట కూడా గడవదు గాక గడవదు అన్న విధంగా ఉంది నేడు మన భారతదేశ ఆర్థికవ్యవస్థ తీరుతెన్నులు. ఎందుకంటే 2014లో ఎన్డీయే అధికారంలోకి వచ్చేసరికి భారతదేశ అప్పు 45లక్షల కోట్లు. ప్రస్తుతం మనదేశం అప్పు దాదాపు ట్రిబుల్ అంటే 120 లక్షల కోట్లు దాటింది. ఇక 70 యేళ్లకు 45 లక్షల కోట్లు అయితే కేవలం ఏడేళ్లలో 75 లక్షల కోట్లు అయింది. ప్రతిరోజు 500 కోట్లు అప్పు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల, వంట గ్యాస్ సిలిండర్ల ధరలు ఆకాశాన్ని అంటడం, ప్రభుత్వ ఆస్తులఅమ్మకం ఈ డబ్బంతా ఎక్కడికిపోతుంది అనేది సమాధానం లేని మిలియన్ డాలర్ల ప్రశ్నగానే మిగిలిపోతున్నది.

-బుగ్గన మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### హామీలను అమలుపరచండి

మేము అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రూపాయలవరకుక్రాఫ్‌ఎలోను మాఫీచేస్తామని ఎన్నికలకు ముందు వరంగల్ సభలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ పథకాన్ని ప్రకటించడంతోపాటు, ఎన్నికల ప్రకారంలోరేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే డిసెంబర్ 9తారీఖు రైతులందరికి ఒకే దఫాలో రెండులక్షల రుణ మాఫీ చేస్తామని ప్రకటించినందుకు రైతులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేశారు. అధికారంలోకి వచ్చిన ఏడు నెలల తర్వాత రుణమాఫీకి శ్రీకారం చుట్టిన రేవంత్‌రెడ్డి 2018డిసెంబర్ నుండే రుణమాఫీ అంటూ సన్నాయినొక్కులు నొక్కడంతో అంతకుముందు బిఆర్‌ఎస్‌పార్టీ హయాంలో రుణమాఫీ అమలుకానీ రైతులను ప్రస్తుత ప్రభుత్వం ముంచిందని విమర్శలు చేస్తున్నారు.

-బూర్గుపల్లి కృష్ణయాదవ్, హైదరాబాద్

### రైతు ప్రభుత్వం

దేశవ్యాప్తంగా వేలాది మంది మానసిక క్షోభకు వందలాది మంది రైతుల మరణాలకు కారణం అవటం తప్ప బిజెపి రైతులకి చేసిందేమీ లేదు. ఇప్పుడు తెలంగాణ రైతుల కోసం పోరాటాలు చేస్తామంటున్నారు. వారి కోసం ఎలాంటి త్యాగాలు చేయడానికైనా సిద్ధమంటున్నారు. అంతా బూటకం. రైతులు వీరిని నమ్మరు.

-మిథునం, హైదరాబాద్

### అభివృద్ధికి మరో కోణం

మొన్న ఆంధ్రప్రదేశ్‌లో ఫ్యాక్టరీలో పేలుడు సంభవించింది. అందులో 17 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇది ఎంతో దురదృష్టకరం. ఇది మరవకముందే మరో పేలుడు సంభవించింది. ఇది ముమ్మాటికీ ఫ్యాక్టరీ యాజమానుల నిర్లక్ష్యమే. గత ప్రభుత్వంయెడాపెడా ఫ్యాక్టరీలకు అనుమతులు మంజూరు చేసింది. ప్రభుత్వంఅన్నిపరిశ్రమలో ముమ్మర తనిఖీలుచేపట్టాలి. కేవలం పరిశ్రమలతోనే అభివృద్ధి జరుగుతుంది అనిభావించే ఏ రాష్ట్రంలోనైనా ఇటువంటి సంఘటనలు మరో కోణాన్ని చూపిస్తాయి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### పొరుగుసేవల సిబ్బందికి న్యాయం చేయాలి

ప్రభుత్వ యంత్రాంగంలో కీలకంగా వ్యవహరిస్తున్న పొరుగు సేవల సిబ్బందికి ఏళ్లతరబడి వేతనాల విషయంలో అన్యాయం జరుగుతుంది. అతి తక్కువ జీతాలతో ఎన్నో ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న ఈసిబ్బందిపై ప్రభుత్వం దయచూపాలని కోరుతున్నారు. కనీస వేతన ఫార్ములాని అమలుపరిచి సిబ్బందికి న్యాయం చేయవలసిన అవసరం ఉంది. ప్రస్తుత కాలంలో ఒక సాధారణ కుటుంబం బతకడానికి కావలసిన కనీస అవసరాలను, ఆర్థికసూచీని ఆధారం చేసుకొని వేతనాలను కనీసం 28వేల నుంచి 35వేల వరకు పెంచవలసిన అవసరం ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దాదాపు అన్ని శాఖల్లో కూడా పొరుగు సేవలు సిబ్బంది రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నారు.

-బడగల సురేష్, శ్రీకాకుళంజిల్లా

### దేవాలయాల భూములను కాపాడాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక దేవాలయాల భూములు అక్రమంగా ఆక్రమించబడి, అనవసరమైన నిర్మాణాలకు ఉపయోగపడుతున్నాయి. ఈకారణంగా దేవాలయాలు తమ పూజా కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించలేకపోతున్నాయి. భూముల ఆక్రమణలను నివారించేందుకు కఠినమైన చర్యలు తీసుకోవాలి. భూముల రక్షణ కోసం ముఖ్యమైన చట్టాలు, నిబంధనలు ఉండాలి. ఇలాంటి చట్టాలు రూపొందించి, వాటిని కఠినంగా అమలు చేయడం అవసరం. దేవాలయాల భూములను కాపాడేందుకు ప్రత్యేక ఆర్డినెన్స్‌లు కూడారూపొందించాలి. దేవాలయాల భూముల రక్షణకు ప్రజల సహకారం చాలా ముఖ్యం. దేవాలయాలు, వారి నిర్వాహకులు, స్థానిక ప్రజలు కలిసి పనిచేస్తే, భూముల పరిరక్షణ సాధ్యమవుతుంది.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com


# ఉక్రెయిన్, రష్యా పోరుతో ప్రపంచ శాంతికి ముప్పు!

*మొదట హసీనా బంగ్లాదేశ రాజకీయ అస్థిరత ఏవిధంగా మారుతుందో అంచనా లేకుండా, ఉక్రెయిన్, రష్యా సంఘర్షణలలో తలదూర్చటం ఎంతవరకు సబబు? కచ్చితంగా ప్రధాని ఈ విషయాలన్నీ కూలంకషంగా ఆలోచించి కానీ మరో దేశ సమస్య ప్రాధాన్యత అంచనాలలోకి పోలేరు. ఇరువక్షాల నాయకులు ఉక్రెయిన్‌లో దాదాపు రెండున్నర గంటలు చర్చించిన తర్వాత కూడా ఏవిధంగా ఈ దాడులను ఆపాలి. సంఘర్షణలను ఏవిధంగా సమిసిపోయేట్లు చేయాలి అన్న విషయంలో నిర్దిష్టంగా ఏ అభిప్రాయానికి రాలేకపోయారు. జయశంకర్ మనదేశ విదేశాంగ మంత్రి ఈ సమస్య పరిష్కారానికి అనేక మార్గాలు ఉన్నాయి, చర్చల ద్వారా, దౌత్యపరంగా, అంతర్జాతీయ చట్టాల ననుసరించి ఈ సంఘర్షణలను ఆపే ప్రయత్నం చేయక తప్పదు' అని అభిప్రాయపడ్డారు. రష్యా ఉక్రెయిన్ సమస్యకుతోడు అంతర్జాతీయంగా బంగ్లా సమస్య కూడా ఏర్పడటం గ్లోబల్ శాంతికి ప్రమాదమే!.*



రావులపాటి సీతారాంరావు

ఇండియా 'న్యూట్రల్' కాదు'శాంతి' వైపు ఉంటుంది అన్న ఒక్క సౌక్యంతో ప్రధాని మోడీ ఉక్రెయిన్ ప్రసిడెంట్ జెలెన్‌స్కీతో మనదేశం విదేశాంగ విధానాన్ని చెప్పకనే చెప్పినట్లయింది. ఆ విధమైన విధానం పాటించడం ఎంతవరకు ఆచరణాత్మకంగా ఉండటంతోపాటు ఆమోదయోగ్యంగా ఉంటుందనేది భవిష్యత్తు నిర్ణయిస్తుంది. గ్లోబల్ ఆధితప్యం కోరే చైనా ఈ విధానానికి ఎంతవరకు మనదేశానికి ఆచరణలో అడ్డుపడకుండా ఉంటుందో ముందు ముందు తెలుస్తుంది. రష్యాలో పర్యటించిన ఆరు వారాల తర్వాత మన ప్రధాని జెలెన్‌స్కీతో ఉక్రెయిన్ దేశంలో కలవటం విదేశాంగా విధానంలో 'బాలెన్సింగ్ యాక్ట్'గానే నిపుణులు చెప్పటంలో ఆశ్చర్యపడాల్సిన అవసరమేమీలేదు! ఫిబ్రవరి2022 సంవత్సరంలో రష్యా, ఉక్రెయిన్ దేశంలో యుద్ధం మొదలుపెట్టింది. ఇండియా ఈ రెండు దేశాలకూ ఆ విషయంలో సమాన దూరంలోనే ఉంది ఇంతవరకూ! యుఎస్‌ఓ తీర్మానాలు ముఖ్యంగా రష్యాను విమర్శించే విషయంలో చర్చకు వచ్చినప్పుడు ఇండియా పాల్గొనలేదు. పశ్చిమ దేశాలు రష్యా ఆయిల్ దిగుమతులు యుద్ధ పరికరాలు లాంటి వాటిపై సాంక్షన్లు విధించినప్పుడూ మౌనాన్నే పాటించింది. జి-20 సమ్మిట్‌లో గత సంవత్సరం తమదేశాన్ని చేర్చమని ఉక్రెయిన్ అడిగినప్పుడూ స్పందించలేదు. రష్యాకు సంబంధించి నంతవరకూ ఉక్రెయిన్ విషయంలో ఇప్పటివరకూ ఆచితూచి అడుగేయడం నిస్సందేహంగా ఉక్రెయిన్‌కు నచ్చటం లేదు. ఈ విషయంలో ఇండియా మరింత చొరవ తీసుకొని రష్యా దాడులను అదుపులో ఉంచేందుకు ఉక్రెయిన్ సహకరించాలని కోరుతున్నందువల్ల ప్రధాని మోడీ రష్యా పర్యటనను కూడా స్వాగతించలేదు. అయితే 1991లో ఉక్రెయిన్ స్వాతంత్ర్య సముపార్జన తర్వాత ఇండియా ప్రధాని, మొదటి పర్యటన కావించటం ఒకవిధంగా గమనించదగ్గ పరిణామమే అని ఉక్రెయిన్ కూడా భావిస్తున్నది. ఈ పర్యటన ఇండియా పాలసీలో కొంత మార్పుకు దారితీస్తుందేమోనని కూడా ఆ దేశం ఆశాభావంతో ఉన్నది. పర్యటన దినాలు తక్కువే అయినా ఇరుదేశాల నాయకులు రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధాల గురించి సంఘర్షణ గురించి మనసు విప్పి మాట్లాడుకోవటం జరిగిందని విదేశాంగ విధాన నిపుణులు ఒక అంచనాకు వచ్చారు. ఇద్దరు నాయకులు యుద్ధంలో చిన్న పిల్లల మృతి సందర్భంగా ఏర్పరిచన మెమొరియల్ సందర్శించి నివాళులు అర్పించారు. అయితే ఇతర విదేశీ నాయకులు 2022 నాటి నుంచి సందర్శించే విధంగా యుద్ధంలో చనిపోయిన వారి బంధువులను కానీ గాయ పడిన వారిని కానీ, సివిలియన్స్‌ను కానీ మోడీ కలిసే ప్రయత్నం చేయలేదు. ఇరుపక్షాలు మాత్రం నాలుగైదు ఒడంబడిక పత్రం మీద సంతకాలు చేశాయి. వ్యవసాయం, మెడికల్, కల్చర్, కమ్యూనిటీ అభివృద్ధికి తోడ్పాటులాంటి విషయాల్లో ఈ అగ్రిమెంట్లు జరిగాయి. మరింత లోతుగా మరిన్నిముఖ్య విషయాలు చర్చల్లో వచ్చినట్లుగా లేవు. స్ట్రాటజిక్ స్నేహం కానీ, టెలికాం, మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్‌లాంటివి ఉక్రెయిన్ రిక్వెస్ట్ చేసిన విషయాలు మాట్లాడుకోవడం జరుగలేదు. నవంబర్‌లో దేశ రాజధాని క్వైన్‌లో సమ్మిట్ జరపాలని, అందులో ఇండియా చొరవతీసుకొని



ఈ సమస్యను ఒక కొలిక్కి తెచ్చేందుకు గణనీయమైన రోల్ పోషించే విషయంలో ప్రధాని మోడీ ఒక మార్గాన్ని చూపించాలని ఉక్రెయిన్ అభిలషిస్తున్నది. ప్రధాని మోడీ అంతర్జాతీయ స్థాయిలో పెద్ద నాయకుడిగా గుర్తింపు పొందారు. ప్రపంచదేశాల నాయకులలో వేళ్లమీద లెక్కపెట్టే ఇద్దరు ముగ్గురు నాయకులలో ఒకరుగా ఉన్నారు. శాంతి ప్రతిపాదనలు మోడీ అగ్రదేశాలకు సూచిస్తే కచ్చితంగా ఈ సంఘర్షణ సమిసిపోవడానికి అమెరికా, చైనా లాంటి దేశాలు కూడా కాదనలేని పరిస్థితి. గ్లోబల్ సౌత్‌కు సంబంధించిన అగ్రనాయకుడిగా మోడీచొరవ తీసుకోవటం కూడా ఇండియాకు లాభమేమో. యూరప్ దేశాలపై యుద్ధ నీలినీడలు తొలగిపోవటం వల్ల విధించిన సాంక్షన్లు తొలగిపోయే అవకాశం ఉంది. దానివల్ల అభివృద్ధి దిశలో నడుస్తున్న ఆసియా దేశాలకు అభివృద్ధి కుంటుపడకుండా ఆర్థికంగానే మేలు జరుగుతుంది. అయితే ఇండియా ఈ విషయంలో సంఘర్షణలో ఇరుక్కున దేశాలకు సందేశాలు పంపటం తప్ప పూర్తి చొరవతో పరిష్కారంలో భాగం కావాలనే దృక్పథాన్ని కనపర్చలేదు. ఇరుదేశాలు ప్రత్యక్షంగా చర్చలు చేయాలనే కోరికతోనే ఇండియా ఇప్పటి వరకూ ఉంది. ప్రధాని ఈ పర్యటన అందుకు దారితీస్తుందని అనుకున్నారు కానీ ఆ సంకేతాలు మనదేశం ఇవ్వలేదు. రష్యాకు అలాంటి మనదేశ వైఖరి ఊరటను కలిగిస్తే ఉక్రెయిన్‌కు నిరుత్సాహాన్ని కలిగిస్తుంది. అమెరికా, యూరప్ దేశాలు తమ చేతులలోంచి సమస్య పోకూడదనే ధోరణితోనే వ్యవహరిస్తున్నాయి. కానీ ఇండియా పరిష్కారం కోసం చొరవ ప్రదర్శించడం పెద్దగా ఆ దేశాలకు రుచించకపోవచ్చు. చైనా సరేసరి, రష్యాకు సహకరించటమే చైనా ప్రణాళికలో ఒక భాగం అని తెలుసు. బంగ్లాదేశ్ పరిణామాలతో ఇండియా విదేశాంగ విధానం, అంతర్జాతీయ విషయాలలో మరింత మెలుకువగా ఉండాల్సిన అవసరం ఏర్పడింది. హసీనా పదవీచ్యుతీ, ఆమె మనదేశానికి అకస్మాత్తుగా రావటం, విభ్రాంతి కలిగించిన సంఘటన. ఆ దేశంలో ఇప్పటికే భారతదేశం అంటే మండిపడుతున్న స్థితి. అక్కడి హిందువులకూ, మైనార్టీలకూ అత్యంత ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయి. వారికి మన పూర్తి సహాయ సహకారం ఇవ్వాల్సిన ప్రాథమిక బాధ్యతను కాదనలేనిస్థితి. ఇలాంటి పరిస్థితులలో శాంతి సందేహాలను ఇవ్వడం మినహా సంఘర్షణను పరిష్కరించే చొరవను భారతదేశం ఎలా తీసుకోగల్గుతుంది. అమీర్ ఖుస్రూ మొహమ్మద్ చౌదరి (బంగ్లాదేశ్‌లోని హసీనా పార్టీకి వ్యతిరేక పార్టీ బి.యన్.పి ప్రముఖ నాయకుడు) ఇప్పటికే భారతదేశం బంగ్లా పాలసీ పూర్తిగా విఫలమైంది అని విమర్శిస్తున్నారు. రాజకీయంగా అస్థిరత ఆ దేశంలో ఏర్పడటానికి ఇండియా హసీనా బలాన్ని అంచనా వేయకుండా ఆమెనాయకత్వాన్ని బలపర్చటంవల్ల కూడా అని మనదేశాన్ని తప్పుపట్టున్నారు. ఆయన ఆ విధంగా విమర్శించడం భారతదేశం పట్టించుకోవాల్సిన అవసరం లేదు కానీ మొదట హసీనా బంగ్లాదేశ రాజకీయ అస్థిరత ఏవిధంగా మారుతుందో అంచనా లేకుండా, ఉక్రెయిన్, రష్యా సంఘర్షణలలో తలదూర్చటం ఎంతవరకు సబబు? కచ్చితంగా ప్రధాని ఈ విషయాలన్నీ కూలంకషంగా ఆలోచించి కానీ మరో దేశ సమస్య ప్రాధాన్యత అంచనాలలోకి పోలేరు. ఇరుపక్షాల నాయకులు ఉక్రెయిన్‌లో దాదాపు రెండున్నర గంటలు చర్చించిన తర్వాత కూడా ఏవిధంగా ఈ దాడులను ఆపాలి. సంఘర్షణలను ఏవిధంగా సమిసిపోయేట్లు చేయాలి అన్న విషయంలో నిర్దిష్టంగా ఏ అభిప్రాయానికి రాలేకపోయారు. జయశంకర్ మనదేశ విదేశాంగ మంత్రి ఈ సమస్య పరిష్కారానికి అనేక మార్గాలు ఉన్నాయి, చర్చల ద్వారా, దౌత్యపరంగా, అంతర్జాతీయ చట్టాల ననుసరించి ఈ సంఘర్షణలను ఆపే ప్రయత్నం చేయక తప్పదు' అని అభిప్రాయపడ్డారు. రష్యా ఉక్రెయిన్ సమస్యకు తోడు అంతర్జాతీయంగా బంగ్లా సమస్య కూడా ఏర్పడటం గ్లోబల్ శాంతికి ప్రమాదమే!. ●

# ఆహారంలో మైక్రోప్లాస్టిక్ కాలుష్యం

డాక్టర్ కృష్ణకుమార్ వేపకొమ్మ

ఇటీవల టాక్సిక్స్ లింక్ అనే పర్యావరణహిత సంస్థ విడుదల చేసిన మైక్రోప్లాస్టిక్స్ ఇన్ సాల్ట్ అండ్‌షుగర్' అధ్యయన నివేదికలో కొన్ని సంచలన విషయాలు బయటపడ్డాయి. భారతదేశంలో ఉత్పత్తి అవుతున్న ఉప్పు, చక్కెరలకు సంబంధించిన ప్రతిపరీక్ష నమూనాలలో సూక్ష్మ ప్లాస్టికలు ఉన్నాయని వివిధ జాతీయ మీడియా బృందాలు కూడా తమ నివేదికలో వారు ఆ అధ్యయన ఫలితాన్ని వెల్లడించారు. ఈ ప్రకటన అటు ప్రభుత్వాన్ని, ఇటు ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఈ సూక్ష్మప్లాస్టిక్‌ల ఉనికి ప్రజల ఆరోగ్యం, పర్యావరణ భద్రతల మీద ఎంతో ప్రభావాన్ని చూపుతాయని నిపుణులు భావిస్తున్నారు. భారతీయ కిచెన్‌లో ఉపయోగించే అత్యంత ముఖ్యమైన వస్తువుల్లో ఒకటి ఉప్పుకాగా, మరొకటి చక్కెర. ఈ రెండింటిలో మైక్రోప్లాస్టిక్ ఉన్నాయని తాజా నివేదిక తేల్చింది. ఈ మైక్రోప్లాస్టిక్ కణాలు 0.1 నుండి 5మిల్లీ మీటర్లు ఉండి, చిన్నా పెద్దా, ప్యాక్ట్ లేదా అన్‌ప్యాక్డ్ అనే తేడా లేకుండా ఇండియాలో అందుబాటులో ఉన్న అన్ని ఉప్పు, చక్కెర బ్రాండ్లలో ఈ మైక్రోప్లాస్టిక్ ఉన్నట్లు ఈ నివేదిక పేర్కొంది. టాక్సిక్ లింక్ సూచించిన ప్రకారం ప్రతిభారతీయుడు రోజుకు సగటున10.98 గ్రాముల ఉప్పు భుజిస్తున్నారని, ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫారసు చేసిన రోజుకు ఐదు గ్రాముల పరిమితికి రెట్టింపు భుజిస్తున్నారనీ మనకు తెలుస్తోంది. ఈ పరిశీలనలను బట్టి మనదేశంలో ప్రతివ్యక్తి రోజుకి సగటునసుమారు పదిస్పూన్ల చక్కెర వినియోగంతో, ప్రతిసంవత్సరం దాదాపు 18కిలోల చక్కెర భుజిస్తాడని వారి నివేదిక తేల్చి చెప్పింది. దీనిని



బట్టి చూస్తే మైక్రోప్లాస్టిక్‌లు మనకు తెలియకుండానే మన శరీరంలోకి ప్రవేశిస్తున్నాయని విశదమైంది. బ్రిటన్‌లోని యూనివర్సిటీ ఆఫ్ హాల్ పరిశోధకుల ప్రకారం అధిక స్థాయిలో మైక్రోప్లాస్టిక్స్ తీసుకోవడం మానవ కణాలపై మైక్రోప్లాస్టిక్స్ టాక్సికాలజికల్ ప్రభావాన్ని చూపి, కణనష్టం, వాపు, అలర్జీలకు దారితీయవచ్చు. చిన్న సైజుగల మైక్రోప్లాస్టిక్‌లు మెదడులోకి ప్రవేశించి ప్రవర్తనలో మార్పులకు దారితీస్తాయని నిపుణులు సూచిస్తున్నారు. ఫుడ్‌అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ చక్కెర, ఉప్పులో మైక్రోప్లాస్టిక్‌ల ఉనికిని గుర్తించింది. ప్రపంచవ్యాప్తంగా మైక్రో ప్లాస్టిక్‌ల ప్రాబల్యం ఉన్నప్పటికీ, భారతదేశంలో వీటి ఆరోగ్యంపై ప్రభావం గురించి ఇంకా పూర్తి సమాచారం అవసరమని నివేదిక స్పష్టం చేసింది. ఆహారంలో పెరుగుతున్న మైక్రోప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించేందుకు ఫుడ్‌సేఫ్టీ అండ్‌స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆగస్టు 18న న్యూఢిల్లీలో కొత్త ప్రాజెక్టును ప్రారంభించింది. మైక్రోప్లాస్టిక్ కాలుష్యం పెరుగుతున్న ముప్పు అని, దీనిపై తక్షణం దృష్టిసారించాల్సిన అవసరం ఉందని వారుగుర్తించారు. ప్లాస్టిక్‌ను వాడకూడదని పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నప్పటికీ దానిని ఇంకా ఉపయోగించడం ఆందోళనకరం. ఒక విధంగా మన ఆరోగ్యంపట్ల మనమే నిర్లక్ష్యం చేస్తున్నాం. ఆహార ఉత్పత్తులలో మైక్రోప్లాస్టిక్ కాలుష్యాన్ని నియంత్రించ దానికిప్రభుత్వం కఠినమైన నిబంధనలు, పర్యవేక్షణ వ్యవస్థలను అమలు చేయాలి. ఉప్పు, చక్కెరలలో మైక్రోప్లాస్టిక్లను అనుమతించ దగిన పరిమితులను సూచించి క్రమం తప్పక పర్యవేక్షణలు జరిపి, సాధ్యమైనంతవరకు వాటిని దూరంగా ఉంచే ప్రయత్నంచేయాలి. ఈహానికర సూక్ష్మ ప్లాస్టిక్‌ల వినియోగాన్ని ఎంతవరకు తగ్గించుకోగలిగితే ఆరోగ్యాన్ని అంతవరకు కాపాడుకోగలమని నిపుణులు సూచిస్తున్నారు. ●

# ప్రైవేట్ రంగంలోకి బొగ్గుగనులు!

బొలిముంత సాంబశివరావు

భారతదేశంలో అనేకరకాల ఖనిజ సంపదలు అపారంగా ఉన్నాయి. బొగ్గుఖనిజం వాటిల్లో ఒకటి. దేశంలో ఉన్న సహజ వనరులను, ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నట్లుగానే బొగ్గు గనులను కూడా మోడీ ప్రభుత్వం ప్రైవేట్‌రంగానికి బదలీ చేస్తున్నది. ఫలితంగా దేశంలో బొగ్గు కొరత ఏర్పడి విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తున్నది. ప్రపంచంలో భూగర్భ బొగ్గునిల్వలున్న దేశాలు అమెరికా, రష్యా, ఆస్ట్రేలియా, చైనా, భారతదేశాలు బొగ్గు ఉత్పత్తి, వినియోగంలో చైనా తర్వాత భారతదేశం రెండవ స్థానంలో ఉంది. జార్ఖండ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్రలలో అతిపెద్ద బొగ్గు గనులున్నాయి. దేశంలో 32,900 కోట్ల టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని బొగ్గు మంత్రిత్వశాఖ పేర్కొంది. ఇది దేశ అవసరాలకు సరిపోతుంది. అలాంటప్పుడు బొగ్గు దిగుమతి అవసరం ఎందుకు ఏర్పడింది. నేషనల్ కోల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ 1956లో ప్రభుత్వరంగంగా ఏర్పడింది. అప్పటి ఉక్కు, గనుల శాఖమంత్రి ఎస్. మోహన్ కుమార మంగళం జాతీయం చేసిన జాబితాను, లక్ష్యాలను విడుదల చేశాడు. ప్రభుత్వ జాతీయ ఇంధన విధానంతో భారతదేశంలోని బొగ్గుగనుల జాతీయ నియంత్రణ రెండు దశల్లో జరిగింది. కోకింగ్ కోల్ చట్టాన్ని 16అక్టోబర్ 1971న ప్రకటించి (అప్పటి ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్ కో, టాటా స్టీల్, దామోదర్ వ్యాలీ కార్పొరేషన్, క్యాప్టిల్ బొగ్గు గనులు మినహాయించబడ్డాయి) మొత్తం 226 కోకింగ్ బొగ్గు గనుల నిర్వహణను భారత ప్రభుత్వం చేపట్టి వాటిని జాతీయం చేసింది. 1972మే 1న భారత కోకింగ్ కోల్ లిమిటెడ్ ఏర్పడింది. 1973 జనవరిలో కోల్‌మైన్స్ ఆర్డినెన్స్ ప్రకటించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం మొత్తం 711 నాన్ కోకింగ్ బొగ్గు నిర్వహణ చేపట్టింది. జాతీయకరణ తర్వాత దశలో ఈ గనులు 1973 మే 1 జాతీయం చేయబడ్డాయి. ఈ నాన్ కోకింగ్ గనులను నిర్వహించడానికి కోల్‌మైన్స్ ఆథారిటీ లిమిటెడ్ అనే ప్రభుత్వ సంస్థఏర్పడింది. ఈ రెండు కంపెనీ నిర్వహణ బాధ్యత కోసం 1975లో కోల్ ఇండియా లిమిటెడ్ ఏర్పడింది. గనులను జాతీయం చేసినతర్వాత ప్రభుత్వ రంగ సంస్థలే అత్యధికంగా బొగ్గును ఉత్పత్తి చేస్తున్నాయి. కోల్ ఇండియానే 70 శాతం దాకా ఉత్పత్తి చేసింది. కొన్ని పెద్ద కంపెనీలకు క్యాప్టిల్ బొగ్గు గనులను కేటాయించగా ఉత్పత్తి చేసే బొగ్గును వాటి ప్లాంట్లలోనే వినియోగిస్తాయి. 2018-19లో మొత్తం బొగ్గు ఉత్పత్తి 730 మిలియన్ల టన్నులు కాగా, అందులో సిఐఎల్ 606 టన్నులు ఉత్పత్తి చేసింది. గనుల స్వాధీనం, జాతీయికరణ సమయంలో 76 లేక 77 మెట్రిక్ టన్నులు ఉత్పత్తి మాత్రమేఉంది. దీన్ని గమనిస్తే బొగ్గు ఉత్పత్తిలో సిఐఎల్ ఎంత అభివృద్ధి సాధించింది వెల్లడవుతుంది. బొగ్గు డిమాండ్ పెరిగినప్పుడల్లా



సిఐఎల్ బాగా పనిచేసింది. వార్షిక పెరుగుదల 6-7 శాతం సాధించింది. 2020-21 ఆర్థిక సంవత్సరంలో వివిధ పన్నుల పేర 44,07,581 కోట్లు కేంద్రానికి చెల్లించటమే కాకుండా 12,70,217 కోట్ల నికరలాభం గడించింది. దేశంలో సరళీకృత ఆర్థిక విధానాల అమలు, ప్రపంచ వాణిజ్య ఒప్పందం వలన ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ ప్రారంభమైంది. 2014లో మోడీ నాయకత్వాన ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తుల అమ్మకాలు తీవ్రమైనాయి. అందులో భాగంగా బొగ్గు గనుల వేలం ప్రక్రియ ప్రారంభమైంది. ప్రభుత్వ బొగ్గు గనుల అవసరాలకు సరిపడా బొగ్గు ఉత్పత్తిచేస్తూ లాభాలలో ఉండగా, 2017-18 సంవత్సరంలో బొగ్గు కొరత ఏర్పడిందని మోడీ ప్రభుత్వ బొగ్గు గనులశాఖ ప్రకటించడం ఆశ్చర్యం కలిగించింది. బొగ్గుకొరత రీత్యా ఇదేసంవత్సరం 235 మిలియన్ టన్నుల విదేశీ బొగ్గు దిగుమతి చేసుకోవడం జరిగింది. బొగ్గు కొరతకు కోల్ ఇండియా లిమిటెడ్ కారణం కాదు. బొగ్గు వెలికితీసే ప్రభుత్వ సంస్థలకు మోడీ ప్రభుత్వ సహకారం అందకపోవడం, సిఐఎల్ కొత్త బొగ్గు గనులు కేటాయించమని కోరినా కేటాయించకపోవడం, ప్రైవేట్ విద్యుత్ సంస్థలకు కేటాయించిన బొగ్గుగనుల్లో ఆ సంస్థలు ఉద్దేశపూర్వకంగా నామమాత్రపు ఉత్పత్తి చేయడం విద్యుత్ కేంద్రాలు చెల్లించాల్సిన వేలాది కోట్ల బకాయిలు చెల్లించకపోవడం బొగ్గు కొరతకు కారణంగా ఉంది. ప్రభుత్వ సహకారంఉంది అంటే దేశంలో అపారంగా ఉన్న నిల్వలను కోల్ ఇండియా లిమిటెడ్ బయటకు తీసి కొరత అనే మాటకు ఆస్కారం లేకుండా చేసేది. బొగ్గు ఉత్పత్తి తగ్గేలా చేసి, బొగ్గు కొరత పేరుతో దేశ, విదేశీ ప్రైవేట్ సంస్థల ప్రయోజనం కోసం బొగ్గు కొనుగోలుకు ఎన్డీయేప్రభుత్వం ధ్యేయంగా పెట్టుకుంది. అనేక దేశాల్లో బొగ్గుధరలు చాలా ఎక్కువగా ఉన్నాయి. మనదేశ ధర కంటే 30 శాతం ఎక్కువ ధరకు దిగుమతి చేసుకుంటున్నాం. ఆస్ట్రేలియాలో 250శాతం ధర పెరిగింది. ఇండోనేషియా నుంచి భారతదేశం అత్యధికంగా బొగ్గు కొనుగోలు చేస్తున్నది. టన్నుధర 60డాలర్ల (రూ.4500) నుంచి 200 డాలర్లకు (15వేలకు) పెరిగింది. కేంద్రప్రభుత్వ సంస్థ ఎన్టీపిసి 8,308కోట్ల విలువచేసే 6.25 మిలియన్ టన్నుల బొగ్గును ఒకప్రైవేట్ ఎంటర్‌ప్రైజేస్ ద్వారా కొనుగోలు చేసింది. దీనికిముందు కూడా 5.75మిలియన్ టన్నుల బొగ్గును రూ. 8,422 కోట్లకు సరఫరా చేయడానికి అదే గ్రూపుతోనే ఒప్పందం చేసుకుంది. ఎన్టీపిసి మొత్తం 20వేల మిలియన్ టన్నుల కొనుగోలుకు సిద్ధమైంది. దిగుమతిచేసుకున్న బొగ్గు విలువ 9 బిలియన్ల డాలర్ల దాకా ఉంది. దేశంలో బొగ్గు తవ్వకాల్లో అనేక వివాదాలు చోటు చేసుకున్నాయి. 1993 నుంచి రెండు దశాబ్దాల కాలంలో బొగ్గుకలిగి ఉన్నప్రాంతాలను తప్పుగా కేటాయించడంపై కోల్గేట్ కుంభకోణం యూపిఏ2 ప్రభుత్వాన్ని తీవ్రసంక్షోభంలోకి నెట్టింది. ఆగస్టు 2012లో భారత కంట్రోలర్ ఆడిటర్ జనరల్ బొగ్గుబ్లాకుల ప్రైవేటీకరణ, ప్రభుత్వ కంపెనీలకు కేటాయింపులు పారదర్శకంగా లేని ఏకపక్ష విధంగా ఉన్నాయని కేంద్రప్రభుత్వంపై అభియోగాలు మోపింది. 2014లో సుప్రీంకోర్టు 218 బొగ్గు బ్లాకుల్లో 214 బ్లాకులు రద్దు చేయాలని ఆదేశించింది. ఇంకా అనేక ఒప్పందాలను రద్దుచేస్తూ తీర్పుఇచ్చింది. కేంద్రంబొగ్గు గనులప్రత్యేక కేటాయింపుల చట్టానికి, గనుల ఖనిజాల చట్టానికి సవరణలుచేసి దాన్ని ఆమోదింపచేసింది. ఆ విధంగా సుప్రీంకోర్టు తీర్పునువ్యతిరేకించింది. ప్రభుత్వమే బొగ్గు వెలికితీసి విక్రయిస్తే 33వేలకోట్లకన్నా ఎక్కువ లభిస్తుంది. ●

# పాలీగ్రాఫ్ పరీక్షలో నిందితుని తప్పుడు సమాధానాలు

## కోలకతా వైద్యురాలి హత్యాచార ఘటన..



**కోల్‌కతా, ఆగస్టు 26:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా వైద్యురాలిపై హత్యాచార ఘటనలో ప్రధాన నిందితుడు సంజయ్‌రాయ్‌కి జైలులో పాలీగ్రాఫ్ పరీక్షలు నిర్వహించారు. జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా ప్రస్తుతం అతడు కోల్‌కతాలోని ప్రెసిడెన్సీ జైల్లో ఉండగా అక్కడే ఈ లై డిటెక్టర్ పరీక్ష చేపట్టారు. ఇందులో నిందితుడు ఏం చెప్పాడన్న వివరాలను అధికారులు గోప్యంగా ఉంచారు. అయితే పాలీగ్రాఫ్ పరీక్షలో నిందితుడు అసత్యం, పొంతన లేని సమాధానాలు చెప్పినట్లు తెలుస్తోంది. తాను వెళ్లేసరికే వైద్యురాలు చనిపోయిందని అతడు చెప్పినట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ఆర్‌జి కర్ మెడికల్ కాలేజీలో ఆగస్టు 9న ఈ దారుణం వెలుగు చూసిన సంగతి తెలిసిందే. ఆ మరుసటి రోజే సివిక్ వాలంటీర్ అయిన సంజయ్‌రాయ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ప్రస్తుతం కేసును దర్యాప్తు చేస్తున్న సిబిఐ కోర్టు ఆదేశాలతో నిందితుడికి పాలీగ్రాఫ్ పరీక్ష నిర్వహించింది. ఈ పరీక్ష సమయంలో సంజయ్ ఆనాలోచితంగా, ఆత్రుతగా ఉన్నట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. అధికారులు అడిగిన ప్రశ్నలకు అవాస్తవాలు, సరిపోలని సమాధానాలు చెప్పినట్లు తెలుస్తోంది. దర్యాప్తు బృందం ఆధారాలు చూపించినప్పుడు ఆ సమయంలో తాను అక్కడ లేనని నిందితుడు చెప్పాడు. అంతేగాక, తాను సెమినార్ హాల్‌కు వెళ్లేసరికి వైద్యురాలు అప్పటికే చనిపోయి ఉందని, భయంతో తాను అక్కడి నుంచి పారిపోయానని సంజయ్ చెప్పినట్లు సదరు కథనాలు వెల్లడించాయి. మరోవైపు, నిందితుడికి పాలీగ్రాఫ్ పరీక్ష నిర్వహించే సమయంలో అతడి తరఫు డిఫెన్స్ లాయర్ లేకపోవడం చర్చనీయాంశమైంది. దీనిపై న్యాయవాది స్పందిస్తూ పరీక్ష ఎక్కడ నిర్వహిస్తామన్నది అధికారులు తమకు ముందస్తు సమాచారం ఇవ్వలేదని, ఇది మానవహక్కుల ఉల్లంఘన కిందకే వస్తుందని ఆరోపించారు. కాగా, వైద్యురాలిపై అఘాయిత్యానికి పాల్పడిన తానేనంటూ అంతకుముందు కోల్‌కతా పోలీసుల ఎదుట నిందితుడు నేరం అంగీకరించినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఇటీవల సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీకి చెందిన వైద్య బృందం నిందితుడి మానసిక తీరును విశ్లేషించింది. ఘటన సమయంలో ప్రతి నిమిషం చోటుచేసుకున్న విషయాలను నిందితుడు గుక్కతిప్పుకుండా మొత్తం ఎపిసోడ్‌ను వివరించాడు. అతడిలో పశ్చాత్తాపం లేనట్లు కనిపించిందని కేసు దర్యాప్తులో పాల్గొన్న ఓ సిబిఐ అధికారి చెప్పినట్లు కథనాలు వెలువడ్డాయి. అయితే ఆ తర్వాత అతడిని కోర్టులో హాజరుపరచగా సంచలన ఆరోపణలు చేశాడు. తానే తప్పు చేయలేదని, కావాలనే తనను ఇందులో ఇరికించారని న్యాయస్థానంలో కన్నీళ్లు పెట్టుకున్నాడు.

# భారత్‌లోని ఇద్దరు దౌత్యవేత్తలపై బంగ్లా వేటు



**ఢాకా, ఆగస్టు 26:** బంగ్లాదేశ్‌లో అనిశ్చిత పరిస్థితుల వేళ భారత్‌లోని రాయబార కార్యాలయాల్లో పనిచేస్తున్న ఇద్దరు అధికారులపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు మహ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకుంది. న్యూఢిల్లీలోని బంగ్లాదేశ్ హై కమిషన్‌లో ఫస్ట్ సెక్రటరీగా కొనసాగుతున్న షబాన్ మహ్మద్, కోల్‌కతాలోని బంగ్లాదేశ్ కాన్సులేట్‌లో పనిచేస్తున్న రంజన్ సేన్‌పై ఈ వేటు వేసింది. తన పదవీకాలం ముగియడానికి ముందే రాజీనామా చేయాలని షబాన్‌ను బంగ్లా ప్రభుత్వం ఆదేశించింది. అలాగే రంజన్‌ను విధుల నుంచి తొలగించింది. ఇటీవల రిజర్వేషన్లకు వ్యతిరేకంగా విద్యార్థులు చేపట్టిన ఆందోళన తీవ్ర హింసాత్మకంగా మారి వందల మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘర్షణల నేపథ్యంలో షేక్ హసీనా ప్రధాని పీఠం నుంచి దిగిపోయి దేశాన్ని వీడాల్సి వచ్చింది. ప్రస్తుతం ఆమె భారత్‌లోనే ఉన్నారు. హసీనా ప్రభుత్వం రద్దవడంతో అక్కడ నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మహ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటయింది. తమ ప్రభుత్వం అన్ని దేశాలతో స్నేహసంబంధాలు కొనసాగిస్తుందని యూనస్ తెలిపారు. ఇదిలా ఉంటే బంగ్లాదేశ్‌లో అడపాదడపా అల్లర్ల ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఢాకాలో విద్యార్థులకు పారామిలిటరీ దళమైన అన్సార్ సభ్యులకు మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో కనీసం 50 మంది వరకు గాయపడ్డారు. విలేజ్ డిఫెన్స్ ఫోర్స్‌గా పిలిచే అన్సార్ సభ్యులు తమ ఉద్యోగాలను ప్రభుత్వ పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ గత రెండు రోజులుగా ఆందోళన చేపట్టారు. దీనిపై తాత్కాలిక ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో వారు ఆందోళన విరమించారు. ఇది తెలుసుకున్న విద్యార్థి సంఘాలు నిరసన చేపట్టాయి. ఢాకా యూనివర్సిటీ నుంచి సెక్రటేరియట్ వరకు మార్చ్ చేపట్టాయి. దీన్ని అన్సార్ సభ్యులు అడ్డుకున్నారు. తాత్కాలిక ప్రభుత్వంలో అడ్వైజర్‌గా ఉన్న విద్యార్థి నాయకుడు నహీద్ ఇస్లామ్ సహా పలువురు విద్యార్థులను అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలోనే విద్యార్థులు మళ్లీ ఆందోళన చేపట్టారు. ఇది కాస్త హింసాత్మకంగా మారి ఘర్షణకు దారితీసింది.

# లడఖ్‌లో 5 కొత్త జిల్లాలు..

## అమిత్ షా కీలక ప్రకటన



**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** కేంద్ర పాలిత ప్రాంతం లద్దాఖ్‌కు సంబంధించి కేంద్రం ఓ కీలక నిర్ణయం తీసుకుంది. అక్కడ కొత్తగా అయిదు జిల్లాలను ఏర్పాటుచేసుకుంది. ఈ మేరకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా సోమవారం సామాజిక మాధ్యమాల వేదికగా ప్రకటించారు. అభివృద్ధి చెందిన, సుసంపన్నమైన లద్దాఖ్‌ను నిర్మించాలనే ప్రధాని మోడీ సంకల్పంలో భాగంగా ఈ కేంద్ర పాలిత ప్రాంతంలో అయిదు కొత్త జిల్లాలను ఏర్పాటు చేయాలని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ నిర్ణయించింది. కొత్తగా ఏర్పాటు చేయబోయే జన్‌స్కర్, ద్రాస్, షామ్, నుబ్రా, చాంగ్‌థాంగ్ జిల్లాలతో ప్రభుత్వ పాలన మరింత పటిష్టమవుతుంది. ప్రతిఇంటికి ప్రభుత్వ ఫలాలు అందుతాయి. లద్దాఖ్ ప్రజలకు అవకాశాలను సమృద్ధిగా అందించేందుకు మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని అమిత్‌షా అన్నారు. తాజా నిర్ణయంపై ప్రధాని మోడీ స్పందించారు. లద్దాఖ్ ప్రజల శ్రేయస్సు, మెరుగైన పాలనకు ఇదో ముందడుగు. కొత్త జిల్లాల ఏర్పాటుతో ప్రజలకు అవకాశాలు, సేవలు మరింత చేరువవుతాయి అని మోడీ హర్షం వ్యక్తం చేశారు. అక్కడి ప్రజలకు అభినందనలు తెలియజేశారు. 2019లో ఆర్టికల్ 370ని రద్దు చేసిన తర్వాత జమ్మూకశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించిన సంగతి తెలిసిందే. శాసనసభ లేని కేంద్ర పాలిత ప్రాంతంగా లద్దాఖ్ కేంద్ర హోంమంత్రిత్వ శాఖ పాలనా నియంత్రణలో ఉంటుంది. ప్రస్తుతం అక్కడ లేహ్, కార్గిల్ రెండు జిల్లాలు ఉన్నాయి. తాజా నిర్ణయంతో ఈ జిల్లాల సంఖ్య ఏడుకు పెరగనుంది. లడక్‌లో కొత్త జిల్లాల ఏర్పాటుపై ప్రధానినరేంద్రమోడీ ఆజిల్లాలప్రజలకు అభినం దనలు తెలిపారు. కొత్తజిల్లాలతో ప్రజలు మరిం త మేలయిన సేవలు అందుతాయని ఆయన ఆకాంక్షించారు.

# అభిషేక్ బెనర్జీ కుమార్తెకు అత్యాచార బెదరింపులు..

## బాలల హక్కుల కమిషన్ సీరియస్



**కోల్‌కతా, ఆగస్టు 26:** కోల్‌కతా వైద్య విద్యార్థిని ఘటనపై దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్న ఓ వ్యక్తి తృణమూల్ కాంగ్రెస్ ఎంపి కుమార్తెను అత్యాచారం చేస్తామని, అలా చేసిన వారికి భారీ రివార్డు అందచేస్తానని బెదిరించడం కలకలం రేపింది. ఈ వీడియో కాస్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిని తీవ్రంగా పరిగణించిన ఆ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించింది. నిరసనల్లో పాల్గొన్న ఓ వ్యక్తి అభిషేక్ బెనర్జీ మైనర్ కుమార్తెపై అత్యాచారం చేస్తామని బెదిరించినట్లు వినిపించింది. అంతేకాకుండా అలా చేసిన వ్యక్తికి భారీ నగదు అందచేస్తానని బహిరంగంగా ప్రకటించాడు. ఈ అసభ్యకరమైన వ్యాఖ్యలు, అతడి నీచమైన ఉద్దేశాన్ని తెలియచేస్తున్నాయి. అవి సదరు మైనర్ బాలిక గౌరవానికి భంగం కలిగించడంతో పాటు చిన్నారి భద్రతకు ముప్పు కలిగించేవే అని పశ్చిమ బెంగాల్ బాలల పరిరక్షణ కమిషన్ పేర్కొంది. ఈ ఘటనపై పోక్సో చట్టం కింద చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పోలీసులకు విజ్ఞప్తి చేసింది.



# సూడాన్‌లో కూలిపోయిన డ్యామ్..

## పదుల సంఖ్యలో స్థానికుల గల్లంతు

**కైరో, ఆగస్టు 26:** భారీ వర్షాల కారణంగా సూడాన్‌లో ఓ డ్యామ్ కుప్పకూలింది. దీంతో సమీప గ్రామాల్లోకి భారీగా వరద చేరింది. ఈ ఘటనలో పదుల సంఖ్యలో ప్రజలు గల్లంతైనట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఆచూకీ లభించని వారితోపాటు ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య భారీగానే ఉన్నట్లు అంచనా వేసింది. సూడాన్‌లోని రెడ్ సీ స్టేట్‌లో కురుస్తున్న భారీ వర్షాలకు అక్కడి అర్బాత్ డ్యామ్ కూలిపోయింది. ఈ ఘటనలో నలుగురు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. సుమారు 60 మంది వరకు మరణించి ఉండవచ్చని, అనేకమంది గల్లంతైనట్లు సూడాన్ వార్తా ఛానెల్ పేర్కొంది. మరో వార్తా సంస్థ మాత్రం 100 మంది ఆచూకీ లభించలేదని వెల్లడించింది. మొత్తంగా ఈ ఘటనలో నష్టం తీవ్రస్థాయిలో ఉందని రెడ్ సీ స్టేట్ నీటిపారుదల శాఖ అధికారి పేర్కొన్నారు. మొబైల్ నెట్‌వర్క్ పనిచేయకపోవడంతో సమాచార సేకరణ ఇబ్బందిగా మారినట్లు స్థానిక మీడియా వెల్లడించింది.

# 44 మందితో తొలిజాబితాను రద్దు చేసిన బిజెపి

## మళ్లీ 12 మందితో జాబితా విడుదల

## కొత్తనేతలకు సీట్లిచ్చారన్న నిరసనలే కారణం

## జమ్ముకాశ్మీర్‌లో బిజెపికి అంతర్గత అసమ్మతిపోరు



**శ్రీనగర్, ఆగస్టు 26:** జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ మూడు దశల్లో జరిగే ఎన్నికలకోసం 44 మంది అభ్యర్థు లజాబితాను సిద్ధంచేసిన బిజెపి తర్వాత మళ్లీ వెంటనే తొలగించింది. ఆ తర్వాత కొన్ని గంటలకు మరోజాబితాను విడుదలచేసింది. మొదటిదశ ఎన్నికలకుగాను కేవలం 15మందితోకూడిన అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. మొదటిదశ ఎన్నికల్లో అభ్యర్థుల్లో ఎలాంటి మార్పులు చేయలేదు. ఆతర్వాత కొన్ని గంటలకు కేవలం ఒకే ఒక్కపేరుతో మరో జాబితానుకూడా విడుదలచేసారు. తొలగించిన జాబితాలో మూడు కీలకపేర్లు గల్లంతయ్యాయి. జమ్ముకాశ్మీర్ బిజెపి అధ్యక్షుడు రవీందర్‌రైనా, మాజీ డిప్యూటి ముఖ్యమంత్రులు నిర్మల్‌సింగ్, కవీందర్‌గుప్తాలపేర్లు కూడా కనిపించడంలేదు. కేంద్రమంత్రి జితేందర్‌సింగ్ సోదరుడు దేవేంద్ర రాణా పేరు కనిపించింది. ఇటీవలే నేషనల్ కాన్ఫరెన్స్‌నుంచి బిజెపిలోచేరిన ఆతనికి సీటు ఇచ్చారు. ఇద్దరు కాశ్మీరీ పండిట్లు, 14 మంది ముస్లిం అభ్యర్థులతో మొదటి జాబితాను సిద్ధంచేసింది. కాంగ్రెస్‌పార్టీ, నేషనల్ కాన్ఫరెన్స్, పిడిపి, పాంథర్స్ పార్టీలకు చెందిన అనేకమంది నేతలు బిజెపిలో చేరారు. వీరిపేర్లు కూడా తొలుత ప్రకటించి తర్వాత నిలిపివేసిన జాబితాలో ఉన్నాయి. కొన్ని కీలకమైన తొలగింపులకు కారణాలు కేవలం నాయకులనుంచి వచ్చిన వ్యతిరేకతలేనని తేలింది. మూడుదశలకు ఒకేసారి జాబితాలను ఇవ్వకుండా నిలిపివేసి దశలవారీగానే జాబితాలు ఇవ్వాలని నిర్ణయించింది. అందువల్లనే మళ్లీ మొదటి విడత ఎన్నికల జాబితాను విగులచేసింది. జమ్ముకాశ్మీర్ మూడుదశల్లో ఎన్నికలకు వస్తున్న సంగతి తెలిసిందే. అక్టోబరు నాలుగో తేదీ ఓట్లలెక్కింపునకు వస్తుంది. బిజెపి కేంద్ర ఎన్నికల కమిటీ ఖరారుచేసినతర్వాత మొదటి జాబితా విడుదలయింది. ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, బిజెపి చీఫ్ జెపినడ్డాలు ముందురోజు కీలక సమావేశం జరిపి అభ్యర్థుల జాబితాను ఖరారుచేసారు. 2014లో ఎన్నికలు జరిగిన జమ్ముకాశ్మీర్ తర్వాత 370వ అధికరణం రద్దు కావడం రాష్ట్రపతి పాలనకువెళ్లడం వంటివి తెలిసిందే. ఆనాటి ఎన్నికల్లో బిజెపి జమ్ముప్రాంతంలో 25స్థానాలు గెలిచింది. పిడిపి 28 స్థానాలతో గెలిచి ఏకైక అతిపెద్ద పార్టీగా వచ్చింది. నేషనల్ కాన్ఫరెన్స్ 15 స్థానాలు, కాంగ్రెస్ 12 స్థానాలు గెలిచాయి. ఆ తర్వాత పిడిపి, బిజెపి కలిసి ప్రభుత్వం ఏర్పాటుచేసినాకొన్నాళ్లకే పరిమితం కాగా ప్రభుత్వానికి బిజెపి మద్దతు ఉపసంహరించి రాష్ట్రపతిపాలన విధించారు. ఇపుడు నేటి ఎన్నికల్లో జమ్ముకాశ్మీర్‌లో త్రిముఖ పోటీ నడుస్తోంది. బిజెపి పిడిపి నేషనల్ కాన్ఫరెన్స్ కాంగ్రెస్‌ల కూటమి మధ్య పోటీ జరుగుతోంది. దీనితో బిజెపి గట్టిపోటీ ఎదుర్కొంటుందనడంలో ఎలాంటి సందేహంలేదు. అంతకుముందు ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే, ఇడియా కూటమి లోక్‌సభ నేత రాహుల్‌గాంధీ నేషనల్ కాన్ఫరెన్స్ నాయకులు ఫరూక్ అబ్దుల్లా, ఉపాధ్యక్షుడు ఓమర్ అబ్దుల్లాలనుకలిసి సంప్ర దింపులు జరిపి తమ పొత్తులనుప్రకటించారు. జమ్ముకాశ్మీర్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎన్సీ కూటమి పేకమేడలా కూలిపోతుందని బిజెపి రాష్ట్ర ఇన్‌ఛార్జి తరుణ్ ఛుగ్ ఎద్దేవా చేసారు.

# ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ చేతికి 'సూసైడ్ డ్రోన్'

## ప్రయోగాన్ని స్వయంగా పర్యవేక్షించిన నియంత!



**సియోల్, ఆగస్టు 26:** నిత్యం క్షిపణులు, శక్తిమంతమైన బాంబుల పరీక్షలతో వార్తల్లో నిలిచే ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ చేతికి మరో కొత్త ఆయుధం చిక్కింది. అదే సూసైడ్ డ్రోన్. వీటి పనితీరును కిమ్ శనివారం స్వయంగా పర్యవేక్షించారు వీటికి సంబంధించిన చిత్రాలను ఆ దేశ అధికారిక మీడియా సోమవారం విడుదల చేసింది. తమ యుద్ధ సన్నద్ధతను మరింత మెరుగుపర్చుకోవడానికి సూసైడ్ డ్రోన్ల తయారీని వేగవంతం చేస్తామని కిమ్ వెల్లడించారు ఎక్స్ ఆకారపు రెక్కలు ఉన్న ఓ తెల్లటి డ్రోన్.. దక్షిణ కొరియాకు చెందిన కె-2 యుద్ధ ట్యాంకును పోలి ఉన్న లక్ష్యాన్ని ధ్వంసం చేసినట్లు ఫొటోల్లో కనిపిస్తోంది. సాధారణ డ్రోన్లు లక్ష్యానికి కొంత దూరంలో ఉండి క్షిపణుల ద్వారా దాడి చేస్తాయి. తాజాగా ఉత్తర కొరియా ప్రయోగించినవి మాత్రం అవే నేరుగా లక్ష్యంలోకి దూసుకెళ్లి విధ్వంసం సృష్టిస్తాయి.

ఉత్తర కొరియా నుంచి దక్షిణ కొరియా, అమెరికాకు తరచూ అణ్వస్త్ర ప్రయోగ బెదరింపులు వస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ ఇరు దేశాలు కలిసి సంయుక్త సైనిక విన్యాసాలు నిర్వహిస్తున్నాయి. తద్వారా తమ ఆత్మరక్షణ సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు మెరుగుపర్చుకుంటున్నాయి. యుద్ధ సన్నద్ధతను పరీక్షించుకుంటున్నాయి. ఈ తరుణంలో కిమ్ సూసైడ్ డ్రోన్ల ప్రయోగాలు తెరపైకి రావడం గమనార్హం. వివిధ దూరాలను ప్రయాణించగలిగే సామర్థ్యం ఉన్న పలు రకాల డ్రోన్లను శనివారం పరీక్షించినట్లు కెసిఎన్‌ఎ వెల్లడించింది. భూమితోపాటు సముద్రంలోని లక్ష్యాలను సైతం ఈ డ్రోన్లు ఛేదిస్తాయని పేర్కొంది. లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో దాడి చేయడానికి ముందు ఈ డ్రోన్లు వివిధ మార్గాల్లో ప్రయాణించాయని తెలిపింది. అంతర్జాతీయ సైనిక సామర్థ్యాలు, ఆత్మరక్షణ వ్యవస్థలను పరిశీలిస్తే డ్రోన్లు వంటి అత్యాధునిక సాంకేతికత ఎంత అవసరమో తెలుస్తోందని కిమ్ అన్నారు. ఈ నేపథ్యంలో వీటిని వీలైనంత త్వరంగా సైన్యంలో చేర్చాలని అధికారులను ఆదేశించారు. యావత్ ప్రపంచం రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్-హమాస్‌లపై దృష్టి సారించిన తరుణంలో కిమ్ తమ అణ్వస్త్ర సామర్థ్యాన్ని బలోపేతం చేసుకోవడంపై దృష్టి సారించారు తరచూ అమెరికా, దక్షిణ కొరియాకు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అమెరికాలోని లక్ష్యాలను సైతం చేరుకునే దీర్ఘశ్రేణి క్షిపణులను రూపొందిస్తున్నారు. అదే సమయంలో పొరుగున ఉన్న దక్షిణ కొరియాను లక్ష్యంగా చేసుకునే స్వల్పశ్రేణి ఆయుధాలను సైతం సిద్ధం చేసుకుంటున్నారు. అమెరికాలో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆ దేశంపై ఒత్తిడి పెంచాలనేనే కిమ్ లక్ష్యమని నిపుణులు విశ్లేషిస్తున్నారు. తద్వారా తమ దేశాన్ని అణ్వస్త్ర దేశంగా గుర్తించాలని కిమ్ ఆశిస్తున్నారని పేర్కొన్నారు. ఫలితంగా ఆర్థిక, సైనికపరమైన ఆంక్షలనుంచి ఉపశమనం పొందాలనేది ఆయన లక్ష్యమని వివరించారు.

# వరదనీటిలో కొట్టుకుపోయిన ట్రాక్టర్ ట్రాలీ


## 10మందిని రక్షించినా, ఏడుగురి ఆచూకీ గల్లంతు

**అహ్మదాబాద్, ఆగస్టు 26:** ట్రాక్టర్‌ట్రాలి ఒకటి వరదల్లో కొట్టుకునిపోవడంతో మొత్తం 17 మంది వరదల్లో చిక్కుకున్నారు. గుజరాత్‌లోని ధవానా గ్రామంలో భారీ వర్షాలకు వచ్చిన వరదలకుగాను ప్రయాణీకులతో వస్తున్న ట్రాక్టర్‌ట్రాలీ కొట్టుకునిపోయింది. ఈ సంఘటనలో పదిమందిని రక్షించిన ఎస్డీఆర్‌ఎఫ్ సిబ్బంది మరో ఏడుగురి




ఆచూకీకోసం గాలిస్తున్నారు. కేంద్రానికి సమాచారం అందడంతో హోంమంత్రి అమిత్‌షా వెంటనే ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్‌తో చర్చలు జరిపారు. రాష్ట్ర హోంమంత్రి హర్ష్‌సంఘావి కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో అధికారులు భారీ వర్షాలు మరికొన్ని రోజులు ఉంటాయని వాతావరణ శాఖ నివేదికలను అందచేసారు. కాగా ట్రాక్టర్‌ట్రాలీ ఘటనకు సంబంధించి మోర్బి కలెక్టర్ ముఖ్యమంత్రికి సమగ్ర నివేదిక ఇచ్చారు. కాజ్‌వేను భారీ వరదనీరు ముంచెత్తడంతో ఈప్రమాదం జరి గిందని, ఎస్‌డిఆర్‌ఎఫ్ సిబ్బందికూడా ఇప్పటివరకూ పదిమందిని రక్షించారని, మిగిలిన వారికోసం గాలిస్తున్నట్లు తెలిపారు. ఈసంఘటనతో ముఖ్యమంత్రి అన్ని జిల్లాల కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా అదికారులతో విడియో సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకూ 17,827 మందిని ఖాళీచేయించారు. 1653 మందిని వరదనీటిలో కొట్టుకునిపోకుండా కాపాడగలిగారు. ఎన్డీఆర్‌ఎఫ్ 13 దళాలుంటే ఎస్డీఆర్‌ఎఫ్ 22 టీమ్‌లు న్నాయి. మొత్తం 33 జిల్లా ల్లోని 244 తాలూకాల్లో ఈ తుపాను ప్రభావం ఉంది. ఇటీ వలికాలంలోనే 63.36 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. నవ్ సారి జిల్లాలోని ఖేర్‌గామ్‌లో అత్యధికంగా 356 మిల్లీమీటర్లు కురిసింది. మొత్తం 206 రిజర్వాయర్లలో 59 రిజర్వాయర్లు పూర్తిగా నిండిపోయాయి. ప్రస్తుతం 72 రిజర్వాయర్లు హై అలర్ట్‌లో ఉన్నాయి. 22 సాధారణ అలర్ట్‌లు జారీచేసారు. తొమ్మిది రిజర్వాయర్లకు వరదహెచ్చరికలు ఉన్నాయి. ఏడు నదులు పొంగి ప్రవహిస్తున్నాయి. సర్దార్ సరోవర్ డామ్ 88.75శాతం స్టోరేజి సామర్థ్యంతో ఉంది.

7009 గ్రామాలకు విద్యుత్‌సరఫరాల్లో తరచూ అంతరాయం ఏర్పడింది. ఇప్పటివరకూ 6977 గ్రామాల్లో పునరుద్ధరించారు. 6090 విద్యుత్ స్తంభాలు కూలిపోగా వాటిలో 5961 వరకూ పునరుద్ధరణ జరిగింది. 523రోడ్లు పూర్తిగా మూసి వేసారు. సూరత్, నవ్‌సారి, వల్సాద్, తాపి, డాంగ్; ఛోటౌదేపూర్ జిల్లాలు తీవ్రస్థాయి వాతావరణ పరిస్థితులకు గురయి అపార నష్టం జరిగింది.



# గర్ల్‌ఫ్రెండ్ కదలికలపై నిఘాతోనే టెలిగ్రామ్ సిఇఒ అరెస్టు

**పారిస్, ఆగస్టు 26:** టెలిగ్రామ్ సిఇఒ పావెల్ దురోవ్ అరెస్టుకు ఆతని స్నేహితురాలే కీలకంగా వ్యవహరించిందా, దురోవ్‌తో ఉన్న ఫోటోలను ఆమె ఎప్పటికప్పుడు తన ఇన్‌స్టాలో పోస్టు చేయడంతో దర్యాప్తు అధికారులకు దురోవ్ ఉన్న లొకేషన్లు క్లియర్‌గా తెలిసిందని, అందువల్లనే ఎయిర్‌పోర్టులోనే దురోవ్‌ను అరెస్టుచేయగలిగారని అనుమానాలువ్యక్తం అవుతున్నాయి. రష్యా మార్క్‌జుకర్ బెర్గ్‌గా పిలిచే దురోవ్ టెలిగ్రామ్‌కు 90 కోట్లమంది యూజర్లు ఉన్నారు. అయితే టెలిగ్రామ్‌లో నేరపూరిత సమాచారం వ్యాప్తిచేస్తున్నారన్న అభియోగాలు నమోదయ్యాయి. ఇపుడు తాజాగా దురోవ్ అరెస్టు సమయంలో ఆతను ఒక్కడే లేడని ఆతని వెంట ఒక మహిళ కూడా ఉందని తేలింది. దురోవ్ గర్ల్‌ఫ్రెండ్‌పైనే నిఘా సంస్థలు ఫోకస్ పెట్టాయని అందువల్లనే దురోవ్ కదలికలు సులువుగా తెలుసుకున్నాయని తెలుస్తోంది. 24 ఏళ్ల జులి వావిలోవా పేరు ఇపుడు ఇంటర్నెట్‌ను షేక్‌చేస్తోంది. క్రిప్టోకోచ్, స్ట్రీమర్ దబాయ్ కేంద్రంగా ఆమె పనిచేస్తోంది. ఆమెకు 20వేలమందికిపైగా ఫాలోవర్లు ఉన్నారు.

# ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు మంజూరుచేస్తే అవి ఇప్పటికీ పనిచేయలేదు

## బెంగాల్ సిఎం మమతా లేఖపై కేంద్రమంత్రి అన్నపూర్ణాదేవి స్పందన



**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాసిన లేఖపై కేంద్రం వెంటనే స్పందించింది. దేశంలో చోటుచేసుకుంటున్న అత్యాచార సంఘటనలు ప్రస్తావించిన మమతా దీదీకి కేంద్రం తక్షణ స్పందన ఇచ్చింది. బెంగాల్‌కు 123 ఫాస్ట్‌ట్రాక్‌కోర్టులు మంజూరు చేసామని, చిన్నారులపై లైంగిక వేధింపులు, అత్యాచారాల కేసులు సత్వర విచారణకు మంజూరుచేస్తే ఇప్పటికీ అనేక కోర్టులు వాటిలో పనిచేయడంలేదని కేంద్రం వివరించింది. కేంద్ర మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి అన్నపూర్ణదేవి మమతా లేఖపై స్పందించారు. కొత్తగా వచ్చిన భారతీయ న్యాయసంహిత చట్టంలోనే నిందితులకు కఠిన శిక్షలువిధించేవిధంగా వచ్చాయన్నారు. ఫాస్ట్‌ట్రాక్ కోర్టులపరంగా మంత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రాయోజిత పథకం ఒకటి ప్రవేశపెట్టామని 2019 అక్టోబరులోనే ప్రారంభించామన్నారు. మొత్తం 409 పోక్సో ప్రత్యేక కోర్టులు 30 రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాల్లో పనిచేస్తున్నా యన్నారు. ఇప్పటివరకూ 2.53 లక్షలకేసులు పరిష్కారం అయ్యాయన్నారు. ఈ స్కీం కింద పశ్చిమబెంగాల్‌కు 123 కోర్టులు వచ్చాయని, వాటిలో 20 పోక్సో కేసుల విచారణ కోర్టులు న్నాయని, 103 ఎఫ్‌టిఎస్‌సి కోర్టులు కూడా ఉన్నాయన్నారు. అయితే ఈ కోర్టుల్లో ఏ ఒక్కటి కూడా ఇప్పటికీ పనిచేయ డంలేదని మంత్రి గుర్తు చేసారు. ఏడు ఫాస్ట్‌ట్రాక్‌కోర్టులు ప్రారంభిస్తామని బెంగాల్‌ప్రభుత్వం చెప్పిందని మొత్తం 17 ఫాస్ట్‌ట్రాక్‌కోర్టులు మళ్లీ సవరించి మంజూరయితే వీటిలో ఆరు పోక్సో కోర్టులు న్నాయన్నారు. ఇప్పటికీ 48,600 అత్యాచారాలు, పోక్సో కేసులు న్నాయని, మిగిలిన 11 ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల్లో పెండింగ్‌లోనే ఉన్నట్లు తెలిపారు. మిగిలిన 11 కోర్టులప్రారంభించేందుకు బెంగాల్‌ప్రభుత్వం ఎటుంటి చర్యలు తీసుకోలేదన్నారు. అంతేకా కుండా తృణమూల్‌కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రం ఏర్పాటుచేసిన హెల్ప్‌లైన్ నంబరును కూడా ప్రారంభించలేదని మహిళలు, చిన్నారులనుంచి నేరుగా ఫిర్యాదులకోసం ఏర్పాటుచేసిన హెల్ప్ లైన్ నంబరు బెంగాల్‌లో ఎందుకు ఏర్పాటు చేయలేదని ఆమెప్రశ్నించారు. 181 మహిళా హెల్ప్‌లైన్, అత్యవసర స్పందన వ్యవస్థ 112, ఛైల్డ్‌హెల్ప్‌లైన్ 1098, సైబర్‌క్రైమ్ హెల్ప్‌లైన్ 1930వంటివి కేంద్రంఏర్పాటు చేసిందని, బెంగాల్‌లో వీటిని ఏర్పాటు చేసారా అని ప్రశ్నించారు. మహిళలు, చిన్నారులపైజరిగే అత్యాచారాలు, దాడులను, హింసను అరికట్టేందుకు కేంద్రప్రభుత్వం కృతనిశ్చయంతోఉందని, బెంగాల్ ప్రభుత్వం కలిసి రావాలని ఆమె కోరారు.

# పొత్తుల్లో తకరారు..కాశ్మీర్‌కు కాంగ్రెస్ ట్రబుల్ షూటర్లు..



**శ్రీనగర్, ఆగస్టు 26:** అసెంబ్లీ ఎన్నికలకు కేంద్రపాలితప్రాంతం జమ్ముకాశ్మీర్ సిద్ధం అవుతోంది. ఈక్రమంలో నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్‌లమధ్య పొత్తులు కుదిరాయి. అయితే సీట్ల పంపకాలపై ఇరుపార్టీల్లో చర్చలవేళ విభేదాలు వచ్చాయి. అభ్యర్థులను ప్రకటించే సమయం సమీపిస్తున్న తరుణంలో ఈసమస్య పరిష్కరించేందుకు కాంగ్రెస్ విశ్వప్రయత్నాలు చేస్తోంది. ఈక్రమంలోనే పార్టీలోని ఇద్దరు సీనియర్ నాయకులను ట్రబుల్ షూటర్లుగా శ్రీనగర్‌కు పంపించింది. ఎన్సీనాయకుడు ఫరూక్ అబ్దుల్లా కాంగ్రెస్‌తో పొత్తుకు అంగీకరించిన సంగతి తెలిసిందే. తొలి విడత ఎన్నికల నామినేషన్ల దాఖలుప్రక్రియకు రేపే తుదిగడువు. దీనితో విభేదాలు తొలగించేందుకు హస్తం పార్టీ సీనియర్ నాయకులు కెసి వేణుగోపాల్, సల్మాన్ ఖుర్షీద్‌లను శ్రీనగర్‌కు పంపించింది. ఫరూక్ అబ్దుల్లాతోపాటు ఆయన కుమారుడు ఓమర్ అబ్దుల్లాతో భేటీ కానున్నట్లు సమాచారం. ఇటీవల రెండు పార్టీల సమావేశంలో కశ్మీర్‌లోయలో కాంగ్రెస్‌కు ఐదు స్థానాలు జమ్ముకాశ్మీర్‌లో 28 నుంచి 30 సీట్లలో పోటీచేయాలనిఎన్సీ ప్రతిపాదించింది. అయితే దీనిపై అభ్యంతరం వ్యక్తంచేసిన కాంగ్రెస్ మరికొన్ని స్థానాలు కావాలని డిమాండ్ చేసింది. దీనితో ఈ అంశం ఇరుపార్టీలమధ్య విభేదాలకు కారణం అయింది.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# పాలకొల్లు పట్టణమ్లో రెండు పూటలు త్రాగునీరు

## - అబ్దుల్ కలామ్ హెల్త్ పార్క్ లో బోటు షికారు ఏర్పాటు.
## - మంత్రి నిమ్మల రామానాయుడు ...




పాలకొల్లు:ప్రభాతవార్త : సోమవారం పాలకొల్లు డాక్టరు ఏ.పి.జె.అబ్దుల్ కలాం హెల్త్ పార్క్ ను, కుళాయి చెరువు, యం.యల్. డి. పిల్టరేషన్ ప్లాంటును పురపాలక సంఘం అధికారులు, స్థానిక నాయకులతో కలిసి రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు పరిశీలించారు. పార్కు చెరువుకు జెట్టీలు ఏర్పాటు చేసి బోటు షికారు ఏర్పాటుచేసి పర్యాటకులను మరింత ఆకర్షించే విధంగా పార్కును అభివృద్ధి చేయాలని మున్సిపల్ అధికారులను మంత్రి ఆదేశించారు. కుళాయి చెరువు చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలు, చెత్తాచెదారని తొలగించి, మంచినీటి చెరువును పరిశుభ్రంగా ఉంచి, పాదచారులకు ఏ ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. అనంతరం పాత్రికేయులతో మంత్రి మాట్లాడుతూ సురక్షితమైన త్రాగునీరు తోనే ఆరోగ్యం సాధ్యమని తాగునీటి పథకానికి ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. 30, 40 సంవత్సరాల క్రితం ట్యాంకు కెపాసిటీ తప్ప ప్రస్తుతం జనాభాకు అనుగుణంగా మంచినీటి సమస్యను తీర్చాలని ఉద్దేశంతో ఆనాడు రూ 15 కోట్లతో పంపులు, ఫిల్టర్ బెడ్లు, రెండు ఓవర్ హెడ్ ట్యాంకులు పూర్తి చేశామమని, కాని అందుకు అనుగుణంగా పైపులైను విస్తరణ జరగకపోవడం వలన గంట అరగంట మాత్రమే త్రాగునీరు వస్తుందని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని 15 రోజులు నుండి అధికారులతో రివ్యూలు, క్షేత్రస్థాయిలో పరిశీలించి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇంకా భవిష్యత్తులో పెరగబోయి జనాభా దృష్టిలో పెట్టుకుని ఇంకో పది యం. యల్.డి కెపాసిటీ పెంచుటకు అంచనాల సిద్ధం చేయమని అధికారులకు ఆదేశించామన్నారు. దురదృష్టవశాత్తు 2014 -19 జగన్ పాలన వలన మరో 20 సంవత్స రాలు వెనక్కి వెళ్లిందన్నారు. మరల గాడిలో పెట్టి సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం లేకుండా చూస్తామని రాష్ట్ర జలవనుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనరు బి.విజయ సారథి, మున్సిపల్ ఇంజనీర్ కె.రాజ కుమార్, ఏఈ యం సాంబశివుడు, నాయకులు జీవి, పెచ్చెట్టి బాబు, ఉన్నమట్ల కభర్ధి, రావూరి సుధ, కర్నేని గౌరు నాయుడు, మహ్మద్ జానీ, గొట్టుముక్కల సూర్య నారాయణ రాజు,బిరుదుకోట సోమశేఖర్,బుగ్గే ఆనంద రావు, పొట్నూరి శ్రీనివాస్, సిడగం సూర్య, బత్తుల నిర్మలా కుమారి, పీతల శ్రీనివాస్,సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మావుళ్ళమ్మకు బంగారం



శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారికి సోమవారం హైదరాబాద్ కి చెందిన ఎం. మోహన్ బాబు శ్రావణి దంపతులు 8 గ్రాముల బంగారం విరాళంగా అందచేసారు. వీరికి ఆలయ ఉప ప్రధాన అర్చకులు కొప్పేశ్వరరావు పూజలు నిర్వహించి శేషవస్త్రం ప్రసాదాలు అందచేసారు. ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

## మదర్ సేవలను ప్రపంచం ఎప్పటికీ మరువదు. డాక్టర్ రాజ్యలక్ష్మి



ప్రభాతవార్త నరసాపురం : సేవకు ప్రతిరూపం, శాంతి దూత మదర్ థెరిస్సా పుట్టిన రోజు సందర్భంగా మదర్ థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నర్సాపురం వనితాక్లబ్ సభ్యులు . ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు , పశ్చిమ గోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు మరియు వనితాక్లబ్ రీజనల్ ఛైర్‌పర్సన్ డా. రాజ్యలక్ష్మి శిరిగినీడి మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సేవలు చేసే చేతులు మిన్న అని ఎక్కడో యుగోస్లేవియా లో పుట్టి తన సేవలను అందించాడానికి భారతదేశానికి వచ్చి కుష్టువ్యాధి రోగగ్రస్తులకు అన్నీ తానై తన సేవలతో ఆరోగ్యవంతులుగా చేసి సమాజానికి అందించినటు వంటి సేవా తపస్వి మదర్ థెరిస్సా అని అటువంటి సేవాతత్పురాలని ఈ రోజు స్మరించుకోవడం అందరి బాధ్యత అని డా. రాజ్యలక్ష్మి అన్నారు. జనసేన అధికార ప్రతినిధి దివి సత్యన్ మాట్లాడుతూ మదర్ థెరిస్సా సమితి అధ్వర్యంలో తాము కూడా ప్రతి సంవత్సరం సేవాకార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పేదలకు టవల్స్, టీ షర్ట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వనితా క్లబ్ అధ్యక్షురాలు పుప్పాల ఉమామహేశ్వరి, కార్యదర్శి బండి స్వర్ణలత, ఉపాధ్యక్షురాలు పుప్పాల ఉషాకమల, గంటా వెంకటరమణ, నాగమణి

## గోపిక కృష్ణుల వేషధారిని ఆకట్టుకుంది



నిడమర్రు ప్రభాతవార్త : ఉంగుటూరు మండలం( నిడమర్రు ): కృష్ణాష్టమి సందర్భంగా మండల కేంద్రమైన ఉంగుటూరు కు చెందిన చిన్నారి చైత్రిక గోపెమ్మగా వేషధారణ చేసుకొని తన హావ భావ ప్రదర్శనం తో అందరినీ ఆకట్టుకొంది. అదే సమయానికి చిన్నారి చక్రి కృష్ణ వేషధారియై విచ్చేశాడు. గోపికా కృష్ణుల వలే ముచ్చట గొలుపుతున్న ఆ చిన్నారుల ప్రతిభను అందరు అభినందిస్తున్నారు. అభినవ గోపిక ,అభినవ కృష్ణుడు అంటూ చెప్పుకొంటూ అంతా మురిసి పోతున్నారు. ఇద్దరు పిల్లలు ఉంగుటూరు మండలం చేబ్రోలు గీతాంజలి స్కూల్లో చదువుతున్నారు. ఆ స్కూల్లో ప్రదర్శన ఆకట్టుకుంది.

# వ్యవసాయ గిడ్డంగులు నిర్మించి పుణ్యం కట్టుకోండి

- 16 సంవత్సరాలుగా రైతులు ఎదురుచూపులు
- ప్రభుత్వాలు మారుతున్నా మారని రైతు దుస్థితి
- మంత్రిగారు పట్టించుకోండి
- స్థల సేకరణ జరిగినా వీడని గ్రహణం



ప్రభాతవార్త చాట్రాయి : మండల కేంద్రమైన చాట్రాయిలో వ్యవసాయ గిడ్డంగులు ఏర్పాటు చేయాలని సుమారు 20 ఏళ్లుగా ఎదురు చూస్తున్నప్పటికీ రైతుల కల నేటికి నెరవేరలేదు.గతంలోఉమ్మడి కృష్ణా జిల్లాతో పాటు తిరువూరు నియోజకవర్గంలో చాట్రాయి మండలం ఉండగా తిరువూరు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ అధ్యక్షుడిగా చాట్రాయి మండలం బూరుగుగూడెం గ్రామానికి చెందిన దేశిరెడ్డి రాఘవరెడ్డి 2006లో చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ పదవి రెండు తఫాలుగా సుమారు ఆరు సంవత్సరాల పాటు బాధ్యతలు చేపట్టినప్పటికీ రైతులు ఆశలు నెరవేరలేదు. 2008లో చాట్రాయి నుండి నరసాపురం వెళ్లే దారిలో గ్యాస్ కంపెనీ ఎదురుగా స్థలాన్ని సేకరించినప్పటికీ గిడ్డంగుల నిర్మాణంలో జాప్యం జరగడంతో నేటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన ఉంది. రైతులకు ఉపయోగపడేందుకు వ్యవసాయ గిడ్డంగులు ఈ ప్రాంతంలో అవసరమైనప్పటికీ పట్టించుకునే నాథుడే లేరని రైతులు బోరున విలపిస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల అకాల వర్షాలు సంభవించడం రైతు పంట చేతికి వచ్చిన తర్వాత వంట తడిసి రైతు నష్టపోతున్నప్పటికీ పాలకులు మాత్రం నిద్రమత్తు వీడటం లేదు. గిడ్డంగులు ఏర్పాటు చేయకపోవడం వల్ల దళారీ వ్యాపారులు వాతావరణాన్ని తమకు అనుకూలంగా మార్చుకొని రైతు వద్ద తక్కువ ధరకు వంటను కొనుగోలు చేయడంతో రైతు తీవ్రంగా నష్టపోతున్నాడు.అదే గిడ్డంగులు ఉంటే రైతులు గిడ్డంగులలో రైతు పండించిన పంట నిల్వ ఉంచుకొని ధర వచ్చినప్పుడు అమ్ముకునే అవకాశాలు ఉన్నాయి. రైతులకు ఉపయోగపడే ఈ గిడ్డంగుల నిర్మాణ కార్యక్రమం పై ఏ ప్రభుత్వము పట్టించుకోకపోవడం రైతులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం చాట్రాయి మండలం నూజివీడు నియోజకవర్గంలో కలవడంతో గత 15 ఏళ్ల నుండి పట్టించుకున్న పాలకులు లేరు. ప్రస్తుతం నూజివీడు నియోజకవర్గ శాసనసభ్యులు కొలుసు పార్థసారథి మంత్రిగా బాధ్యతలు చేపట్టి పనులు చురుగ్గా చేస్తున్నందున గతంలో సేకరించిన భూమి పై విచారణ జరిపించి గిడ్డంగుల నిర్మాణానికి శ్రీకారం చుట్టాలని రైతులు కోరుతున్నారు.

# నాయుడు కు నాయకర్ విషెస్



నర్సాపురం... ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతిరాజా రామ్మోహన్నాయుడు పుట్టినరోజు సందర్భంగా, నర్సాపురం పట్టణంలో, ఆయన నివాసంలో కలిసి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నర్సాపురం శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ . ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు కోటిపల్లి వెంకటేశ్వరరావు వలవల నాని, పోలిశెట్టి సాంబ, నిప్పులేటి తారక రామారావు, బొమ్మిడి కృష్ణమూర్తి, వలవల కుమార్, గ్రంధి నాని, గన్నాబత్తుల ప్రసాద్, యాతం మహేష్, మాట్ల సూర్య, పోలిశెట్టి నళిని మరియు నియోజకవర్గం జనసేనపార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అభినందనలు తెలిపారు.




# మదర్ సేవలను ప్రపంచం ఎప్పటికీ మరువదు
## డాక్టర్ రాజ్యలక్ష్మి

ప్రభాతవార్త నరసాపురం : సేవకు ప్రతిరూపం, శాంతి దూత మదర్ థెరిస్సా పుట్టిన రోజు సందర్భంగా మదర్ థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నర్సాపురం వనితాక్లబ్ సభ్యులు . ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు , పశ్చిమ గోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు మరియు వనితాక్లబ్ రీజనల్ ఛైర్‌పర్సన్ డా. రాజ్యలక్ష్మి శిరిగినీడి మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సేవలు చేసే చేతులు మిన్న అని ఎక్కడో యుగోస్లేవియా లో పుట్టి తన సేవలను అందించాడానికి భారతదేశానికి వచ్చి కుష్టువ్యాధి రోగగ్రస్తులకు అన్నీ తానై తన సేవలతో ఆరోగ్యవంతులుగా చేసి సమాజానికి అందించినటు వంటి సేవా తపస్వి మదర్ థెరిస్సా అని అటువంటి సేవాతత్పురాలని ఈ





రోజు స్మరించుకోవడం అందరి బాధ్యత అని డా. రాజ్యలక్ష్మి అన్నారు. జనసేన అధికార ప్రతినిధి దివి సత్యన్ మాట్లాడుతూ మదర్ థెరిస్సా సమితి అధ్వర్యంలో తాము కూడా ప్రతి సంవత్సరం సేవాకార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా పేదలకు టవల్స్, టీ షర్ట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వనితా క్లబ్ అధ్యక్షురాలు పుప్పాల ఉమామహేశ్వరి, కార్యదర్శి బండి స్వర్ణలత, ఉపాధ్యక్షురాలు పుప్పాల ఉషాకమల, గంటా వెంకటరమణ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.


# చిన్ని కృష్ణుని దీవెనతో రాష్ట్రం ప్రజలు సుభిక్షంగా ఉండాలి
## మంత్రివర్యులు కొలుసు పార్థసారథి



ఆగిరిపల్లి ఆగస్టు 26 ప్రభాత వార్త.: స్థానిక మెట్ల కోనేరు వద్ద గల వేణు గోపాల స్వామి వారి ఆలయం వద్ద నిర్వహించిన శ్రీకృష్ణుని జన్మదిన వేడుకల్లో రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా మంత్రివర్యులకు వేద పండితులు మేళతాలాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఘనంగా సన్మానించి వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం శ్రీ మురళీకృష్ణ కోలాట భజన సంగం వారి చిన్నారులతో కోలాట భజనలు చిన్నారుల నృత్యాలు తిలకించి చిన్నారులను మంత్రివర్యులు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వం గ్రామాలను అందరూ కలిసి కార్యక్రమాలు నిర్వహిస్తూ అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉండేవారని , ఆనందంగా ఆరోగ్యంగా జీవించేవారు అన్నారు. ఈ ఆధునిక జీవితంలో ప్రతి ఒక్కరూ బిజీ బిజీ జీవితం గడపడం ద్వారా సాంస్కృతిక కార్యక్రమాలు లేక కొంత కుటుంబ నైతిక విలువలు ఉండటం లేదన్నారు. ఇకనుండి అయినా ఇలాంటి సాంస్కృతిగా కార్యక్రమాలు సాంప్రదాయాలు పాటించాలని దాని ద్వారా కుటుంబ వ్యవస్థ మెరుగుపడి మెరుగైన సమాజం ఏర్పడుతుందన్నారు. మన రాష్ట్రంలో ఓటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బహుళ జాతి పరిశ్రమలు మన రాష్ట్రానికి తిరిగి వస్తున్నాయని త్వరలో వాటిని నెలకొల్పటం జరుగుతుందన్నారు. దాని ద్వారా యువతి యువతి యువకులు లక్షల్లో ఉద్యోగ అవకాశాలు వచ్చి రాష్ట్ర మాదిగంగా అభివృద్ధి చెందుతుంది అన్నారు. అపార అనుభవం దూరదృష్టి చిత్తశుద్ధి కలిగిన ఆర్థిక నిపుణుడైన మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాకతో రాష్ట్రం సంక్షేమం అభివృద్ధిలో ముందుకు వెళుతుందన్నారు. అలాంటి నాయకులకు శ్రీకృష్ణుని కరుణాకటాక్షాలు ఉండాలని ఆకాంక్షించారు.

**వరాహా పుష్కరిణి నీ అభివృద్ధి చేస్తారా..........**

శ్రీ శోభనాచల యాత్ర లక్ష్మీ నరసింహ స్వామి వారి అభిషేకాలకు గ్రామ ప్రజలకు త్రాగునీటికి ఉపయోగపడే వరాహ పుష్కరణ మెట్ల కోనేరు లో నీరు లేకపోవడంతో చాలా ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు మంత్రివర్యులకు తెలియపరచగా వెంటనే స్పందించిన మంత్రివర్యులు పార్థసారథి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ముందుగా సాగర్ నీటితో



మెట్ల కోనేరు నింపుతానన్నారు. అనంతరం వడ్లమాను గ్రామంలో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్నారు. స్థానిక ఆలయంలో ఉదయం అమృత అభిషేకములు విశేషాలంకరణ కళ్యాణ మహోత్సవములు నిర్వహించారు. సాయంత్రం ఉట్టిగొట్టే కార్యక్రమం గ్రామోత్సవముల కన్నులపండుగగా వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సతీష్, పామర్తి నర్సయ్య, గోళ్ళ రాజు, ఉలాస గోపి. నాగరాజు, సర్నాల ప్రసాదు, నాయకులు విక్టర్ బాబు, ఎం గోపాల్, ప్రణీత్, ఆరేపల్లి శ్రీను, నక్కన బోయిన వేణు, పంచాయితీ కార్యదర్శి ప్రసాదు,పలువురు యాదవ సంఘం నాయకులు, శ్రీకృష్ణ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గోపిక కృష్ణుల వేషధారిని చిన్నారి ఆరా



నిడమర్రు ప్రభాతవార్త: నిడమర్రు మండలం కృష్ణాష్టమి సందర్భంగా మండల కేంద్రమైన నిడమర్రు గ్రామంలో చిన్నారి పోలిశెట్టి ఆరాగోపెమ్మగా వేషధారణ చేసుకొని చిన్నారి అందరినీ ఆకట్టుకున్నది గోపికా కృష్ణుల వలే ముచ్చట గొలుపుతున్న ఆ చిన్నారి ని అభినందిస్తున్నారు. అభినవ గోపిక ,అభినవ కృష్ణుడు అంటూ చెప్పుకొంటూ అంతా మురిసి పోతున్నారు.



ప్రజల నుంచి సమస్యలు అడిగి వినతిపత్రం తీసుకుని తగిన విధంగా స్పందించిన మంత్రి రామానాయుడు. పాలకొల్లు ప్రభాతవార్త



## చింతలపూడి సీఐగా రవీంద్రనాయక్



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : చింతలపూడి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా రవీంద్ర నాయక్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు సర్కిల్ కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం ఆయన పోలీసు ఉన్నతాధికరాఉలను మర్యాదపూర్వకంగా కలిశారు.


**ప్రభాతవార్తకు విలేకరులు కావలెను**

తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో విలేకరులుగా పని చేయుటకు ఈదిగువ సెంటర్లలో అనుభవం ఆసక్తి ఉన్నవారు ప్రభాతవార్త విలేకరిగా పనిచేయుటకు కావలెను. ఏలూరు, తాడేపల్లిగూడెం, ఆచంట , పెనుగొండ, పెదవేగి, భీమడోలు, గణపవరం , ఆకివీడు,పోలవరం, చింతలపూడి, లింగపాలెం, మొగల్తూరు, బుట్టాయిగూడెం , దెందులూరు, పెంటపాడు, కామవరపు కోట మండలాలుకు పట్టణాలకు. ఖాళీగా ఉన్న సెంటర్లలో పనిచేయుటకు కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

కాంటాక్ట్ నెంబర్: 9440374577

# శ్రీకృష్ణుని ఆశీర్వాదంతో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి

## మంత్రి పార్థసారథి, ఎంపీ మహేష్ యాదవ్



నూజివీడు,ఆగస్టు 26 ప్రభాతవార్త: శ్రీకృష్ణుని ఆశీర్వాదము చల్లని దీవెనతో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ లు అన్నారు. సోమవారం కృష్ణాష్టమి సందర్భంగా నూజివీడు నియోజకవర్గం లోని పలు గ్రామాల్లో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకలలో పాల్గొన్నారు. నూజివీడు మండలం రావిచర్ల గ్రామంలో నూజివీడు ఏఎంసీ మాజీ చైర్మన్ కాపా శ్రీనివాసరావు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు శ్రీకృష్ణుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాలలో పూర్వం అందరూ కలిసి మెలిసి కోలాటాలు కర్రసాము వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా అందరూ కలిసి మెలిసి అన్నదమ్ములలా ఉండేవారని తద్వారా ఆరోగ్యము ఆనందము సంతోషాలతో జీవించేవారని అన్నారు. ఈ ఆధునిక జీవనంలో ప్రతీ ఒక్కరూ తీరిక లేకుండా గడపడం ద్వారా ఈలాంటి సంస్కృత కార్యక్రమాలు లేక కొంత కుటుంబ నైతిక విలువలు వుండడంలేదని ఇకనుండైన ఈ లాంటి సాంస్కృతిక కార్యక్రమాలు సాంప్రదాయాలు పాటించడం మంచిదని చూసించారు. తద్వారా కుటుంబ వ్యవస్థ మెరుగు పడి సహోదర ప్రేమ కల్గి తద్వారా మెరుగైన సమాజం ఏర్పడుతుందని అన్నారు. అది అందరికీ మంచిదని తెలిపారు. శ్రీ కృష్ణుడు ఎంతో మహిమ గల దైవం అని కోరిన కోర్కెలు వెంటనే చిద్దించునని తెలిపారు. శ్రీ కృష్ణుని కరుణా కటాక్షంతో నూజివీడు ప్రజలు రైతులు మరియు గొర్రెలు, మేకలు, ఆవులు, గేదలు, పశు సంపద అంతా దిన దిన అభివృద్ధి చెంది తద్వారా ప్రజలంతా ఆర్థికంగా బలపడాలని ఆకాంక్షించారు. శ్రీ కృష్ణుడి దయతో రాష్ట్ర ప్రజలు ఆరోగ్యం,అష్టైశ్వర్యాలతో సంతోషధాయకమైన జీవితం గడపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన బిజెపి కూటమి పార్టీల నాయకులు, పోతిరెడ్డిపల్లి , అన్నవరం మాజీ సర్పంచ్ లు అక్కినేని చంద్రశేఖర్, వీరమాచినేని సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి హరికోటి పౌల్ రాజు, మాజీ ఎంపిటిసి పామర్తి నాగేంద్రరావు కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మదన గోపాల పాఠశాలలో జన్మాష్టమి వేడుకలు.

అత్తిలి – ఆగస్టు 26( ప్రభాత వార్త ): అత్తిలి మండలం బల్లిపాడు మదనగోపాల మోడల్ పాఠశాలలో జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఆనందోత్సాహాలతో ఉట్టిని కొట్టారు. పాఠశాల ప్రిన్సిపాల్ తిరుపతి శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీకృష్ణుని వాలే ఎన్ని కష్టాలు వచ్చినా చిరునవ్వు తో వాటిని ఎదుర్కొని జీవితాన్ని ఆనందమయం చేసుకోవాలని కోరారు. వైస్ ప్రిన్సిపాల్ నీలం అనిత, ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు నీలం శివకృష్ణ ,ఇంచార్జి ఆకుల శ్రీనివాసరావు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా కొవ్వలి జన్మదిన వేడుకలు

ప్రభాతవార్త నరసాపురం : కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కొవ్వలి ఎతిరాజ రామ్మోహన్రావునాయుడు జన్మదిన వేడుకలను పార్టీ కార్యకర్తలు అభిమానులు ఫౌండేషన్ సభ్యులు ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు . సంకు భాస్కర్ ఆధ్వర్యంలో వేడుక నిర్వహించారు. భారీ కేకును కట్ చేశారు. రామ్మోహన్ రావు నాయుడు అభిమానులందరికీ కృతజ్ఞతలు తెలిపా రు. ఫౌండేషన్ చేపట్టిన పలు సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా సభ్యులు గుర్తు చేశారు.



# విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో షష్ట్యబ్ది ఉత్సవాలు

పెనుమంట్ర ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో విశ్వహిందూ పరిషత్తు ఏర్పడి 60 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా షష్ట్యబ్ది ఉత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా హిందూమత వ్యాప్తికి విశేషంగా కృషి చేసిన ద్వారంపూడి విజయ షణ్ముఖ రెడ్డి (పొట్టి దండాల స్వామి) ని సోమవారం విశ్వహిందూ పరిషత్ ఘనంగా సత్కరించింది. ఈయన గత 15 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలలో ముఖ్యమైన ఆలయాల్లో 2000 కి.మీ పైగా పొర్లి దండాలు చేసి ప్రజల్లో భక్తి భావం పెంపొందించారు. ఈ కార్యక్రమంలో సత్యవరం పురోహితులు జోశ్యుల వీర రాఘవ కొండలరావు, పురోహితులు ఏడుసూతుల సత్య పురుషోత్తమ శ్రీనివాస శర్మలను కూడా ఘనంగా సత్కరించారు.




## చేపల చెరువుల్లో కోళ్ళ వ్యర్థాలు వాడితే కఠిన చర్యలు

### మత్స్య శాఖ సమీక్ష లో యంపి హెచ్చరిక

ఏలూరు : ఆగస్టు 26: ప్రభాతవార్త :జిల్లాలో చేపల చెరువుల్లో కోళ్ళ వ్యర్థాలు వాడితే కఠిన చర్యలు తీసుకోవాలని యంపి పుట్టా మహేష్ కుమార్ మత్స్య శాఖ అధికారులను ఆదేశించారు. ఈ విషయం పై జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ లకు తగు ఆదేశాలు ఇస్తామన్నారు. ఏలూరు లోని మత్స్య శాఖ కార్యాలయం లో జరిగిన సమీక్షాసమావేశం లో యంపి మాట్లాడుతూ కొల్లేరు/గోదావరి చేపలకు జాతీయ స్థాయి లో మంచి మార్కెట్ ఉందని,కానీ ఇటీవల కాలంలో ఢిల్లీ లో జరిగిన పలు సమావేశాల్లో కొల్లేరు చేపల పెంపకందార్లు కోళ్ళ వ్యర్థాలు వాడుతున్నారని ,అందువలన ఆరోగ్యం పాడైపోతుందనే ఆందోళన వ్యక్తమైందన్నారు. కొల్లేరు బ్రాండ్ ఇమేజ్ ని ఎవరైనా దెబ్బతీయాలని చూస్తే సహించేది లేదన్నారు. మత్స్యశాఖ సమీక్షా సమావేశం లో డిప్యూటీ డైరెక్టర్ నాగలింగాచారి అసిస్టెంట్ డైరెక్టర్ (బాదంపూడి)నరసయ్య, అసిస్టెంట్ డైరెక్టర్ (ఏలూరు)రాజకుమార్, మత్స్య శాఖ అభివృద్ధి అధికారి దివ్య పాల్గొన్నారు.

# మదర్ థెరిస్సా చిరస్మరణీయురాలు - కర్రి మురళి శ్రీనివాసరెడ్డి

పెనుమంట్ర, ఆగస్టు-26, ప్రభాతవార్త: ప్రపంచ శాంతి దూత మదర్ థెరిస్సా చిరస్మరణీయురాలని మదర్ థెరిస్సా హెల్పింగ్ అసోసియేషన్ అధ్యక్షులు జాతీయ అవార్డు గ్రహీత కర్రి మురళి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మదర్ థెరిస్సా హెల్పింగ్ అసోసియేషన్, నెగ్గిపూడి సంస్థ వ్యవస్థాపకులు జాతీయ, అంతర్జాతీయ అవార్డు గ్రహీత డా.రాజు సాక ఆధ్వర్యంలో విశ్వమాత మదర్ థెరిస్సా జన్మదినం సందర్భంగా విగ్రహానికి పూల మాలలు వేసిన అనంతరం, వెలగల అమ్మి రెడ్డికి, చిర్ల శ్రీనివాస్ రెడ్డికి, చదువుల నరేంద్రకి సంస్థ తరపున ఘనంగా సత్కరించారు. మదర్ థెరిస్సా జయంతిని పురస్కరించుకుని స్వర్గీయ కర్రి సత్తిరెడ్డి, విజయలక్ష్మి, జ్ఞాపకార్థమై సంస్థ అధ్యక్షులు కర్రి మురళి శ్రీనివాసరెడ్డి, శ్రీమతి మల్లికా రెడ్డి ఆర్థిక సహాయంతో నిరుపేద వయోవృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు 50 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మానవతావాదులు, ప్రముఖ సంఘసంస్కర్త లు వెలగల అమ్మి రెడ్డి, చిర్ల శ్రీనివాస్ రెడ్డి(సిఐఎస్ఆర్) చదువుల నరేంద్ర, భావితరాలకు విద్యా కుసుమాలను తీర్చిదిద్దే మాస్టారు బండి ప్రసాద్, జాతీయ అవార్డు గ్రహీత నక్క నరేష్ చేతుల మీదుగా వయోవృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు, నిరుపేదలకు, దుప్పట్లు స్వీట్లు అందజేశారు. ఈ సందర్భంగా చదువుల నరేంద్ర మాట్లాడుతూ కలకత్తా కసువలని దేవతామూర్తులు ఎందరో యావత్ ప్రపంచానికి, మానవ రూపంలో వచ్చిన దేవతా మూర్తి మదర్ థెరిస్సా అని కొనియాడారు. ఈమెను ఆదర్శంగా తీసుకుని విలువలతో కూడిన సేవలు నేటి సమాజానికి అందించాలన్నారు. ప్రతి ఒక్కరూ మదర్ థెరిస్సా ఆశయ సాధనాలకు మనమంతా వారసులుగా ఈ దేశానికి సేవలు అందించాలని కోరారు. ఇలాంటి స్వచ్ఛంద సంస్థ ద్వారా దీనులకు సేవలందించడం వర్ణనాతీతమని అన్నారు. సంస్థ అధ్యక్షులు కర్రి మురళి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ స్వార్థపూరితమైన స్వలాభ సంపాదనతో కాక, నిస్వార్థంతో కూడిన ప్రేమతో దీనులను ఆదరించడంలో దైవత్వం ఉన్నదని దీనులను కటాక్షించువాడు ధన్యుడు అని అన్నారు. ప్రతి మానవాళిలో సేవ చేసే గుణం అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జై-భీమ్ తీన్మార్ బృందం, పమ్మి చంద్రావు, గోడి మోసే, నెల్లి శ్రీనివాస్, బుడితి పెద్దిరాజు, ఎద్దు ఏడుకొండలు, వయోవృద్ధులు వికలాంగులు, వితంతువులు, తదితరులు పాల్గొన్నారు.



## యాదవ సంఘం చే జన్మాష్టమి వేడుకలు

అత్తిలి – ఆగస్టు 26 ( ప్రభాత వార్త ): అత్తిలి పిడబ్ల్యు డి బంగ్లా వద్ద గల అజయ్ నగర్ లో పట్టణ యాదవసంఘం ఆధ్వర్యంలో జన్మాష్టమి వేడుకులు ఘనంగా ప్రారంభమయ్యాయి .కాగిత సోమసుందర గోపాల స్వామి దంపతులు పూజా కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. సెప్టెంబర్ 1 న అన్నదాన కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

### గుమ్మంపాడు లో జన్మాష్టమి వేడుకలు.

అత్తిలి – ఆగస్టు 26 ( ప్రభాత వార్త ): :గుమ్మంపాడు శ్రీహరి ప్రహ్లాద పురం లో గల సుబ్రహ్మణ్యేశ్వర గోమాహాలక్ష్మి సామెత నారికేళ వరహాలక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయం లో గల గోపాలస్వామి కి కృష్ణ జన్మాష్టమి సందర్భంగా పూజా కార్యక్రములు నిర్వహించారు. మహిళా మణులచే కోలాటం, పెరుగుముంత కొట్టుకార్యక్రమము ,గీత. పారాయణం,అనంతరం అన్న ప్రసాదవినియోగం జరిపారు. సాయంత్రం పులిహోర వినియోగ కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ ఆధ్యాత్మిక వక్త అనంతలక్ష్మి గుమ్మంపాడు విచ్చేశారు. శ్రీక్రిష్న పరమాత్ముడు చెప్పిన గీత ప్రవచనం ను డాక్టర్ ఎన్. అనంత లక్ష్మి వివరించారు. ఆలయ చైర్మన్. పులవర్తి గిరిజ,ప్రధాన నిర్వాహకుడు పూలవర్తి రవీంద్ర ఫణిగోపాల్ , అర్చకుడు శ్రీహరి గోపాల్, పూర్ణిమ ,మలకపాటి విశ్వభారతి పాల్గొన్నారు.

## చేకూరి మాతృమూర్తికి శ్రీ రంగనాథరాజు సంతాపం



పోడూరు, ఆగస్టు 26,ప్రభాతవార్త: మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్, వైకాపా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేకూరి సూరిబాబుకు మాతృ వియోగం పట్ల జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆచంట నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథ రాజు సంతాపం వ్యక్తం చేశారు. సోమవారం చేకూరి సూరిబాబును పరామర్శించి శ్రీ రంగనాథరాజు ధైర్యం చెప్పారు. శ్రీ రంగనాథరాజు వెంట ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లం ఆనంద ప్రకాష్, జడ్పిటిసి గుంటూరు పెద్దిరాజు, నడపన గోవిందరాజు నాయుడు, ఎంపీపీ సబ్బితి సుమంగళి, రుద్దరాజు శివాజీ రాజు, ఇందుకూరి సీతారామరాజు, చెట్టెబత్తుల సువర్ణ రాజు, పోతుమూడి రామచంద్రరావు, పిల్లి నాగన్న, జోగిరాజు, నెక్కంటి సతీష్, అంబటి సుధాకర్, గంట గిరిబాబు, తమ్మ నాగమల్లేశ్వరరావు, పోడూరు సాయిబాబా, పోడూరు నాగరాజు, కందికట్ల వెంకట్రావు, రుద్రరాజు నరేంద్ర వర్మ తదితరులు ఉన్నారు.

### వనం హర్షితకు మహా న్యూస్ బహుమతి,
### పలువురు అభినందనలు



పోడూరు, ఆగస్టు 26,ప్రభాతవార్త: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మహా న్యూస్, మహా మ్యాక్స్ చానల్స్ నిర్వహించిన 'హర్ ఘర్ తిరంగా మేము సైతం జయహో భారత్' కాంటెస్ట్ ప్రోగ్రాం లో పశ్చిమ గోదావరి జిల్లా, పోడూరు మండలం, చింతల గరువులోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 3వ తరగతి చదువుచున్న వనం హర్షిత కాంటెస్ట్ లో పాల్గొని కన్సోలేషన్ బహుమతికి ఎంపికైనదని, త్వరలో మహా న్యూస్ కార్యాలయంలో నిర్వహించే బహుమతి ప్రదానోత్సవం కార్యక్రమంలో వనం హర్షిత కు రూ.5,000 అందజేయనున్నట్లు నిర్వాహకులు ప్రకటించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొల్లాబత్తుల సూర్య కుమార్ విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా యం.యి.ఓ-01 జి.విజయకుమార్, యం.యి.ఓ-02 జి.వి.సూర్యనారాయణ, స్కూల్ హెడ్మాస్టర్ కె.సూర్య కుమార్, ఉపాధ్యాయుడు వి.బాలాజీ, గ్రామ సర్పంచ్ వి. రాజేంద్ర ప్రసాద్, యం.పి.టి.సి వి.శారద, గ్రామ పెద్దలు మరియు యస్.యం.సి కార్యవర్గ సభ్యులు హర్షిత ను అభినందించారు.

## నవభారత్ పామాయిల్ ఫ్యాక్టరీని సందర్శించిన ఎమ్మెల్యే బాలరాజు

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలోని నవభారత్ పామాయిల్ ఫ్యాక్టరీని సోమవారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సందర్శించారు. రిఫైనరీ సిస్టమ్ను, అదే విధంగా ఆయిల్ తయారీ విధానాన్ని పరిశీలించారు. ఫ్యాక్టరీ యాజమాన్యం ఎమ్మెల్యే బాలరాజుకు ఫ్యాక్టరీ అంతటిని చూపించి ఫ్యాక్టరీలో తయారయ్యే నూనె తదితర ఉత్పత్తులు గురించి వివరించారు. ఫ్యాక్టరీ పీఆర్వో ఏవీ.రాఘవరావు, బీజేపీ పట్టణాధ్యక్షుడు కొప్పాక శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## చేపల చెరువుల్లో కోళ్ళ వ్యర్ధాలు వాడితే కఠిన చర్యలు

### మత్స్య శాఖ సమీక్ష లో యంపి హెచ్చరిక

ఏలూరు : ఆగస్టు 26: ప్రభాతవార్త :జిల్లాలో చేపల చెరువుల్లో కోళ్ళ వ్యర్థాలు వాడితే కఠిన చర్యలు తీసుకోవాలని యంపి పుట్టా మహేష్ కుమార్ మత్స్య శాఖ అధికారులను ఆదేశించారు. ఈ విషయం పై జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ లకు తగు ఆదేశాలు ఇస్తామన్నారు. ఏలూరు లోని మత్స్య శాఖ కార్యాలయం లో జరిగిన సమీక్షాసమావేశం లో యంపి మాట్లాడుతూ కొల్లేరు/గోదావరి చేపలకు జాతీయ స్థాయి లో మంచి మార్కెట్ ఉందని,కానీ ఇటీవల కాలంలో ఢిల్లీ లో జరిగిన పలు సమావేశాల్లో కొల్లేరు చేపల పెంపకందార్లు కోళ్ళ వ్యర్థాలు వాడుతున్నారని ,అందువలన ఆరోగ్యం పాడైపోతుందనే ఆందోళన వ్యక్తమైందన్నారు. కొల్లేరు బ్రాండ్ ఇమేజ్ ని ఎవరైనా దెబ్బతీయాలని చూస్తే సహించేది లేదన్నారు. మత్స్యశాఖ సమీక్షా సమావేశం లో డిప్యూటీ డైరెక్టర్ నాగలింగాచారి అసిస్టెంట్ డైరెక్టర్ (బాదంపూడి)నరసయ్య, అసిస్టెంట్ డైరెక్టర్ (ఏలూరు)రాజకుమార్, మత్స్య శాఖ అభివృద్ధి అధికారి దివ్య పాల్గొన్నారు.

## సాంప్రదాయబద్ధంగా కృష్ణాష్టమి వేడుకలు



చాట్రాయి, ఆగస్టు 26, ప్రభాతవార్త : కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని చాట్రాయి మండలంలో పలు గ్రామాలలో సాంప్రదాయ బద్ధంగా భక్తులు అత్యంత వైభవంగా కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడి వేషధారణ చేయడంతో పాటు కొందరు గోపికల వేషంతో చూపులను అలరించారు. సాయంత్రం సమయంలో ఉట్టి కొట్టే సాంప్రదాయం ఉండటం తో మండలంలో దాదాపుగా అన్ని గ్రామాలలో ఉట్టి కొట్టే ప్రక్రియ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఉట్టి కొట్టే కార్యక్రమంలో చిన్నారులు, యువకులు ఉత్సాహంతో పాల్గొనడంతో పాటు కొన్ని గ్రామాలలో కోలాట నృత్యాన్ని ప్రదర్శించి తమ నైపుణ్యాన్ని చాటి చూపారు.

## సంతాన గోపాల స్వామి కి అర్చనలు.



అత్తిలి– ఆగస్టు 26 ( ప్రభాత వార్త ): శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా అత్తిలి రేలంగి రోడ్ లో వేంచేసి ఉన్న రుక్మిణి సత్యభామ సమేత సంతాన గోపాల స్వామి వారి కి అభిషేక కార్యక్రమం నిర్వహించారు . అనంతరం వివిధ పుష్పాల తో స్వామివారి ని విశేషం గా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు.

# ఈ-పంట నమోదులో జాప్యాన్ని నివారించాలి

పోడూరు, ఆగస్టు 26,ప్రభాతవార్త: ఈ-క్రాప్ నమోదులో జాప్యాన్ని నివారించాలని, విఆర్ఓ, వి ఎస్ లను కూడా ఈ-క్రాప్ నమోదు కు కేటాయించాలని ఏపీ కౌలు రైతుల సంఘం డిమాండ్ చేసింది. సోమవారం కౌలు రైతులు సంఘం అధ్యక్ష కార్యదర్శులు వై రాధాకృష్ణ, ఎం హరిబాబు మాట్లాడుతూ ఈ-క్రాఫ్ట్ నమోదులో పంటవేసిన ప్రతి రైతు, కౌలు రైతుల పొలాలలోకి వెళ్లి వారి చేను వద్ద ఫోటో తీసి ఈ క్రాప్ నమోదు చేస్తామని ప్రకటించిందన్నారు. ఈ క్రాప్ నమోదు వల్ల రైతులకు అన్ని రకాలుగా ఉపయోగపడుతుందని చెప్పింది. కానీ, ఈ క్రాపు నమోదు సజావుగా జరగటం లేదన్నారు. వ్యవసాయ శాఖ వి ఏ ఏ లను దీనికోసం నియమించిందని కానీ ఫీల్డ్ లో ఈ పంట నమోదుకు వెళ్ళినప్పుడు యాప్ సరిగా పని చేయకపోవడం, మహిళా ఉద్యోగులు ఫీల్డ్ లోకి వెళ్ళటానికి సరైన సౌకర్యం లేకపోవడం, రీ-సర్వే అయిన గ్రామాలలో ల్యాండ్ డేటా ఈ పంట యాప్ లో పూర్తిగా రాకపోవడం లేదా చాలా తక్కువ విస్తీర్ణం చూపిస్తుందన్నారు. జియో ఫెన్సింగ్ మాగాణి లో 500 మీటర్లు మెట్టలో 250 మీటర్లకు పెంచాలని, ఈ ఇబ్బందులవల్ల రైతులు , కౌలు రైతులు ఈ పంట నమోదు కాక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ పంట లాగిన్ రైతు వివరాలు అప్డేట్ చేయడానికి మొబైల్ లో ఓపెన్ అవటం లేదన్నారు. మరియు సర్వర్ సరిగా పనిచేయటం లేదన్నారు. అందువలన ఉదయం పూట సర్వర్ మరియు యాప్ బాగా పనిచేసేలా చూడవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ క్రాప్ మొత్తం పూర్తయ్యే వరకుసమయమివ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాము. అలాగే వి ఏ ఏ లకు సహాయంగా గతంలో ఈ పంట ఈ కేవైసీ కి, విత్తనాల పంపిణీకి ఎలా అయితే మహిళా కార్యదర్శిలను వెల్ఫేర్ సహాయకులను కేటాయించారో ఈ సందర్భంగా కూడా వారిని కేటాయించి త్వరగా పూర్తిచేయాలని కౌలు రైతుల సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. ముఖ్యంగా వీఆర్వోలు కానీ, వి ఎస్ లు కానీ పూర్తి సహకారం ఇవ్వవలసిందిగా ప్రభుత్వం ఆదేశించవలసినదిగా కోరుతున్నట్లు తెలిపారు.

## అగ్రిగోల్డ్ భాదితులకు న్యాయం చేయండి :ఎమ్మెల్యే అంజిబాబుకు వినతి

భీమవరం, ఆగస్టు 26 ప్రభతవార్త : అగ్రిగోల్డ్ బాధితుల డిపాజిట్ల సొమ్ము చెల్లించి న్యాయం చేయాలని అగ్రిగోల్డ్ కష్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు, సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు కోరారు. భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులుకు అసోసియేషన్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. సోమవారం భీమవరం ఎమ్మెల్యే కార్యాలయంలో వినతిపత్రం సమర్పించి ఈసందర్భంగా భీమారావు మాట్లాడుతూ పదిన్నర లక్షల మంది బాధితులకు 3080 కోట్ల రూపాయలు చెల్లించ వలసి వుందన్నారు. అగ్రిగోల్డ్ సమస్య పరిష్కారానికి స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్ పి వి) ఏర్పాటు చేయాలని, అగ్రిగోల్డ్ ఆస్తులన్నింటినీసంరక్షించుటకు చర్యలు తీసుకోవాలని, బినామీల పేరుతో అగ్రిగోల్డ్ యజమానులు దాచుకున్న భూములు, ఆస్థులు స్వాధీనం చేసుకోవాలని కోరారు. మరణించిన బాధిత కుటుంబాలకు ఎక్స్ గ్రేషియో చెల్లిచి న్యాయం చేయాలని కోరారు. అగ్రిగోల్డ్ కష్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భీమవరం బ్రాంచి గౌరవాధ్యక్షులు ఎం.సీతారాం ప్రసాద్, అధ్యక్షుడు కె.గోపాలకృష్ణ పాల్గొన్నారు.



## గణేష్ విగ్రహం పెడుతున్నారా.. ఇవి తెలుసుకోకపోతే చిక్కులు తప్పవు

### – నియమావళి విడుదల చేసిన పోలీసులు

తణుకు రూరల్ (ప్రభాతవార్త) :మరో పది రోజుల్లో వినాయక చవితి రాబోతుంది. ఈ నేపథ్యంలో మండపాలు పెట్టి విగ్రహాలు ఏర్పాటు చేయాలనుకుంటే ఇవి కచ్చితంగా ఫాలో అవ్వాల్సిందే అంటున్నారు తణుకు రూరల్ పోలీసులు. తెలుగు రాష్ట్రాల్లోనే కాక దేశవ్యాప్తంగా పండగల సీజన్ ప్రారంభం అయ్యింది. నేడు అనగా ఆగస్టు 26, సోమవారం నాడు కృష్ణాష్టమి పండుగ. ఇది పూర్తైన పది రోజుల్లోనే హిందువులు జరుపుకునే అతి పెద్ద పర్వదినం వినాయక చవితి వస్తుంది. ఇక గణేష్ ఉత్సవాలు అంటే గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా ప్రతి చోటా ఎంతో ఘనంగా వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు జరుపుతారు. ఊరువాడా.. బొజ్జ గణపయ్య నామ స్మరణతో మార్మోగిపోతుంది. మండపాలు ఏర్పాటు చేసి.. తొమ్మిది రోజుల పాటు నిష్టగా, భక్తి శ్రద్దలతో పూజించి.. ఆ తర్వాత లంబోదరుడిని గంగమ్మ ఒడికి చేరుస్తారు. ఇక ఈ ఏడాది సెప్టెంబర్ 7న వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. అదే నెల 17న మహా నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాలు ఉంటాయి. ఒకప్పుడు వినాయక చవితి అంటే ఊరంతా కలిపి ఒక్క విగ్రహం పెట్టేవారు. మరి ఇప్పుడో వీధికో విగ్రహం పెడుతున్నారు వినాయక మండపాలు ఏర్పాటు చేయాలంటే కచ్చితంగా కొన్ని నియమాలు పాటించాల్సి ఉంటుంది. మండపం ఏర్పాటు చేయాలంటే.. ప్రభుత్వం నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి. అలానే మండపాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలని తణుకు రూరల్ సిఐ జీవీవి నాగేశ్వరరావు ఒక ప్రకటన విడుదల చేశారు. శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా సహకరించాలని నిర్వాహకులు, ఉత్సవ కమిటీలను కోరారు. మండపాల ఏర్పాటు చేయాలంటే ఇవి తప్పని సరిగా ఫాలో అవ్వాల్సిందే గణేష్ మండపాలు ఏర్పాటు చేసేందుకు ఎంచుకున్న ప్రభుత్వ, ప్రయివేటు స్థల యజమానుల నుంచి ఎలాంటి అభ్యంతరం లేదు అని ధ్రువీకరిస్తూ.. నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్ఓసీ) తప్పనిసరిగా తీసుకోవాలి. వివాదాస్పద ప్రదేశాల్లో వినాయకుడి మండపాలు ఏర్పాటు చేయకూడదు. మండపాలకు అవసరమైన విద్యుత్తు కనెక్షన్ కోసం విద్యుత్తు శాఖ నుంచి అనుమతి తీసుకోవాలి. సెల్లార్లు, కాంప్లెక్స్లో విగ్రహాల ఊరేగింపులకు పోలీసుల అనుమతి కచ్చితంగా తీసుకోవాలి. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం రాత్రి 10 నుంచి మరుసటిరోజు ఉదయం 6 గంటల వరకు మండపాల వద్ద లౌడ్స్పీకర్ల నిషేధం ఉంటుంది. వినాయక మండపాల వద్ద వాలంటీర్లు కార్డులు/బ్యాడ్జీలు ధరించాల్సి ఉంటుంది. అగ్ని ప్రమాదాల బారిన పడకుండా ముందు జాగ్రత్త చర్యలుగా మండపాల్లోఅగ్నిమాపక పరికరాలు ఏర్పాటు చేసుకోవాలి. ఇక విగ్రహాలు ఊరేగింపుగా వెళ్లే మార్గం, సమయం వివరాలను ముందుగానే పోలీసులకు అందజేయాలి. మండపాల ఏర్పాటుకు సబంధించిన పత్రాలను జత చేసి రేపటి నుంచి (ఆగస్టు 26నుంచీ సెప్టెంబర్ 6వ తేదీ లోపు పోలీసుల వెబ్సైట్లో అప్లికేషన్ పెట్టుకోవాల్సి ఉంటుంది. ఆ తర్వాత స్థానిక పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ప్రత్యేకంగా సమావేశాన్ని నిర్వహించి అనుమతి మంజూరు చేస్తారు. దీనిపై ఇంకా ఏవైనా సందేహాలుంటే సంబంధిత స్థానిక పోలీస్స్టేషన్,ఫోన్ నెంబర్ను లేదా స్వయంగా వెళ్లి సంప్రదించాలని ఎస్ఐ మూర్తి తెలిపారు.



## డిగ్రీ కళాశాలలో కృష్ణాష్టమి వేడుకలు

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : చత్రపతి శివాజీ త్రి శతజయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు కళాశాల ప్రిన్సిపల్ డా. ఎన్.ప్రసాద్ బాబు అధ్యక్షతన కల్చరల్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా కృష్ణాష్టమి సంబరాలను నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా కళాశాల విద్యార్థులు ఉట్టుకొట్టే కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ డా.ఎన్.ప్రసాద్ బాబు మాట్లాడుతూ ఇలాంటి సాంప్రదాయ కార్యక్రమాలలో మన కళాశాల విద్యార్థులు పాల్గొనడం వల్ల వారికి మన ఆచార సాంప్రదాయాల గురించి అవగాహన ఉంటుందని అందుకే కళాశాల ప్రాంగణంలో ఇలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఎస్. తేజ బి.ఎస్.సి బి సి హెచ్ విద్యార్థి ప్రథమ బహుమతి సాధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# 'వెంకటేష్, ఐశ్వర్య రాజేష్'లపై లవ్లీ హస్బెండ్, వైఫ్ సాంగ్

విక్టరీ వెంకటేష్, బ్లాక్‌బస్టర్ దర్శకుడు అనిల్ రావిపూడి కలిసి రెండు వరుస హిట్‌లను అందించిన తర్వాత, ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ తమ హ్యాట్రిక్ చిత్రానికి పనిచేస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన కొత్త షెడ్యూల్ ప్రస్తుతం పొల్లాచ్చిలో జరుగుతోంది. ప్రస్తుతం పొల్లాచ్చిలోని కొన్ని అందమైన ప్రదేశాలలో వెంకటేష్, ఐశ్వర్య రాజేష్‌లు పోషించిన భార్యభర్తలపై ఒక అందమైన పాట చిత్రీకరించారు. సంగీతంలో ఫారమ్‌లో ఉన్న భీమ్స్ సిసిరోలియో చార్ట్‌బస్టర్ పాటను సంగీతం అందించారు. భాస్కరభట్ల సాహిత్యాన్ని సమకూర్చారు. డ్యాన్స్ కొరియోగ్రఫీని భానుమాస్టర్ పర్యవేక్షిస్తున్నారు. భార్యాభర్తల ప్రేమను తెలిపే ఉత్తమ పాటల్లో ఇది ఒకటి కానుంది. ఈ చిత్రంలో వెంకటేష్ మాజీ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపిస్తారు. ఐశ్వర్య రాజేష్ అతని భార్యగా నటిస్తుండగా, మీనాక్షి చౌదరి మరో నాయికగా నటిస్తోంది. ఈ త్రికోణ క్రైమ్ డ్రామాలో అతని మాజీ ప్రేయసిగా ఆమె కనిపించనుంది. ఈ సినిమాకు సమీర్‌రెడ్డి సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, ఎఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్. ఎడిటింగ్ తమ్మిరాజు. ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ స్క్రీన్‌ప్లేకు సహకరించారు. వి వెంకట్ యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ చేస్తున్నారు. ఇంకా పేరు పెట్టని ఈ చిత్రం 2025 సంక్రాంతి సందర్భంగా థియేట్రికల్ విడుదలకు సిద్ధం కానుంది. తారాగణం: వెంకటేష్, మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్, ఉపేంద్ర లిమాయే, రాజేంద్ర ప్రసాద్, సాయి కుమార్, నరేష్, విటి గణేష్, మురళీధర్ గౌడ్, పమ్మి సాయి, సాయి శ్రీనివాస్, ఆనంద్ రాజ్, చైతన్య జొన్నలగడ్డ, మహేష్ బాలరాజ్, ప్రదీప్ కబ్రా, చిట్టి.



# పెక్యులర్ లవ్‌స్టోరీ 'సుందరకాండ'

హీరో నారా రోహిత్ ల్యాండ్ మార్క్ 20వ మూవీ 'సుందరకాండ' డెబ్యుటెంట్ వెంకటేష్ నిమ్మల పూడి దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ పిక్చర్స్ ప్యాలెస్ బ్యానర్‌పై సంతోష్ చిన్న పొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మిస్తున్నారు. టీజర్‌ని లాంచ్ మేకర్స్ ప్రమోషన్స్ ప్రారంభించారు. నారా రోహిత్ ఇందులో సిద్ధార్థ్ అనే సింగిల్ మ్యాన్ పాత్రలో కనిపించారు. తను మ్యారెజ్ ఏజ్ దాటినప్పటికీ, ఐదు క్వాలిటీస్ కలిగి ఉన్న పార్ట్నర్ కోసం సెర్చ్ చేయడం, తన మ్యాచస్ కోసం పేరెంట్స్ కూడా విసిగిపోవడం టీజర్‌లో హిలేరియస్‌గా అనిపించింది. క్యారెక్టరైజేషన్, కామిక్ టైమింగ్‌తో హ్యూమర్ అందించే నారా రోహిత్‌కి ఈ క్యారెక్టర్ ట్రైలర్ మేడ్‌గా కనిపిస్తుంది. అతని జోడిగా వృతివాఘని ఆకట్టుకుంది. శ్రీదేవి విజయ్ కుమార్ కమ్ బ్యాక్ ఇస్తున్నారు. నరేష్ విజయ్ కృష్ణ రోహిత్ తండ్రి పాత్రలో ఆకట్టుకున్నారు. వాసుకి ఆనంద్ మరో కీలక పాత్రలో కనిపించారు. టీజర్‌లో చూపినట్లుగా, ఈ కథ ప్రతి వ్యక్తికి రిలేట్‌గా చేసుకునేలా వుంది. వెంకటేష్ నిమ్మలపూడి ఫన్ ఫుల్ ఎంటర్‌టైనర్‌గా దీన్ని రూపొందించారని టీజర్ ప్రామిస్ చేస్తోంది. ప్రదీప్ ఎమ్ వర్మ సినిమాటోగ్రఫీ వైబ్రెంట్‌గా వుంది. లియోన్ జెమ్స్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ హ్యూమర్‌ని ఎలివేట్ చేస్తోంది. ఈ చిత్రానికి రోహన్ ఎడిటర్ కాగా, రాజేష్ పెంటకోట ఆర్ట్ డైరెక్టర్. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో నారారోహిత్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. వెంకీ నాతో ఐదేళ్లుగా జర్నీ చేస్తున్నాడు. ఇదొక సెక్యూలర్‌లవ్‌స్టోరీ. కమ్ బ్యాక్ మూవీగా ఈ స్క్రిప్ట్‌నే లాక్ చేశాం. ఈ సినిమా జర్నీ చాలా స్పెషల్.వెంకీ బ్రిలియంట్ కథ రాశారు. ఈ స్టేజ్ మీద వున్న అందరినీ కథే తీసుకొచ్చింది. టీజర్ మీ అందరికీ నచ్చిందే అనుకుంటున్నాను. లియాన్ జేమ్స్ మంచి ఆల్బంఇచ్చాడు. మంచి పాటలు కుదిరాయి. ముమ్ముందు సినిమా నుంచి మరింత కంటెంట్ రాబోతోంది. థాంక్‌యూ ఆల్ అన్నారు. డాక్టర్ నరేష్ వికే మాట్లాడతుతూ, 'సుందరకాండ' లాంటి లవ్‌స్టోరీ తెలుగులో చూడలేదు. నాకు తెలిసి ఇండియన్ స్కీన్ మీద ఇప్పటివరకు రాలేదు. ఇలాంటి లవ్‌లవ్ స్టోరీ ఎవరూ ఊహించలేదు. ఈ టీజర్ నాలుసార్లు చూడాలనిపిస్తుంది. చాలా ప్లజెంట్‌గా వుంది. ఇది థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్. ఈ సినిమాకి పనిచేసిన అందరికీ పేరు పేరున థాంక్స్.యాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ, అందరినీ మళ్లీ కలవడం ఆనందంగా వుంది. నాకోసం ఇంత మంచి క్యారెక్టర్ డిజైన్ చేసిన డైరెక్టర్ వెంకీకి థాంక్. మా నిర్మాతలక థాంక్స్. ఇది చాలా కలర్‌ఫుల్ ఫ్యామిలీ ఫిల్మ్. చాలా హ్యాపీగా ఎంజాయ్ చేస్తూ చూసే సినిమా ఇది ఈ సినిమాలో పని చేసిన అందరికీ థాంక్స్ అన్నారు. నిర్మాత సంతోష్ చిన్న పొల్ల మాట్లాడుతూ, అందరికీ థాంక్ యూ రోహిత్ అన్న థాంక్‌యూ ఆయన ముందుండి నడిపించారు. వెంకీపెద్ద డైరెక్టర్ అవుతారు. అందరికీ పేరుపేరున థాంక్‌యూ అన్నారు.



# సెప్టెంబర్ 7న 'జనక అయితే గనక'

దిల్‌రాజు ప్రొడక్షన్స్ పతాకంపై రూపొందుతోన్న సినిమా జనక అయితే గనక. శిరీష్ సమర్పణలో హర్షిత్ రెడ్డి, హన్షిత రెడ్డి నిర్మించారు. వెర్సటైల్ యాక్టర్ సుహాస్ హీరోగా నటించారు. సందీప్ రెడ్డి బండ్ల డైరెక్ట్ చేశారు. సెప్టెంబర్ 7న ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. సంగీర్తన హీరోయిన్‌గా నటించారు. ఈ సినిమా ఫైనల్ వెర్షన్‌ని చూసిన సుహాస్, యుఎస్‌ఎ హక్కులను సొంతం చేసుకున్నారు. సుహాస్ మాట్లాడుతూ, ఫైనల్ వెర్షన్ చూశాను. చాలా బాగా నచ్చింది. వెంటనే యుఎస్‌ఎ హక్కులను తీసుకున్నాను. పక్కా ఎంటర్‌టైనింగ్ సినిమా అవుతుంది. ప్రతి దానికీ లెక్కలు చెప్పే మిడిల్ క్లాస్ అబ్బాయిగా ఈ సినిమాలో కనిపిస్తాను. తప్పకుండా ప్రేక్షకులు పడీ పడీ నవ్వుకుంటారు. మా డైరెక్టర్ చాలా మంది సినిమా చేశారు. దిల్‌రాజు సపోర్ట్‌చేసిన తీరుమర్చిపోలేం అన్నారు. నటీనటులు: సుహాస్, సంగీర్తన, రాజేంద్ర ప్రసాద్, గోపరాజు రమణ తదితరులు. సాంకేతిక బృందం: బ్యానర్: దిల్‌రాజు ప్రొడక్షన్స్, సమర్పణ: శిరీష్, నిర్మాతలు: హర్షిత్ రెడ్డి, హన్షితా రెడ్డి, రచన- దర్శకత్వం: సందీప్ బండ్ల, సంగీతం: విజయ్ బుల్గానిన్, డిఒపి: సాయి శ్రీరామ్, ఎడిటర్, కోదాటి పవన్ కల్యాణ్, ప్రొడక్షన్ డిజైనర్: అరసవిల్లి రామ్‌కుమార్, కాస్ట్యూమ్ డిజైనర్: భరత్ గాంధీ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: అకుల్.



# 'ఈమె సుబ్బమ్మ ఇదియే ఈమె కథ' షురూ..

ఎంఎం ఆర్ ఆర్ట్ క్రియేషన్స్ ప్రొడక్షన్ పతాకంపై కిరణ్ దర్శకత్వంలో ప్రొడ్యూసర్ మంద మల్లికార్జున రెడ్డి నిర్మిస్తున్న చిత్రం 'ఈమె సుబ్బమ్మ ఇదియే ఈమె కథ' సినిమా హైదరాబాద్ రామానాయకుడు స్టూడియోలో పూజా కార్యక్రమాలతో వైభవంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కిరణ్ ఎఎన్‌కె, ప్రొడ్యూసర్ మంద మల్లికార్జున రెడినడ, హీరో శ్యామ్ షెల్వన్, హీరోయిన్స్ హాన్విక, రితిక, గ్రీష్మ, హీరోయిన్ ఎస్తేర్, జి.ఎల్.ఫనీకాంత్, తదితరులు పాల్గొన్నారు. డివొపి గాజుల శివ, మ్యూజిక్ డైరెక్టర్ చరణ్ అర్జున్, భాస్కర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ మోహన్ కృష్ణ, లిరికల్ రైటర్ రాము కుంభగిరి కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిఎల్ ఫణి కాంత్ కెమెరా స్విచ్ ఆన్ చేయగా, ప్రొడ్యూసర్ మంద మల్లికార్జున రెడ్డి క్లాప్ కొట్టారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కిరణ్ మాట్లాడుతూ, నేను కొత్త వాడినైనా మా నిర్మాత మల్లికార్జున్ రెడ్డి ఈ కథను నమ్మి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నందుకు ఆయనకు నా ప్రత్యేక కృతజ్ఞతలు



తెలియచేస్తున్నాను. ఈచిత్రం లవ్ స్టోరీతో పాటు మంచి మెసేజ్ కూడా ఉంటుంది. ఈ చిత్రం డెఫినెట్‌గా యూత్‌తో పాటు టోటల్ కుటుంబ సమేతంగా చూసే విధంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నాము అన్నారు. చిత్ర నిర్మాత మంద మల్లికార్జున్‌రెడ్డి మాట్లాడుతూ, ఈ చిత్రం కథ విన్న వెంటనే చాలా ఎక్సైటింగ్‌గా అనిపించింది. సెప్టెంబర్ ఫస్ట్ నుంచి రెగ్యులర్ షూటింగ్ హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ప్రారంభించనున్నామన్నారు.

# '35-చిన్న కథ కాదు' చిత్రం 6న విడుదల

35 - చిన్న కథకాదు చిత్రం అనేది నివేదాథామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ ప్రధాన పాత్రల్లో నటించిన కొత్త-యుగం క్లీన్ ఫ్యామిలీ డ్రామా. నందకిషోర్ ఈమని రచన, దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి సురేష్ ప్రొడక్షన్స్, ఎస్ ఒరిజినల్స్ వాల్టేయిర్ ప్రొడక్షన్స్ పతాకాలపై నిర్మించారు. టీజర్,పాటలు,ఇతర ప్రోమోలకు అద్భుతమైన రెస్పాన్స్ రావడంతో సినిమా ప్రచార కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. మేకర్స్ కొత్త రిలీజ్ డేట్‌తో వచ్చారు. 35-చిన్న కథ కాదు సెప్టెంబర్ 6న రెండు వారాల్లోపు సినిమాల్లోకి ఈ సినిమా తెలుగు,



తమిళం,మలయాళభాషల్లో ఒకేసారి విడుదల కానుంది. మేకర్స్ ప్రమోషన్ కార్యక్రమాలను ముమ్మరం చేయనున్నారు. ఈ సినిమాని ఎంపిక చేసిన కొద్ది మందికి ప్రదర్శించగా పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. ఇది ప్రేక్షకులకు మంచి అనుభూతిని పంచుతుంది. విడుదలతేదీ పోస్టర్‌లలో ప్రధాన తారాగణం యొక్క సంతోషకరమైన భావాన్ని వెలిబుచ్చారు. గ్రామీణ నేపథ్యంలో సెట్ చేయ బడిన, 35-చిన్న కథ కాదు హాస్యం, భావోద్వేగ లోతు యొక్క సమ్మేళనంతో సాపేక్షమైన కథ నాన్ని అల్లింది, అర్థవంతమైన సందేశాన్ని అందిస్తుంది. నికేత్ బొమ్మి కెమెరా కాగా, వివేక్ సాగర్ సంగీతాన్ని అందించారు. ప్రొడక్షన్‌డిజైన్: లతా నాయుడు, ఎడిటింగ్, టీసీ ప్రసన్న. తారాగణం: నివేదా థామస్, ప్రియ దర్శి, విశ్వదేవ్, గౌతమి.

# 13న 'కళింగ'

కిరోసిన్ సినిమాతో మంచి పేరు తెచ్చుకున్న ధృవవాయు.. ఇప్పుడు కళింగఅంటూ కొత్త కాన్సెప్ట్ తో హీరోగా, దర్శకుడిగా తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు వస్తున్నారు. బిగ్ హిట్ ప్రొడక్షన్స్ పతాకంపై దీప్తి కొండవీటి, పృథ్వీ యాదవ్ నిర్మిస్తున్న ఈ సినిమా మీద ఇప్పటికే మంచి హైప్ ఏర్పడింది. టీజర్, పోస్టర్‌లు, గ్లింప్స్, సాంగ్స్ అన్నీ కూడా అందరినీ ఆకట్టు కున్నాయి. తాజాగా ఈ మూవీని సెప్టెంబర్ 13న విడుదల చేయబోతున్నామంటూ ప్రకటిస్తూ ఓ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో.. 'హీరో, దర్శకుడు ధృవ వాయు మాట్లాడుతూ, టీజర్, పోస్టర్ వీటితోనే కళింగ మీద హైప్ పెరిగింది. ఆల్రెడీ అన్ని చోట్లా బిజినెస్ అయింది. కంటెంట్ అందరికీ నచ్చడంతో అన్నిచోట్లా డీల్స్ అయిపోయాయి. ఇది కచ్చితంగా రెగ్యులర్ మూవీలా మాత్రం ఉండదు. అన్ని రకాల అంశాలు



ఇందులో ఉంటాయి. ఎమోషన్స్, లవ్, కామెడీ, హారర్, థ్రిల్లర్ ఇలా అన్నీ కావాలని పెట్టలేదు. టీజర్, సాంగ్స్ చూడని వాళ్లంతా టీ-సిరీస్ యూట్యూబ్ చానెల్‌లోచూడండి. కంటెంట్, స్క్రీన్ ప్లే చాలా టైట్‌గా ఉంటుంది. ఇంత వరకు ఇలాంటి కాన్సెప్ట్‌తో తెలుగులో అయితే రాలేదు. కచ్చితంగా ఈ సినిమాను థియేటర్లో చూసి ఆదరించండి. మా సినిమా సెప్టెంబర్ 13న రాబోతోంది అని అన్నారు. కెమెరామెన్ అక్షయ్ మాట్లాడుతూ, కళింగ సినిమా కోసం టీం అంతా చాలా కష్టపడింది. చాలా వరకు ఫారెస్ట్ ఏరియాల్లోనే షూట్ చేశాం. వర్షం, ఎండ అంటూ ఇలా చాలా కష్టపడాల్సి వచ్చింది. సినిమా మాత్రం అద్భుతంగా వచ్చింది. ఏ ఒక్కర్నీ నిరాశపర్చని మాత్రం గ్యారెంటీ ఇస్తాను' అని అన్నారు. నిర్మాత దీప్తి కొండవీటి మాట్లాడుతూ, కళింగ గురించి అక్షయ్ సగం చెప్పాడు. వంశీ మిగతా సగం చెబుతాడు. సెప్టెంబర్ 13న మా చిత్రం రాబోతోంది. సినిమాను చూసిన తరువాత ఓ మంచి ఫీలింగ్‌తో బయటకు వెళ్తారు. కళింగ అనేది ధృవ వాయుఐడియా. మేం ఆయనకు సపోర్ట్ చేశామంతే అని అన్నారు. 'హీరోయిన్ ప్రజ్ఞా నయన్ మాట్లాడుతూ, కళింగ సినిమా అద్భుతంగా వచ్చింది. చాలా వరకు అవుట్ డోర్‌లో, ఫారెస్ట్ తీశాం. ఈ చిత్రానికి మొదటి హీరో కెమెరామెన్ అక్షయ్. ఆయన ఈ మూవీని అద్భుతంగా క్యాప్చర్ చేశారు. ధృవవాయు ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా సినిమాను తీశారు. సెప్టెంబర్ 13న మా చిత్రం రాబోతోంది. అందరూ చూడండి'అని అన్నారు.




# 'సారంగపాణి జాతకం' టైటిల్ ఖరారు

శ్రీదేవి మూవీస్ అధినేత శివలెంక కృష్ణప్రసాద్, దర్శకుడు మోహన కృష్ణ ఇంద్రగంటి కాంబినేషన్‌లో ఇదివరకే 'జెంటిల్‌మన్', 'సమ్మోహనం' లాంటి చక్కటి విజయవంతమైన సినిమాలు వచ్చాయి. తాజాగా వాళ్లిద్దరి కలయికలో ప్రియదర్శి కథానాయకుడిగా మరో చిత్రం తెరకెక్కనుంది. ఈ సినిమాకు 'సారంగపాణి జాతకం' అనే టైటిల్ ఖరారు చేయగా, ఈ రోజు టైటిల్‌తోపాటు ఫస్ట్‌లుక్‌ని విడుదల చేశారు. చిత్రనిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ మాట్లాడుతూ,'మనిషి భవిషత్తు అతని చేతిరేఖల్లో ఉంటుందా? లేదా అతను చేసేచేతల్లో ఉంటుందా? అనే ప్రశ్నకు జవాబు ఇచ్చే ఓ పరిపూర్ణ హాస్యరస చిత్రం 'సారంగపాణి జాతకం' ప్రారంభం నుంచి ముగింపు వరకు నవ్వించే ఓ పూర్తిస్థాయి జంధ్యాల తరహా వినోదాత్మక సినిమా ఇది. మోహనకృష్ణ ఇంద్రగంటి ఈ కథ చెప్పగానే చాలా నచ్చేసింది. ఆయనతో మా సంస్థలో మూడో చిత్రమిది. ప్రియదర్శి, 'వెన్నెల' కిషోర్, వైవా హర్ష, నరేష్ విజయకృష్ణ, తనికెళ్లభరణి, శ్రీనివాస్ అవసరాల వంటి హేమాహేమీలు ఈ కథలో భాగం అయ్యారు. హీరోయిన్ రూపకొడువాయూర్, వడ్లమాని శ్రీనివాస్, రూపాలక్ష్మి, కల్పలతలు కూడా మంచి పాత్రలు చేశారు. ఈ సినిమా సాంకేతికంగా ఉన్నతస్థాయిలో ఉంటుంది. ఇందులో నాలుగు పాటలు ఉన్నాయి. వివేక్‌సాగర్ అద్భుతమైన బాణీలు అందించారు. సంగీతానికి మంచి ప్రాముఖ్యత ఉంది. మా సంస్థంల్లో 15వ చిత్రమిది. 'జెంటిల్‌మన్', 'సమ్మోహనం', 'యశోద'- హ్యాట్రిక్ విజయాల తర్వాత ఈ సినిమాతో ప్రేక్షకులకి మంచి సినిమా అందివ్వబోతున్నాం. 90 శాతం చిత్రీకరణ పూర్తి అయ్యింది. హైదరాబాద్, రామోజీ ఫిల్మ్ సిటీ, విశాఖలో ఇప్పటి వరకు నాలుగు షెడ్యూల్ పూర్తి చేశాం. నేటి నుండి సెప్టెంబరు 5 వరకు రెండు పాటలు, మిగతా సన్నివేశాలు చిత్రీకరణతో సినిమాని పూర్తి చేస్తున్నాం' అని అన్నారు. సారంగపాణి జాతకం ఫస్ట్‌లుక్ విడుదల చేసిన సందర్భంగా దర్శకుడు మోహన్‌కృష్ణ ఇంద్రగంటి మాట్లాడుతూ, 'నమ్మకం మనిషికి బలాన్ని ఇస్తుంది. కానీ మూఢనమ్మకం బుద్ధిమంతుడిని కూడా బలహీనుడిని చేసి నవ్వుల పాలు చేస్తుంది. అలా నవ్వుల పాలైన ఓ మధ్యతరగతి మంచి అబ్బాయి కథే 'సాంగరపాణి జాతకం' తన నమ్మకం, తను ఇష్టపడిన అమ్మాయి ప్రేమ మధ్య కొట్టుమిట్టాడి రెండింటికి చెడ్డ రేవడయిపోయాడా? లేదా బయట పడ్డాడా? అనే కథాంశాన్ని ఉత్కంఠభరితంగా కడుపుబ్బా నవ్వించే హాస్యంతో చెప్పాం. హీరో పాత్రలో భావోద్వేగాలను, వినోదాన్ని ప్రియదర్శి తనదైనశైలిలో అద్భుతంగా పండించగా.. అచ్చ తెలుగు అమ్మాయి రూప కడువయూర్ తన అభినయంతో కట్టిపడేస్తుంది. సకుటుంబ సమేతంగా హాయిగా చూడగలిగితే ఒక హాస్య సంబంధం ఈ సినిమా. ఉన్నత సాంకేతిక ప్రమాణాలు అందించే శ్రీదేవి మూవీస్ సంస్థఈసినిమా నిర్మాణంలోనూ ఎక్కడారాజీపడలేదు. పీజీ విందా ఛాయా గ్రహణం, వివేక్ సాగర్, సంగీతం, మార్తాండ్ కె వెంకటేష్ కూర్పు, రవీందర్ కళా దర్శకత్వం ప్రేక్షకులు అందరినీ ఆకట్టుకుంటాయి. అని చెప్పారు. తారాగణం: ప్రియదర్శి, రూపకొడువాయూర్, నరేష్ విజయకృష్ణ, తనికెకెళ్ల భరణి, శ్రీనివాస్ అవసరాలు, 'వెన్నె' కిషోర్, వైవా, హర్ష.



# విడుదలకు రెడీ 'ఉరుకు పటేల'..

హుషారు వంటి వైవిధ్యమైన చిత్రంతో ప్రేక్షకులను మెప్పించిన యంగ్ అండ్ టాలెంటెడ్ యాక్టర్ తేజస్ కంచెర్ల. తేజస్ చేస్తోన్న తాజా చిత్రం 'ఉరుకు పటేల'. 'గెట్ ఉరికి ఫైడ్' సినిమా ట్యాగ్ లైన్. లీడ్ ఎడ్జ్ పిక్చర్స్ బ్యానర్‌పై వివేక్ రెడ్డి దర్శకత్వంలో కంచర్ల బాల భాను ఈ సినిమాను నిర్మించారు. సెప్టెంబర్ 7న ఈ సినిమాను విడుదల చేస్తున్నారు. సన్నీ కూరపాటి సినిమాటోగ్రఫీ అందించిన ఈసినిమాకు ప్రవీణ్ లక్కరాజు సంగీతాన్ని సమకూర్చారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన టీజర్, 'పట్నం పిల్లా..', "ఒరి మాయలోడా' సాంగ్‌లకు ప్రేక్షకుల నుంచి సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలో ఈ చిత్రం నుంచి మేకర్స్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ట్రైలర్‌ను గమనిస్తే.. హీరోకి పెళ్లి వయసు వచ్చినా పెళ్లి కావటం లేదని బాధ ఎక్కువ అవుతుంటుంది. అందుకు కారణం.. తనేమీ చదువుకోడు.. కానీ బాగా చదువుకున్న పిల్లనే పెళ్లి చేసుకోవాలనుకుంటాడు. అతని ఆశలకు తగ్గట్టే మన అందమైన హీరో యిన్ అతన్ని ప్రేమిస్తుంది. చాలా మంది చదువుకున్న అమ్మాయిలకు నచ్చని హీరోని హీరోయిన్ మాత్రం ఎందుకు ప్రేమించిందా! అనేది చాలా మందిలో ఉండే ప్రశ్న. కానీ..కథలో అసలు ట్విస్ట్ అదే. మన హీరోయిన్‌లో మరో కోణం బయటకు వస్తుంది. దెబ్బకు హీరో భయపడతాడు. ఏం చేయాలో తెలియక పారిపోవాలనుకుంటాడు. ఇంతకీ హీరోయిన్ ఏం చేసింది.. ఆమెను చూసి హీరో ఎందుకు భయపడ్డాడు.. చివరకు ఏమైందనేది తెలుసుకోవాలంటే సెప్టెంబర్ 7న రిలీజ్ కాబోతోన్న సినిమాను చూడాల్సిందేనంటున్నారు దర్శక నిర్మాతలు.



# ఒక డ్యాన్స్ చేద్దామా?



మనసుకు నచ్చినదైనా, కాస్త హుషారెక్కించే పాటైనా చెవుల్లో పడితే చాలు..సంగీతానికి తగ్గట్టుగా కాలు ఆడిస్తుంటాం. ఇక వేడుకల్లో అయిన వాళ్లంతా ఓ చోట చేరితే అందరితో కలిసి శరీరాన్ని కదిలించడమూ మామూలే. ఇక నుంచి ఇంట్లోనూ ఆ సరదాని ప్రయత్నించేయండి. ఎందుకంటే.. ఇంటి పనులు చేస్తున్నాం. ఇక ప్రత్యేకంగా వ్యాయామమెందుకు.. చాలామంది మహిళల అభిప్రాయమిదే! ఇక కొందరు తోడు లేరనో, నలుగురి ముందూ జిమ్‌ల్లో కుస్తీ పడటం ఇష్టంలేకో ఎక్సర్‌సైజ్‌లకు దూరమవుతున్నారు. దీంతో కనీస శారీరక శ్రమ లేక శరీరం, మనసు రెండూ అనారోగ్యాలపాలవుతున్నాయి. ఈ రెంటినీ ఉత్తేజపరిచే సాధనం డ్యాన్స్, అందుకే రోజూ నచ్చిన పాట పెట్టుకుని చిందేయండి. అయ్యో.. మాకు అసలు డ్యాన్సే రాదే' అంటారా? ఇదేమైనా వేదికపై ఇచ్చే ప్రదర్శనా? రాదు అని చింతించడానికి సరదాగా అలా అలా శరీరాన్ని ఊగిస్తూ అలా అలా కదిల్చినా చాలట. పైగా ఇది ఫుల్ బాడీ వర్కవుట్. పిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు ఎవరికైనా అనువైనదే! చదువు, పని ఒత్తిడికితోడు నెలసరి సమయంలో హార్మోనుల్లో మార్పు మనల్ని ఎంత ఉక్కిరిబిక్కిరి చేస్తాయి? పిల్లలు పుట్టాక ప్రతిదీ మర్చిపోవడం, చిన్న చిన్న విషయాలూ త్వరగా గుర్తుకు రాకపోవడం వంటి సమస్యలు సరేసరి. వీటికీ కాలు కదపడానికి మించిన పరిష్కారం లేదట. డ్యాన్స్‌లో శరీరం మానరతమే కదులుతుంది అనుకునేరు. శరీరాన్ని సమన్వయం చేసుకుంటూనే లయకు తగ్గట్టుగా ఆడటానికి ప్రయత్నిస్తాం కదా.. అది మెదడుకీ వ్యాయామంలా పని చేస్తుందట మ్యూజిక్‌ని గమనించుకోవడం మారుతున్నదానికి తగ్గట్టుగా స్టెప్పులు మార్చడం, కొత్తవాటిని ప్రయత్నించడం అన్నీమళ్లీ టాస్కింగ్ కిందకి వస్తాయట. ఆ ప్రభావం మెదడులోని నరాలపై సానుకూల ప్రభావం చూపుతాయట. కాబట్టి, చిన్న చిన్న మరచిపోవడంలాంటివి తగ్గడమే కాదు. భవిష్యత్తులో కండరాలు పట్టేయడం, మతిమరుపుతోపాటు అల్జీమర్స్‌నీ దూరంగా ఉంచుతాయట. ఎన్నిలాభాలో కదా.. అందుకే రోజుకో డ్యాన్స్ చేద్దామా మరి? □

# ఆన్‌లైన్ సేల్స్‌తో లక్షల ఆదాయం!



యాపిల్స్.. ఇవి మనకు చాలా ఖరీదైన పండ్లు.కానీ స్వర్గధామమైన హిమాచల్‌ప్రదేశ్‌లో ఇవి సాధారణ ధరకే లభిస్తాయి. అక్కడ్నుంచి మర్కెట్లోకి చేరి.. ఎంతో మంది దళారుల చేతులు మారేసరికి.. వాటి రేటు తడిసి మోపెడవుతుంది. పోనీ అవి అయినా తాజాగా దొరుకుతాయా? అంటే సంవత్సరం క్రితం పండించి కోల్డ్ స్టోరేజ్ చేసిన పండ్లవి. ఎంతో కష్టపడి తన తల్లిదండ్రులు పండించిన యాపిల్స్‌కు ఇలాగే దిట్టుబాటు ధర లభించకపోవడం అపరాజితా భన్సాల్‌ను కలచివేసింది. అందుకే తమ తోటలో పండించిన పండ్లను నేరుగా కస్టమర్ల గడప వద్దకే పంపించేలా ఓ ఆన్‌లైన్ సేల్స్ సంస్థను స్థాపించిందామె. నెలనెలా వందల కిలోల యాపిల్‌ని అమ్ముతూ, లక్షల ఆదాయం గడిస్తోన్న ఆమె.. తనతండ్రికి వ్యవసాయంలో మూడింతల లాభాలు రావడంలో కీలక పాత్ర పోషిస్తోంది.

**అపరాజితది** హిమాచల్‌ప్రదేశ్‌లోని మండి. ఆమెది వ్యవసాయాధారిత కుటుంబం. ఆమె తల్లిదండ్రులు యాపిల్స్ ఎక్కువగా పండిస్తుంటారు. అయితే చిన్నతనం నుంచి చదువు పైనే ఎక్కువ దృష్టి పెట్టిన ఆమె ఒకానొక సమయంలో తన సొంతూనరు వదిలి నగరానికే వెళ్లి స్థిరపడాలనుకుంది. ఈ పల్లెటూళ్లో కెరీర్‌లో ఎదగడానికి ఎంలాంటి అవకాశాలు ఉండవు. అందుకే ఎప్పటికైనా నగరానికే వెళ్లి స్థిరపడాలనుకున్నా. మనది వ్యవసాయాధారిత దేశమే అయినా.. ఈ వృత్తికి అంత విలువ కూడా లేదనిపించేది. కానీ నగరానికి వెళ్లాక మనసు మార్చుకున్నా. అంటోంది అపరాజిత.

**ధర తెలిసి అవాక్కయ్యా! ...** స్కూలింగ్ పూర్తయ్యాక పై చదువుల కోసం బెంగళూరు వెళ్లిన ఆమెకు.. 2017ఓ కార్పొరేట్ సంస్థలో ఉద్యోమొచ్చింది. మంచి జీతం, ఉన్నత హోదా.. ఇంతకంటే కావాల్సిందేముంది? అనుకుందామె. అయితే ఓసారి తన ఫ్రెండ్స్‌తో కలిసి అక్కడి వ్యాపారుల్ని అడిగి తెలుసుకుందామె. నెలల క్రితం పండించిన యాపిల్స్‌ని కోల్డ్ స్టోరేజ్ యూనిట్లలో భద్రపరిచి రవాణా చేయడం, సంవత్సరం పొడవునా వీటిని అమ్మడం గురించి తెలుసుకొని షాకయ్యా. మా ఊళ్లో పండే తాజా యాపిల్స్‌లో పోల్చితే వీటి ధర దాదాపు మూడింతలు ఎక్కువ. అంత కష్టపడిన మా పేరెంట్స్ కంటే దళారులకే ఎక్కువ ధర లభించడం నన్ను ఆలోచనలో పడేసింది. దీనికి ఎలాగైనా ఏదో ఒక పరిష్కారం కనుక్కోవలనిపించింది. ఇదే 2021లో 'ఫల్ ఫూల్' పేరుతో ఓ సంస్థను ప్రారంభించేదుకు దోహదం చేసింది. అంటోంది అపరాజిత.

**ఆన్‌లైన్లో... యాపిల్ సేల్స్!..** . తమ తోటలో పండించిన యాపిల్స్‌ని నేరుగా కస్టమర్ల గడప వద్దకు చేర్చే ఆన్‌లైన్ వేదిక ఇది. తొలి ప్రయత్నంగా 'హిమ్2హోమ్' పేరుతో అపరాజిత ఆన్‌లైన్‌లో అమ్మిన యాపిల్స్ హాట్‌కేకుల్లా అమ్ముడుపోయాయి. ఆ తర్వాత కూడా ఇలాంటి సేల్స్‌ని ఆన్‌లైన్లో నిర్వహించిన ఆమెకు కస్టమర్ల నుంచి మంచి స్పందన వచ్చింది. ఇదే తనలో ఆత్మవిశ్వాసాన్ని పెంచిందంటోంది రైతు బిడ్డ.

చాలావరకు మార్కెట్లో కోల్డ్ స్టోరేజ్‌లలో నిల్వ ఉంచిన యాపిల్స్‌నే విక్రయిస్తుంటారు. ఇక మన దేశంలో దొరకని యాపిల్‌వెరైటీల్ని విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటారు. ఏడాది పొడవునా ఇవి తాజాగా ఉండేందుకు పలు రసాయనిక పద్ధతుల్నీ ఉపయోగిస్తుంటారు. ఇలాంటి యాపిల్స్ ఆరోగ్యానికి



అస్సలు మంచివి కావు. అంత ధర పెట్టి కొని ఆరోగ్యాన్ని పాడు చేసుకోవడం కంటే తాజా యాపిల్స్‌ని ఆన్‌లైన్‌లో విక్రయిస్తే.. అటు కస్టమర్లూ నష్టపోకుండా ఉంటారు. ఇటు ఇంత కష్టపడిన అమ్మానాన్నలకు గిట్టుబాటు ధర కూడా లభిస్తుంది కదా అనిపించింది. ఈ క్రమంలోనే ఆన్‌లైన్లో తొలుత ప్రయోగాత్మకంగా నిర్వహించిన సేల్స్‌కు మంచి స్పందన రావడంతో ఇక వెనుతిరిగి చూడలేదు.. అంటోంది అపరాజిత.

**తానే రైతై ....** తన తల్లిదండ్రులు పండించే యాపిల్స్‌ని విక్రయించే క్రమంలో అపరాజితకూ వ్యవసాయంపై మక్కువ పెరిగింది. అందుకే హైదరాబాద్‌లోని 'అరణ్య అగ్రికల్చరల్ ఆరల్టర్‌నేటివ్ష్' నుంచి పార్మాకల్చర్ అనే కోర్సు పూర్తి చేసిందామె. వివిధ రకాల మొక్కల్ని ఒకే చోట పెంచడం దీని ముఖ్యోద్దేశం. ఈ రోజుల్లో చాలామంది ఒక ఏడాదిలో ఒకే పంటను పండిస్తున్నారు. కానీ నేను వివిధ రకాల మొక్కల్ని ఒకే పొలంలో సాగు చేయాలనుకున్నా. దీని గురించి లోతుగా తెలుసుకోవడానికిఏ పార్మాకల్చర్ కోర్సు చదివా. చూడ్డానికి అడవి ఎలా ఉంటుందో.. పెర్మాకల్చర్ తోట కూడా అలాగే ఉంటుంది. ఇలా విభిన్న పంటల్ని ఒకే చోట పండించడం వల్ల మట్టి మరింత పోషకభరితంగా మారుతుంది. ఈ ఆలోచనతోనే మా పొలంలోనే కొంత భాగాన్ని తీసుకొని.. వివిధ రకాల పూల మొక్కలు, కాయగూరలు పెంచుతున్నా. వీటినీ ఆన్‌లైన్‌లో విక్రయించడంతో పాటు వీటి నుంచి ఉత్పత్తైన విత్తనాల్నీ అమ్మకానికి ఉంచా. ఇలా ఈ ఆన్‌లైన్ వేదికగా కస్టమర్లకు సహజసిద్ధమైన, ఆరోగ్యకరమైన.. యాపిల్స్ కాయగూరల్ని అందిస్తున్నానన్న సంతృప్తి నాకు దక్కుతోంది.. అంటోందీ యువ రైతు. □

# పనులు పూర్తవడం లేదా?



ఉద్యోగాల్లో కొన్ని సందర్భాలు డెడ్‌లైన్‌తో ఉంటాయి. మరో పక్క ఇంట్లో పనులూ ఓ పట్టాన తెమలవు. దీంతో తెలియని ఆందోళన.. దేనిపైనా దృష్టిపెట్టలేకుండా చేస్తుంది. అలాకాకూడదంటే.. మల్టీ టాస్కింగ్ చేయడంలో మహిళలు సమర్థులంటారు! కానీ ఆ అలవాటు అన్ని సమయాల్లోనూ మంచిదికాదు. ముఖ్యంగా పని ఒత్తిడి ఎక్కువగా ఉన్నప్పుడు దీని జోలికి పోవద్దు అంటారు. కెరియర్ నిపుణులు. దేనికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలో గుర్తించగలిగితే దానిమీదే శ్రద్ధపెట్టి త్వరగా పూర్తి చేయొచ్చు. ఇలా పనులన్నింటికీ ఓజాబితా రాసుకుంటే.. మనలో ఆందోళన తగ్గించడానికి ఈ స్పష్టత చాలు.

✦ పని పూర్తి చేయాలనే తొందరలో విరామం తీసుకోకుండా పనిచేస్తుంటారు కొందరు. దీనివల్ల అనుకున్న లక్ష్యం చేరకపోగా మరింత ఒత్తిడికి గురవుతుంటారు. ఇలాంటప్పుడు పనిని కాసేపైనా వాయిదా వేయడం మంచిదే. ఆ సమయంలో ఓ మంచి కాఫీ తాగండి. నచ్చన మరో అంశంపై దృష్టిపెట్టండి . లేదా ఓ చిన్న కునుకు తీయండి. ఇవన్నీ మీ కంగారుని తగ్గిస్తాయి. తిరిగి ఉత్సాహంగా పనులు మొదలు పెట్టే శక్తినిస్తాయి.

✦ ఒక్కోసారి ఒత్తిడితో కూడుకున్న పనులు రెండుమూడురోజులు కూడా కొనసాగొచ్చు. అలాంటప్పుడు రోజుకి కనీసం గంటైనా ఏదైనా వ్యాయామం చేయండి. అది ఆందోళనని ఎదుర్కొనే శక్తినిస్తుంది. మెదడుని చురుగ్గా మార్చగలిగే బాదం, వాల్‌నట్స్ వంటివి తినండి. మనసుని ప్రశాంతంగా ఉంచే కొన్ని గుమ్మడి గింజల్ని నోట్లో వేసుకోండి. ఇవన్నీ ఒత్తిడిని తట్టుకుంటూ పనిచేయగలిగే ఏకాగ్రతనీ పెంచుతాయి. □

# మోకాళ్ల నొప్పులా..



చూడచక్కని లిచీపండు రుచిగా ఉండటమేకాదు.. ఎన్నో పోషకాలనూ అందిస్తుంది. దీన్ని తరచూ తినడం వల్ల పొందే ప్రయోజనాలెన్నో..

◆ దీంట్లో విటమిన్-బి6, విటమిన్-సి, ఫోలేట్, పొటాషియం, మెగ్నీషియం, మాంగనీస్, కాపర్, ఐరన్, ఫాస్పరస్, ఫైబర్ ఉంటాయి. ◆ శరీరంలోని ఫ్రీరాడికల్స్ ప్రభావాన్ని తగ్గిస్తుంది. రొమ్ము క్యాన్సర్ బారినపడకుండా కాపాడుతుంది.
◆ రక్తంలో ఉండే చెడు కొలస్ట్రాల్ పరిమాణాన్ని తగ్గిస్తుంది. గుండెపోటుకు గురికాకుండా కాపాడుతుంది. ◆ రక్తంలో ఉండే చెడు కొలస్ట్రాల్ పరిమాణాన్ని తగ్గిస్తుంది. గుండెపోటుకు గురికాకుండా కాపాడుతుంది. ◆ జీర్ణరసాల ఉత్పత్తిని పెంచి.. జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది. జీర్ణప్రక్రియ సాఫీగా సాగేలా చేస్తుంది.
◆. మెగ్నీషియం, ఫాస్పరస్ ఎముక దృఢత్వానికి దోహదపడతాయి. వృద్ధాప్యంలో ఎముకలు పెళుసులా కాకుండా నియంత్రిస్తుంది. ◆. పిల్లల ఎదుగుదలకు దోహదపడుతుంది.
◆. మోకాళ్ల నొప్పులూ, కాళ్లు, కీళ్ల నొప్పుల బారినపడకుండా కాపాడుతుంది.
◆ పొటాషియం ఎక్కువగా ఉండటం వల్ల అధిక రక్తపోటును నియంత్రిస్తుంది.
◆ ఇనుము, కాపర్ రెండూ ఉండటం వల్ల ఎర్రరక్త కణాల వృద్ధికి తోడ్పడుతుంది. హిమోగ్లోబిన్‌ను పెంచి రక్తహీనత సమస్య లేకుండా చేస్తుంది. ◆ ముఖం, శరీరం మీద ముడతలు రాకుండా నివారిస్తుంది. వృద్ధాప్య ఛాయలను ఆలస్యం చేస్తుంది.
◆ పీచు పదార్థం ఎక్కువగా ఉండటం వల్ల మలబద్ధకాన్ని నివారిస్తుంది.
◆ వైరస్‌లను శరీరంలోకి ప్రవేశించకుండా చేస్తుంది. వాటి వృద్ధినీ అడ్డుకుంటుంది.
□

# సగ్గుబియ్యం మురుకులు



**కావలసినవి :** బియ్యప్పిండి కప్పు, సగ్గుబియ్యం పావుకప్పు,పెరుగు పావుకప్పు, మినప్పప్పు-రెండు టేబుల్‌స్పూన్లు, నువ్వులు చెంచా,కారం అరచెంచా, నూనె: వేయించేందుకు సరిపడా, ఉప్పు: తగి నంత,

**తయారీ విధానం :** పెరుగులో సగ్గుబియ్యం వేసి కనీసం మూడు గంటలసేపు నానబెట్టుకోవాల. తరువాత అందులో నూనె తప్ప మిగిలిన పదార్థాలన్నీ వేసి బాగా కలపాలి. అవసరం అయితే.. నీళ్ల చల్లుకుంటూ మురుకులు పిండిలా చేసుకోవాలి. చివరగా రెండు చెంచాల వేడినూనె కూడా వేసి ఓసారి కలపాలి. తరువాత ఈ మిశ్రమాన్ని మురుకుల గొట్టంలో తీసుకుని, కాగుతున్న నూనెలో జంతికల్లా వత్తుకుని ఎర్రగా వేయించుకుని తీసుకోవాలి. □

# ఆ భద్రత ఇచ్చారా?

ప్రేమించి అయితేనేం, పెద్దలు చూపించిన వాడైతేనేం.. జీవిత భాగస్వామి విషయంలో తుది నిర్ణయం మాత్రం చాలావరకూ అమ్మాయిల చేతుల్లోనే ఉంటోంది. కానీ చూడటానికి బాగుండీ, బాగా సంపాదిస్తేనే సరిపోదు కదా! కలిసి నడవడానికి మరికొనినన అంశాలు కావాలి. మరి వాటినీ గమనించు కున్నారా?



ప్రతి అమ్మాయికీ నాన్నే హీరో కదూ! ప్రతి విషయం లో మనకు అండగా నిలు స్తారు. ఆయన పక్కనుంచే తెలియని భరోసా ఉంటుంది. మరీ చేసుకునే వ్యక్తీ అలాంటి భద్రతా భావన కలిగించారా? స్నేహమో, కొన్నాళ్ల కలిసి పనిచేయడమో కాదు.. నచ్చకపోతే ఆపేయడానికి. ఏళ్లపాటు ఒకరి కొకరుగా కలిసి సాగాలి. అలాంటప్పుడు నమ్మకం, భరోసా తప్పనిసరి. అవి దొరికితేనే అది ముచ్చ టైన కాపురం అవుతుంది.


దాంపత్యం కూడా స్నేహం లాంటిదే! ఇక్కడ ఎవరూ ఎక్కువా కాదు, తక్కువ కాదు. కాబట్టి, గౌరవం ఉండాలి. భావోద్వేతాలకు విలువనివ్వాలి ఇబ్బంది తెలుసుకుని సాయం చేయాలి. మరి అతనిలో ఈ లక్షనాలు ఉన్నాయా అని తప్పక గమనించుకోవాలి. ఇప్పట్నుంచే నేను చెబుతాను నువ్వు వినాలి అన్నట్లుగా ప్రవరినతంచడం, ఫీలింగ్స్‌ని పట్టించుకోకపోవడం, మీ పనికి, ఇష్టాలకు విలువ లేనట్లుగా ఉండటం చేస్తే తరవాత సంగతేంటి? అందుకే మీ చెక్ లిస్ట్‌లో వీటికీ చోటివ్వండి. ఇక పెళ్లయ్యాక గడప దాటేది అమ్మాయిలే. అప్పటిదాకా ఉన్న కుటుంబాన్ని వీడి కొత్తవారితో జీవించాలి. అలాంటప్పుడు కొన్ని సర్దుబాట్లు తప్పనిసరి. అయితే అది ఇరువైపులా ఉండాలి కదా! ఎంత సేపూ మా వాళ్లకి నచ్చవు. మా ఇంట్లో ఇలా అంటూ ఒకవైపే మాట్లాడుతున్నా ఆలోచించుకోండి. పెళ్లన్నాక కొన్ని సర్దుకుపోవడాలు, అలవాట్లు మార్చుకోవడం లాంటివి తప్పనిసరి. అయితే అది బలవంతంగా కాదు, ఇష్టంగా .. మీకు నచ్చి చేయగలగాలి. అంతేకానీ మీ అస్తిత్వానేనన కోలోనపతున్నట్లుగా ఉండకూడదు.మీరు చెప్పిన ప్రతిమాటకీ 'జీ హుజూర్' అనక్కర్లేదు. కానీ ఆ మాటకు విలువనివ్వాలి. తప్పొప్పులు చెప్పగలగలి నమ్మకం అండగా ఉడటం, అర్థం చేసుకోవడం.. లాంటివీకనిపించాలి. అప్పుడే ఓకే చెప్పండి. □

# చర్మం కూడా అలసిపోతుందట !



కాసేపు పని చేస్తే చాలు. ఎక్కడ లేని అలసట వచ్చేస్తుంది. ఈ అలసట మిగతా శరీర భాగాలకే కాదు.. చర్మానికీ ఉంటుందంటున్నారు నిపుణులు. అవును.. మనం అంతగా పట్టించుకోం కానీ. మన చర్మం కూడా అలసిపోతుందట! అందుకు ఉదాహరణే అప్పుడప్పుడు ముఖం వాడిపోయినట్లు కనిపించడం. మరి, అలసిన చర్మం తిరిగి సాంత్వన పొంది తాజాగా మారాలంటే ఏం చేయాలి? చూద్దాంరండి..

**మృతకణాలు తొలగించాలి.....** చర్మం అలసిపోయినట్లు కనిపించడానికి సగం కారణం ముఖంపై ఏర్పడే మృతకణాలే. అందుకే వీటిని ఎప్పటికప్పుడు స్క్రబ్ చేస్తూ తొలగించుకుంటే చరనమం తాజాదనాన్ని సంతరించుకంఉటుంది. చర్మ ఛాయ కూడా మెరుగుపడుతుంది. కనీసం వారానికి ఒకసారైనా ముఖం, చర్మంపై పేరుకున్న మృతకణాల్ని తొలగించుకోవాల్సి ఉంటుంది. ఇందుకోసం.. ఒక టేబుల్ స్పూను ఓట్స్ పొడి, పావు టీస్పూను ఉప్పు తీసుకొని, దీనికి నీళ్లు లేదా ఆలివ్ ఆయిల్ జతచేసి మెతనతని పేస్ట్‌లా చేయండి. ఈ మిశ్రమంలో ముఖాన్ని మృదువుగా రుద్దుతూ ముఖంపై పేరుకున్న మురికి, దుమ్ము, మృతకణాల్ని తొలగించుకోవాలి.



**ఐస్ థెరపీ.....** అలసిన చర్మానికి సాంత్వన చేకూర్చడానికి ఐస్‌థెరపీ ఒక చక్కటి పరిష్కారం అంటూన్నరు నిపుణులు. ఈ క్రమంలో ఐస్ ముక్కల్ని తీసుకుని ముఖంపై మృదువుగా రుద్దండి తద్వారా చర్మానికి రక్తప్రసరణ మెరుగై ముఖం ప్రకాశవంతంగా మారుతుంది.

**నీళ్లు ఎక్కువగా..** నీళ్ల ఎక్కువగా తాగడం వల్లశరీరానికే కాదు.. చర్మ ఆరోగ్యానికీ మంచిది. శరీరంలో నీటిస్థాయిలు తగినంత ఉన్నప్పుడే చర్మం తాజాగా కనిపిస్తుంది. అందుకే రోజుకు కనీసం రెండు లీటర్ల నీళ్లు తాగడం. పండ్ల రసాలు, కొబ్బరి నీళ్లు వంటి ద్రవాహారం తీసుకోవడం తప్పనిసరి!

**ఉప్పు తగ్గించాలి...** మనం తీసుకునే ఆహారంలో ఉప్పు పరిమాణం పెరిగితే కళ్ల కింద క్యారీ బ్యాగులు, నల్లటి వలయాలు రావడం.. వంటి సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి నిపుణుల సలహా మేరకు ఉప్పును తగిన మోతాదులో తీసుకోవడం అటు ఆరోగ్యానికి, ఇటు అందానికీ మంచిది.

✸తగినంత నిద్ర లేకపోయినా చర్మం అలసిపోతుంది. అందుకే రోజుకు కనీసం ఎనిమిది గంటలైనా నిద్రకు కేటాయించడం మంచిదంటున్నారు నిపుణులు.

✸చర్మంలో తేమను నిలిపి ఉంచడంలో మాయిశ్చరౌజర్ పాత్ర కీలకం! కాబట్టి ఏ కాలమైనా, రాత్రుళ్లు మేకప్ తొలగించాక మాయిశ్చరైజర్ రాసుకోవడం మర్చిపోవద్దు.

✸. ఇంట్లో తయారు చేసుకునే సహజసిద్ధమైన ఫేస్‌ప్యాక్‌లతోనూ చర్మాన్ని తాజాగా, ప్రకాశవంతంగా మెరిపించుకోవచ్చు. ఈ క్రమంలో మీ చర్మతత్వాన్ని బట్టి ఏ ప్యాక్ వేసుకుంటే మంచిదో నిపుణుల్ని అడిగి తెలుసుకొని ప్రయత్నించచ్చు. □





# కన్నయ్య కనిపించాడు..

**అది మధురా నగరం.** మాధవుణ్ణి కళ్లారా చూడాలని పండ్లు అమ్ముకునే యువతి ఎదురుచూస్తోంది. కన్నయ్యకు ఏదైనా తినిపించాలని కలలు కంటూ వీధుల్లో వెతుకుతుండేది. ఎప్పట్లాగే పండ్లు.. పండ్లు అని అరుస్తోంటే దూరం నుంచి తాజావేనా? అని వినిపించి వెనుతిరిగింది. బాలగోపాలుడు నవ్వుతూ సైగ చేయగా పరవశంతో చెంతకు వెళ్లి ఒడిలో కూర్చోబెట్టుకుంది. బుట్టలోని పండ్లు తీసి, ఒక్కొక్కటీ ఒలిచి తినిపించింది. కన్నయ్య కనిపించాడు. పండ్లు అరగించాడు అనుకుని పరమానందం చెందింది. ఒక పండు అడిగితే అన్నీ పెట్టేశావు. నువ్వు చాలా మంచిదానివి అంటూ లేచి, చిన్ని కృష్ణుడు చిటికెలో మాయమయ్యాడు. అప్పటికే చీకట్లు కమ్ముకోవడంతో త్వరగా ఇంటికి వెళ్లాలని గంపను అలవోకగా తలకెత్తుకోబోతే.. అది కదల్లేదు. ఖాళీ బుట్ట ఇంత బరువేంటని చూస్తే.. దాన్నిండా వజ్రవైఢూర్యాలున్నాయి. కన్నయ్య తాను తిన్న పండ్లకు ఇలా మూల్యం చెల్లించాడా అనుకుని తెల్లబోయింది. కళ్లముందు ఇంకా చిన్న కృష్ణుడే కనిపిస్తున్నాడు. చిరునవ్వులు చిందిస్తున్నాడు. ఆమె గంపను తలకు ఎత్తుకుని, తన ఊరికి బయల్దేరింది. నల్లని యమునా నదిలో తెల్లని నురగలతో అలలు ఎగసిపడుతున్నాయి. ఆనాడు వసుదేవుడు కన్నయ్యను బుట్టలో మోసుకుని యమున దాటాడు. కన్నయ్య మహిమతో తన గంపలో నవరత్నాలు నిండాయి. తండ్రి లాంటి కన్నయ్య కనిపించాడు. ఈ రంగురాళ్లు నాకెందుకు అనుకుని వాటిని యమునలో గుమ్మరించి, ఆనందంగా నది దాటింది. □



ఆధ్యాత్మికం

# గ్రంథాలయాల ఏర్పాటుతో..



హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో 8వ తరగతి చదువుతోన్న ఆకర్షణ.. బంధువులు, మిత్రులు, తెలిసిన వారి వద్దకు వెళ్లి వారు చదివేసిన, వృథాగా ఉంచిన పుస్తకాలను సేకరిస్తుంటుంది. ఇప్పటి వరకూ మొత్తం 9, 836 పుస్తకాలతో 15 చోట్ల గ్రంథాలయాలను ఏర్పాటు చేసింది. పుస్తక పఠనం, సేకరణ, గ్రంథాలయాల ఏర్పాటు హాబీగా ఉన్న ఆకర్షణ విభిన్న రకాల సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటుంది. ఈమె ఆసక్తి, ఆలోచనను మెచ్చిన ప్రధాని నరేంద్రమోదీ ఆమె ఏర్పాటు చేయబోయే 25వ గ్రంథాలయాన్ని తానే ప్రారంభిస్తానని మాటిచ్చారు. అంతేకాదు, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించే 'ఎట్ హోం' రిసెప్షన్ కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా రాష్ట్రపతి కార్యాలయం నుంచి విద్యార్థి ఆకర్షణకు ఆహ్వానం రావడంతో అందులో పాల్గొన్నారు. ఇది చెప్పుకోదగ్గ విశేషం. □



## ఆసియా బాలికల సింగిల్స్ ఛాంపియన్ భారత్ షట్లర్ తన్వీ

**న్యూఢిల్లీ:** భారత్ టీనేజ్ షట్లర్ తన్వి పత్రి ఆసియా అండర్-15 బ్యాడ్మింటన్ బాలికల సింగిల్స్ ఛాంపియన్‌షిప్‌గా అవతరించింది. చైనాలోని చెంగ్డూ నగరంలో ఆసియా బాడ్మింటన్ బాలిక సింగల్స్ టోర్నీ చివరి రోజు ఆద్యాంతం నిలకడగా ఆడిన ఒడిశాకు చెందిన 13 ఏళ్ల తన్వీ వరుస గేముల్లో గెలిచింది. టాప్ సీడ్ హోదాలో బరిలోకి దిగిన తన్వి తుది పోరులో 22-20, 21-22తో రెండో సీడ్ వియత్నాంకు చెందిన ధిధు ముయోన్ ఎన్గు యెన్‌పై విజయం సాధించింది. టైటిల్ గెలిచిన క్రమంలో తన్వీ టోర్నీ మొత్తంలో తన ప్రత్యర్థులకు ఒక్క గేమ్ కూడా కోల్పోకపోవడం విశేషం. ఈ గెలుపుతో ఆసియా అండర్-15 బాలికల సింగిల్స్ విభాగంలో టైటిల్ సాధించిన మూడో భారత్ క్రీడాకారిణిగా తన్వి గుర్తింపు పొందింది. ఇక ఇదే టోర్నీలో బాలుర అండర్-17 సింగిల్స్ విభాగంలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన హైదరాబాద్‌కు చెందిన ప్లేయర్ జ్ఞాన దత్తు సెమీ ఫైనల్లో ఓడిపోయి కాంస్య పతకాన్ని సాధించాడు.

## సూపర్ ఓవర్‌లో నైట్ రైడర్స్ విజయం

**న్యూఢిల్లీ:** మహిళల కరేబియన్ ప్రీమియర్ లీగ్‌లో గయానా అమెజాన్ వారియర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ట్రిన్‌బాగో నైట్ రైడర్స్ సూపర్ ఓవర్‌లో విజయం సాధించింది. సోమవారం జరిగిన ఈ మ్యాచ్‌లో నిర్ణీత ఓవర్లు ముగిసే సరికి ఇరు జట్లు 128 పరుగులకు పరిమితం కాగా, మ్యాచ్ సూపర్ ఓవర్‌కు దారి తీసింది. సూపర్ ఓవర్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన నైట్ రైడర్స్ వికెట్ నష్టపోకుండా 19 పరుగులు చేయగా, ఛేదనలో చేతులెత్తేసిన అమెజాన్ వారియర్స్ 6 బంతుల్లో 2 వికెట్లు కోల్పోయి 5 పరుగులకు మాత్రమే పరిమితమైంది. ఫలితంగా నైట్ రైడర్స్ విజయబావుటా ఎగురవేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన నైట్ రైడర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 128 పరుగులు చేసింది. 129 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన వారియర్స్ ఆది నుండి నిదానంగా ఆడటంతో విజయం సాధించ లేకపోయింది.

# టీమిండియాలో బ్యాడ్‌లక్ ప్లేయర్లు

## తొలి వన్డేనే వీరికి చివరి మ్యాచ్

### ఒకే మ్యాచ్‌తో కెరీర్ ముగిసిన దిగ్గజ ఆటగాళ్లు



**న్యూఢిల్లీ:** భారత్ దేశం తరపున వన్ డే ఇంటర్నేషనల్ ఆడే అవకాశం పొందిన నలుగురు దిగ్గజ టీమిండియా క్రికెటర్లుకు అదే వారి చివరి మ్యాచ్ అయింది. కేవలం ఒక మ్యాచ్ ఆడిన తర్వాత వన్డే కెరీర్ ముగిసిన నలుగురు భారత్ క్రికెటర్లు ఉన్నారు. మళ్లీ వారిని గుర్చి సెలక్టర్లు పట్టించులో లేదు. అటువంటి వారిలో తెలుసుకుంటే జమ్మూ కశ్మీర్‌కు చెందిన 30 ఏళ్ల పర్వేజ్ రసూల్ ఆల్ రౌండర్ ప్లేయర్‌గా గుర్తింపు పొందాడు. పర్వేజ్ కుడిచేతి వాటం బ్యాట్స్‌మెన్ కాకుండా ఆఫ్ బ్రేక్ బౌలర్ కూడా కావడం విశేషం. 2014 ఇండియన్ ప్రీమియర్ లీగ్ వేలంలో పర్వేజ్‌ను సన్ రైజర్స్ హైదరాబాద్ 95 లక్షల రూపాయలకు కొనుగోలు చేసింది. ఐపిఎల్ ఆడే అవకాశం పొందిన కాశ్మీర్‌కు చెందిన తొలి క్రికెట్‌గా అతడు రికార్డుకెక్కాడు. 2014 జూన్ 15న మిర్పూర్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన భారత్ క్రికెట్ జట్టు కోసం తన వన్డే అంతర్జాతీయ (ఒడిఐ) అరంగేట్రం చేశాడు. అయితే అతని మొదటి ఒడిఐ మ్యాచే అతనికి చివరి మ్యాచ్ అని నిరూపితమైంది. ఈ మ్యాచ్‌లో పర్వేజ్ రసూల్‌కు బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. కానీ బౌలింగ్‌లో 2 వికెట్లు పడగొట్టాడు. ఇక పంకజ్ సింగ్ 2010 జూన్ 5న శ్రీలంకతో తన కెరీర్‌లో మొదటి వన్డే ఇంటర్నేషనల్ మ్యాచ్ ఆడాడు. అయితే ఆ మొదటిమ్యాచ్ అతని చివరిమ్యాచ్‌గా మిగిలిపోయింది.

ఉత్తరప్రదేశ్‌కు చెందిన పంకజ్ ఫాస్ట్ బౌలర్ కావడం విశేషం. శ్రీలంకపై పంకజ్ సింగ్ 42 బంతుల్లో 45 పరుగులు ఇచ్చాడు. కానీ ఒక్క వికెట్ కూడా తీయలేదు. అలాగే మహారాష్ట్రకు చెందిన ఫైజ్ ఫజల్ ఎడమ చేతివాటం కలిగిన బ్యాట్స్‌మెన్. గతంలో సెంట్రల్ జోన్, ఇండియా రెడ్, ఇండియా అండర్-19, రైల్వేస్, రాజ స్థాన్ రాయల్స్ తరపున ఆడాడు. 2015-16 దేవధర్ ట్రోఫీలో, ఫైజ్ ఫజల్ ఇండియా బితో జరిగిన ఫైనల్‌లో టీమిండియా ఏ తరపున 112 బంతుల్లో 100 పరుగులు చేశాడు. 2015-16 ఇరానీ కప్‌లో ముంబైకి వ్యతిరేకంగా 480 పరుగుల విజయవంతమైన పరుగులో రెస్ట్ ఆఫ్ ఇండియా తరపున ఫజల్ 127 పరుగులు చేశాడు. అతని 2018-19 దులీప్ ట్రోఫీకి ఇండియా బ్లూ జట్టుకు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఫాజల్ 2016లో జింబాబ్వేతో తన మొదటి ఒన్డే ఇంటన్నేషనల్ మ్యాచ్ ఆడాడు. ఇందులో అతను 61 బంతుల్లో 90.16 స్ట్రైక్ రేట్‌తో 55 పరుగులు చేశాడు. కానీ ఇది తన మొదటి ఒన్డే అంతర్జాతీయ మ్యాచ్ మాత్రమే కాకుండా చివరి మ్యాచ్ అని నిరూపితమైంది. కాగా బిఎస్ చంద్రశేఖర్ 16 ఏళ్ల కెరీర్‌లో 59 టెస్టు మ్యాచ్‌లు ఆడి 29.74 సగటుతో 242 వికెట్లు తీశాడు. తన మొత్తం టెస్టు, ఫస్ట్ క్లాస్ కెరీర్‌లో సాధించిన పరుగుల కంటే ఎక్కువ వికెట్లు తీసిన ప్రపంచంలోని ఏకైక క్రికెటర్ చంద్రశేఖర్. 1972లో పద్మశ్రీ అవార్డు కూడా వరించింది. 1972లో విస్డెన్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికయ్యాడు.

ఇక చంద్రశేఖర్ 1976లో న్యూజిలాండ్‌తో ఆడాడు. అందులో అతను బౌలింగ్‌లో 12 సగటుతో 36 పరుగులకు 3 వికెట్లు తీసుకున్నాడు. అతను బ్యాటింగ్‌లో 12 బంతుల్లో 11 పరుగులు చేశాడు.

# టి20 సిరీస్ విండీస్ కైవసం

## వరుసగా రెండో మ్యాచ్‌లోనూ ఓడిన దక్షిణాఫ్రికా



**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో వరుసగా జరిగిన రెండో మ్యాచ్‌లో విండీస్ విజయం సాధించి టి20 సిరీస్‌ను కైవసం చేసుకుంది. టరౌబా వేదికగా సోమవారం దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో టి20లో వెస్టిండీస్ 30 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ బ్యాటర్ షాయ్ హోప్ 41 పరుగులు, రోవ్‌మన్ పావెల్ 35 పరుగులు, రూథర్‌ఫోర్డ్ 29 పరుగులు, అలిక్ అథనాజ్ 28 పరుగులతో ఒక మోస్తరు స్కోర్లు చేయడంతో నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 179 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా విండీస్ పేసర్లు రొమారియో షెపర్డ్ (4-0-15-3). షమార్ జోసఫ్ (4-0-31-3), అకీల్ హోసేన్ (4-0-25-2), మాథ్యూ ఫోర్డ్ (2.4-0-25-1) ధాటికి 19.4 ఓవర్లలో 149 పరుగులకు ఆలౌట్ అయింది.

ఇక దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌లో రీజా హెండ్రిక్స్ 44 పరుగులు, ట్రిస్టన్ స్టబ్స్ 28 పరుగులు, ఎయిడెన్ మార్క్రమ్ 19 పరుగులు, ర్యాస్ రికెల్టన్ 20 పరుగులు, రస్సీ వాన్ డర్ డస్సెన్ 17 పరుగులు మాత్రమే చేయగలిగారు. ఈ గెలుపుతో వెస్టిండీస్ మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-0 తేడాతో కైవసం చేసుకుంది. పూరన్ మెరుపులతో విండీస్ తొలి మ్యాచ్‌లో విజయం సాధించింది. నామ మాత్రపు మూడో టి20 ఈ నెల 27న టరౌబా వేదికగా జరగనుంది. కాగా టి20 సిరీస్‌కు ముందు వెస్టిండీస్, దక్షిణాఫ్రికా మధ్య రెండు టెస్ట్ మ్యాచ్‌లు జరగ్గా, ఈ సిరీస్‌ను దక్షిణాఫ్రికా 1-0 తేడాతో కైవసం చేసుకుంది.



## టి20 వరల్డ్ కప్‌కు ఆస్ట్రేలియా టీమ్ రెడీ

**న్యూఢిల్లీ:** ఈ సారి మహిళల ప్రపంచ కప్ టోర్నీ కోసం ఆసిస్ పూర్తి స్థాయి జట్టుతో బరిలోకి దిగుతోంది. సీనియర్లు అంతా జట్టుకు అందుబాటులోకి వచ్చారు. ఈ నేపథ్యంలో మహిళల టి20 వరల్డ్ కప్ కోసం ఆస్ట్రేలియా టీమ్ సిద్ధమైంది. యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ వేదికగా ఈ ఏడాది అక్టోబరులో మహిళల టి20 వరల్డ్ కప్ జరగనుంది. డిఫెండింగ్ ఛాంపియన్ అయిన ఆస్ట్రేలియా ఈ సారి కూడా టైటిల్ సాధించి వరుసగా నాలుగు టి20 వరల్డ్ కప్‌లు సాధించిన తొలి జట్టుగా చరిత్ర సృష్టించాలని ఉవ్విళ్లూరుతోంది. ఇందుకు అనుగుణంగా 15 మంది సభ్యులతో ఆస్ట్రేలియా జట్టును ప్రకటించింది. ఈ టీమ్‌కు కెప్టెన్‌గా అలైసా హీలీ ఎంపిక కాగా, వైస్ కెప్టెన్‌గా తహిల మెక్‌గ్రాత్ వ్యవహరించనుంది. సీనియర్ స్పిన్నర్ జెస్ జోనాస్సెన్‌ను పక్కన పెట్టిన ఆస్ట్రేలియా క్రికెట్ సెలక్టర్లు పేజ్ బౌలర్ తైలా వ్లేమింక్‌కు చోటు కల్పించారు. ఆస్ట్రేలియా మహిళల జట్టులో అలైసా హీలీ (కెప్టెన్), డార్సి బ్రౌన్, యాష్ గార్డనర్, కిమ్ గార్త్, గ్రేస్ హ్యారిస్, అలానా కింగ్, ఫొబ్ లిచ్‌ఫీల్డ్, తహిళ మెక్‌గ్రాత్ (వైస్ కెప్టెన్), సోఫీ మోలినెక్స్, బెత్ మూనీ, ఎల్లిస్ పెర్రీ, మెగాన్ షట్, అన్నాబెల్ సదర్‌ల్యాండ్, జార్జియా వేర్హామ్, తైలా వ్లేమింక్ ఉన్నారు. కాగా టీ 20 వరల్డ్ కప్ ఈ ఏడాది అక్టోబరు 3వ తేదీ నుండి 20వ తేదీ వరకూ యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్‌లో జరగనుంది. ఈ టోర్నీలో మొత్తం 10 జట్టు రెండు గ్రూపులుగా విభజించబడి పోటీ పడతాయి. గ్రూప్-ఎలో భారత్, ఆస్ట్రేఇయా, శ్రీలంక, న్యూజిలాండ్, పాకిస్తాన్ ఉండగా, గ్రూప్ బిలో వెస్టిండీస్, బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, స్కాట్లాండ్ జట్టు పోటీపడనున్నాయి.




## ఫాతిమా కెప్టెన్‌గా పాక్ ప్రపంచ కప్ మహిళా టీమ్

**న్యూఢిల్లీ:** త్వరలో ప్రారంభమయ్యే మహిళల టి20 వరల్డ్ కప్ టోర్నీకి ఇప్పటికే వివిధ దేశాల జట్లు తమ టీమ్‌లను ప్రకటిస్తున్నాయి. ఇందులో భాగంగా నెల రోజులు ముందుగానే పాకిస్థాన్ తన జట్టును తాజాగా ప్రకటించింది. ఆల్ రౌండర్ ఫాతిమా సనా నాయకత్వంలో 15 మంది సభ్యులతో కూడిన పటిష్టమైన జట్టును ఈ మెగా టోర్నీకి ఎంపిక చేసింది. ప్రస్తుత పాక్ మహిళా జట్టు కెప్టెన్‌గా ఉన్న నిదా దార్‌ను పాక్ క్రికెట్ బోర్డు పక్కన పెట్టింది. ఈ కొత్త జట్టులో ఫాతిమా సనా (కెప్టెన్), అలియా రియాజ్, డయానా బేగ్, గుల్ ఫిరోజా, ఇరామ్ జావేద్, మునీబా అలీ (వికెట్ కీపర్), నష్రా సంధు, నిదా దార్, ఒమైమా సోహైల్, సదాఫ్ షమాస్, సాదియా ఇక్బాల్, సిద్రా అమీన్, సయ్యదా అరూబ్ షా, తస్మియా రుబాబ్, తుబా హసన్ ఉన్నారు. కాగా ప్రస్తుతం పాక్ మహిళా జట్టుకు కెప్టెన్‌గా నిదా దార్ వ్యవహరిస్తోంది. ఆల్ రౌండర్ అయిన నిదా ఆఫ్ స్పిన్నర్‌గా గుర్తింపు ఉంది. బ్యాటింగ్, బౌలింగ్ రెండు విభాగాల్లోనూ జట్టులో కీలకం కానున్న తరుణంలో టి20 ప్రపంచ కప్‌కు పోటీ పడే జట్టులో ఈమెను తప్పించడం పాక్‌కు పెద్ద దెబ్బగానే భావిస్తున్నారు. ముఖ్యంగా ఇటీవల జరిగిన పొట్టి ఫార్మాట్‌లో జట్టును విజయపథంలో నడిపించకపోవడే ఆమెపై వేటు పడింది. నిదా దార్ నాయకత్వంలో పాకిస్థాన్ జట్టు 24 టి20లు ఆడగా, కేవలం 9 టి20ల్లోనే విజయం సాధించింది.

## ఐపిఒకు 'బజార్ స్టైల్ రిటైల్'!

**ముంబై, ఆగస్టు 26:** బజార్ స్టైల్ రిటైల్ కంపెనీ ఇప్పటికే తన ఐపిఒకి సంబంధించిన దరఖాస్తును సెబి వద్ద ఉంచింది. మెయిన్ కేటగిరీలో వస్తున్న ఐపిఒ రూ.834.68 కోట్లను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో కొత్త ఇష్యూ రూ.148 కోట్లు ఉండగా, మిగిలిన మొత్తం ఆఫర్ ఫర్ సేల్ రూపంలో ప్రమోటర్లు విక్రయించే వాటాల ద్వారా సమీకరించనున్నారు. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ఐపిఒ లిస్టింగ్ సెప్టెంబర్ 6న ఎన్ఎస్ఇ, బిఎస్ఇలో ఉంటుందని తెలుస్తోంది. ఈ క్రమంలో బజార్ స్టైల్ రిటైల్ తన ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.370 నుంచి రూ.389గా నిర్ణయించింది. అలాగే పెట్టుబడిదారుల కోసం లాట్ పరిమాణాన్ని 38 షేర్లుగా ప్రకటించింది. దీని ప్రకారం రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం ఒక లాట్ కొనుగోలు చేసేందుకు రూ.14,782 ఇన్వెస్ట్ చేయాల్సి ఉంది. రిటైల్ పెట్టుబడిదారుల కోసం ఐపిఒ ఆగస్టు 30 నుంచి సెప్టెంబర్ 3 వరకు తెరచి ఉండనుంది. కంపెనీ ఐపిఒ ద్వారా సమీకరించిన



మొత్తంలో కొంత భాగాన్ని రుణాల చెల్లింపులకు వినియోగించాలని చూస్తోంది. దీనికి తోడు సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం కూడా ఈ డబ్బును వినియోగించనుంది. కంపెనీ ఆర్థిక పనితీరును పరిశీలిస్తే 2024లోకంపెనీ మొత్తం ఆదాయం యేడాది ప్రాతిపదికన రూ.794 కోట్ల నుంచి 23శాతం పెరిగి రూ.982 కోట్లుగా నివేదించింది. ఈ క్రమంలో లాభం రూ.21 కోట్లుగా నివేదించబడింది.

# యుపిఐ తరహాలో యుఎల్ఐ..

**న్యూఢిల్లీ, ఆగస్టు 26:** యుపిఐ సేవల ద్వారా డిజిటల్ పేమెంట్ వ్యవస్థలో పెను మార్పులకు శ్రీకారం చుట్టిన రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మరో కొత్త తరహా సేవలకు నాంది పలక నుంది. రుణాలు తీసుకోవడాన్ని సులభతరం చేయడం కోసం యూనిఫైడ్ లెండింగ్ ఇంటర్‌ఫేస్ (యుఎల్ఐ)ను జాతీయ స్థాయిలో త్వరలో లాంచ్‌చేయనుంది. గతేడాదే 'ఫ్రిక్షన్‌లెస్ క్రెడిట్' పేరిట ప్రాజెక్ట్‌ను ప్రారంభించిన ఆర్‌బిఐ అవి సత్ఫలితాలు ఇవ్వడంతో త్వరలో దేశ వ్యాప్తంగా సేవలు అందించేందుకు సిద్ధమైంది. 'డిజిటల్ పేమెంట్ వ్యవస్థలో యుపిఐ ఏవిధమైన పాత్ర పోషిస్తోందో..రుణ వితరణలో యుఎల్ఐ కూడా అదేపాత్ర పోషించబోతోంది. దేశ డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ జర్నీలో యుఎల్ఐ కీలక భూమిక నిర్వహించబోతోంది' అని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు. బెంగళూరులో నిర్వహించిన ఓ సదస్సులో పాల్గొన్న సందర్భంగా ఆయన దీనిపై మాట్లాడారు. భూ రికార్డులు మొదలుకొని, ఇతర ముఖ్యమైన డిజిటల్ ఇన్ఫర్మేషన్ ఆధారంగా యుఎల్ఐ పనిచేస్తుందని చెప్పారు. దీనివల్ల రుణ ఆమోద ప్రక్రియ సరళతరం కానుందని తెలిపారు. రుణం పొందేందుకు డాక్యుమెంటేషన్ ప్రక్రియ అవసరం ఉండదని శక్తికాంతదాస్ వివరించారు. ముఖ్యంగా ఎంఎస్ఎంఇ, వ్యవసాయ రుణాల జారీ వేగవంతం కానుందని పేర్కొన్నారు. గతేడాది ఆగస్టు 17న ఫ్రిక్షన్‌లెస్ క్రెడిట్ పేరిట పైలట్ ప్రాజెక్ట్‌ను లాంచ్ చేశారు. ఆర్‌బిఐకి చెందిన రిజర్వ్ బ్యాంకు ఇన్నోవేషన్ హబ్ ద్వారా దీన్ని చేపట్టారు.



## విజయ్ శేఖర్ శర్మకు సెబి నోటీసులు!



**ముంబై, ఆగస్టు 26:** ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ పేటిఎం మాతృ సంస్థ వన్97 కమ్యూనికేషన్స్ షేర్లు సోమవారం భారీగా కుంగాయి. కంపెనీ వ్యవస్థాపకుడు శేఖర్ శర్మకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి షోకాజ్ నోటీసులు జారీచేసినట్లు వార్తలు రావడమే ఇందుకు కారణం. దీంతో సోమవారం పేటిఎం షేర్లు ఓ దశలో బిఎస్ఇలో 8.88 శాతం క్షీణించి 505.25కు చేరడం విశేషం. తర్వాత కాస్త కోలుకున్నాయి. 2021 పేటిఎం ఐపిఒకు వచ్చిన విషయం విదితమే. పబ్లిక్ ఇష్యూకు సంబంధించి ప్రమోటర్ క్లాసిఫికేషన్ నిబంధనలు పాటించలేదంటూ ఆర్‌బిఐఇచ్చిన ఇన్‌పుట్స్ మేరకు సెబి, విజయ్ శేఖర్‌కు షోకాజ్ నోటీసులు జారీచేసినట్లు సంబంధిత వర్గాలను ఒక కథనం వెలువడింది. అంతేకాకుండా మాజీ బోర్డు మెంబర్లకు కూడా ఈ నోటీసులు జారీ అయినట్లు తెలిసింది. ఈయేడాది పేటిఎంపేమెంట్స్ బ్యాంకుపై చర్యలు తీసుకున్న విషయం విదితమే. 2021లో పేటిఎం ఇష్యూ ధర రూ.2150 కాగా, 9శాతం డిస్కౌంట్‌తో రూ.1995 వద్ద షేర్లు లిస్టయ్యాయి. దీంతో ఆరంభంలోనే నిరాశపరిచింది. ఇన్వెస్టర్లకు నష్టాలను మిగిల్చింది. తర్వాత ఏనాడూ ఆ స్థాయికి చేరింది లేదు. పైగా పేటిఎం పేమెంట్స్ బ్యాంకుపై ఆర్‌బిఐచర్యల నేపథ్యంలో ఈ యేడాది షేరు ధర రూ.310 వద్ద కనిష్టానికి చేరింది. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న వేళ తాజా షాక్ తగిలింది.

## సెబి బ్యాన్‌పై రంగంలోకి దిగిన 'అనిల్'

**ముంబై, ఆగస్టు 26:** గతవారం ముందు వరకు వరుసగా పాజిటివ్ వార్తలతో ఒకప్పటి బిలియనీర్ అనిల్ అంబానీ వార్తల్లో నిలిచారు. అయితే ప్రస్తుతం భారత స్టాక్ మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబి చర్యలతో వార్తల్లో అంబానీ సోదరుడి పేరు మారుమోగుతోంది. ఇన్వెస్టర్లలో పెద్ద గందరగోళానికి దారి తీసిన ఈ వ్యవహారంపై అనిల్ అంబానీ స్పందించారు. సెబి విధించిన జరిమానా, నిషేధంపై ముందుకు వెళ్లేందుకు తగిన లీగల్ ఆప్షన్ పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. వాస్తవానికి గతంలో రిలయన్స్ కేపిటల్ సబ్సిడరీ సంస్థగా ఉన్న రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ కంపెనీలో భారీగా నిధుల మళ్లింపు రుణాల మాటున జరిగిందని గుర్తించిన సెబి అనిల్ అంబానీతో పాటు అనేక మంది గత కంపెనీ ఉద్యోగులపై చర్యలకు ఉపక్రమించింది. ఈ వ్యవహారంలో మొత్తం అంబానీతో పాటు మరో 24 మందిపై రూ.624 కోట్లు ఫైన్ వేసింది. అలాగే ఫిబ్రవరి 11, 2022 నాటి సెబి మధ్యంతర ఉత్తర్వుకు అనుగుణంగా రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రిలయన్స్ పవర్ బోర్డులకు రాజీనామా చేసినట్లు అంబానీ ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. అయితే సెబి ఆగస్టు 22 నాటి తుది ఉత్తర్వును అనిల్ అంబానీ సమీక్షిస్తున్నారని, న్యాయ పరంగా సలహా మేరకు తగిన చర్యలు తీసుకుంటారని ప్రతినిధి వెల్లడించారు. ఇదే వ్యవహారంపై రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ స్పందిస్తూ సెబి కంపెనీకి వ్యతిరేకంగా ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని, ఫిబ్రవరి11, 2022నాటి మధ్యంతర ఉత్తర్వు ప్రకారం రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ల బోర్డు నుంచి అనిల్ అంబానీ ఇప్పటికే రాజీనామా చేశారని స్పష్టం చేసింది. ఇదే తరహాలో రిలయన్స్ పవర్ కూడా ఒక ప్రకటన విడుదల చేస్తూ కంపెనీపై సెబి చర్యల ప్రభావం లేదని వెల్లడించింది. అయితే సెబి చర్యలు అనిల్ అంబానీ లిస్టెడ్ కంపెనీల్లో కొంతఅలజడిని సృష్టించాయి. భయాందోళనకు గురైన పెట్టుబడిదారులు వాటాల విక్రయానికి కూడా దిగారు. మొత్తానికి అనిల్ అంబానీ చాలా కాలం తర్వాత తిరిగి బౌన్స్ బ్యాక్ అవుతున్న సమయంలో సెబి చర్యలు మళ్లీ కష్టాలను తెచ్చిపెడుతున్నాయి.




## ఫోర్కాస్ స్టూడియో లిస్టింగ్ అదుర్స్


**ముంబై, ఆగస్టు 26:** ఫోర్కాస్ స్టూడియో కంపెనీ ఐపిఒ మార్కెట్‌లో బలమైన లిస్టింగ్‌ను నమోదు చేశాయి. ఈ క్రమంలో లిస్టింగ్ రోజున ఇష్యూ ధరతో పోలిస్తే షేర్ల ధర రెండింతలు కావడంతో పెట్టుబడిదారులు మొదటి రోజే తమ పెట్టుబడి సొమ్మును రెట్టింపు చేసుకున్నారు. అలాగే లిస్టింగ్ తర్వాత సైతం మార్కెట్లో కంపెనీ షేర్ల కొనుగోలుకు డిమాండ్ భారీగా కనిపించింది. ఎన్ఎస్ఇ ఎస్ఎంఇ కేటగిరీలో వచ్చిన ఫోర్కాస్ స్టూడియో స్టాక్ మార్కెట్లో అద్భుతమైన లిస్టింగ్ ద్వారా పెట్టుబడిదారులను ధనవంతులుగా మార్చేసింది. వాస్తవానికి కంపెనీ ఇష్యూ సమయంలో ఒక్కో షేరుకు అప్పర్ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.80 వద్ద విక్రయించగా, సోమవారం మార్కెట్లో 90శాతం ప్రీమియం ధర వద్ద ఒక్కో షేరు రూ.152 రేటుకు మార్కెట్లో జాబితా అయ్యాయి. అలాగే అద్భుతమైన లిస్టింగ్ తర్వాత కంపెనీ షేర్లు అప్పర్ సర్క్యూట్‌కి చేరి రూ.159.60కు చేరాయి. ఈ క్రమంలో కంపెనీ ఇష్యూ ప్రైస్ బ్యాండ్ ధరను కంపెనీ రూ.77-80గా ఉంచింది. ఐపిఒలో పాల్గొనేందుకు రిటైల్ ఇన్వెస్టర్ల కోసం ఆగస్టు 19 నుంచి ఆగస్టు 21 వరకు అవకాశం కల్పించబడింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ మార్కెట్ల నుంచి రూ.37.44 కోట్లను విజయవంతంగా సమీకరించింది. ఇందుకోసం 46.80 లక్షల షేర్లను జారీచేసింది.




# వాణిజ్యం

## స్టాక్ సూచీలకు 'ఫెడ్' జోష్..

**ముంబై, ఆగస్టు 26:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ లాభాల్లో ముగిసాయి. అమెరికా మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో మన సూచీలూ దూసుకెళ్లాయి. విదేశీ పెట్టుబడులూ కలిసొచ్చాయి. రేట్ల కోతకు సమయం వచ్చిందని అమెరికా ఫెడరల్ రిజర్వ్ ఛైర్‌పర్సన్ జెరోమ్ పావెల్ చేసిన వ్యాఖ్యలు మార్కెట్లలో జోష్‌కు కారణం. దీంతో సెన్సెక్స్ ఓ దశలో 700కిపైగా పాయింట్లు లాభపడగా, నిఫ్టీ 25వేల స్థాయి ఎగువన ముగియడం



విశేషం. సెప్టెంబరులో కనీసం 25 బేసిస్ పాయింట్లు మేర రేట్ల కోత ఉండొచ్చన్న అంచనాలు ఉన్నాయి. సెన్సెక్స్ ఉదయం 81,388.26 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 81,824.27 పాయింట్ల వద్ద గరిష్టానికిచేరింది. చివరికి 611.90 పాయింట్లు లాభపడి 81,698.11 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 182.75 పాయింట్లు పెరిగి 25,005 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.89గా ఉంది. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఎన్‌టిపిసి, బజాజ్ ఫిన్‌సర్వ్, టెక్‌మహీంద్రా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అదానీ పోర్ట్స్, మారుతి సుజుకి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 79.76 డాలర్ల వద్ద కొనసాగుతోంది. అమెరికా వడ్డీ రేట్ల కోత అంచనాల వేళ పసిడికి డిమాండ్ ఏర్పడింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.